సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి ...

visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

సోమవారం | 15 డిసెంబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 55

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, మార్గశిర మాసం కృష్ణ పక్షం ఏకాదశి రా.10.08, చిత్త మ.12.54, వర్జ్యం రా.7.02 నుంచి 8.47 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.10 నుంచి 12.54 వరకు తిరిగి మ.2.23 నుంచి 3.07 వరకు

## ఉగ్రవాదాన్ని సహించేదేలే..



6లో

### సిడ్నీ అటాక్‌పై మోడీ రియాక్షన్

సిడ్నీలోని ప్రసిద్ధ బీచ్ సమీపంలో జరిగిన ఘోర కాల్పుల ఘటనపై భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విచారకరమైన సంఘటనను ఖండిస్తూ.. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆస్ట్రేలియాలోని సిడ్నీ బీచ్లో చోటుచేసుకున్న కాల్పుల ఘటన ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది.

## ఘనంగా మల్లన్న కళ్యాణం



2లో

### పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి కొండా సరేఖ

భారతంలో అతిపెద్ద జాతరగా సాగే కొమురవెల్లి మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఆదివారం మార్గశిర రోజున కొమురవెల్లి మల్లన్న కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరుగింది.

# ఏపీ ప్రభుత్వానికి షాక్

## ఇచ్చిన కాగ్నిజెంట్

- టార్గెట్ పూర్తికాకపోయినా చర్యలు తీసుకోకూడదని వినతి
- ఉద్యోగాలు ఇవ్వలేకపోయినా ఎంఓయు రద్దు చేయకూడదంటూ షరతు



2లో

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఏపీలో ఐటీ సంస్థల్ని, పెట్టుబడుల్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఆయా సంస్థలకు వరంగా మారుతున్నాయి. ఓవైపు పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రానికి వస్తామంటూనే, మరోవైపు సవాలక్ష షరతులు పెడుతున్నాయి. అలాగే రాయితీలు కూడా కోరుతున్నాయి. ఇవన్నీ ఇచ్చాక కూడా తమ లక్ష్యాలు నెరవేరకపోతే కేటాయించిన భూములు రద్దు చేయొద్దంటూ ప్రభుత్వానికి షరతులు పెడుతున్నాయి. తాజాగా వైజాగ్ కు వచ్చిన కాగ్నిజెంట్ సంస్థ ఇదే చేసింది. విశాఖలో కాగ్నిజెంట్ ప్రస్తుతానికి ఓ తాత్కాలిక కార్యాలయం ఏర్పాటు చేసుకుంది. ఇందులో తమ కార్యకలాపాలు ప్రారంభించింది. అలాగే శాశ్వత కార్యాలయం ఏర్పాటు కోసం ప్రభుత్వానికి విజప్తి చేసుకుంటే కాపులుప్పాడలో 22.19 ఎకరాలు కేటాయించింది. ఇక్కడ శాశ్వత కార్యాలయం నిర్మాణానికి సీఎం చంద్రబాబు తాజాగా శంఖుస్థాపన చేశారు.

## 19న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశం



2లో

- తెలంగాణ భవన్‌లో సమావేశానికి ఏర్పాట్లు
- అదే రోజు పార్టీ అధినేతతో బీఆర్ఎస్ ఎల్పీ భేటీ
- ప్రజా ఉద్యమాలపై విస్తృత స్థాయి సమావేశంలో చర్చ
- పార్టీ సంస్థాగత నిర్మాణం, కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్

## విశాఖలో నేవీ మారథాన్

- పండుగ వాతావరణం
- ఆరోగ్య జీవనశైలి, శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం
- భాగస్వాములైన మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, ఉద్యోగులు




2లో

# ఓట్ చోరీ, ఎస్ఐఆర్‌లు అక్రమం



2లో

- వీటి సాయంలో మళ్లీ గెలవాలని బీజేపీ చూస్తోంది
- దిల్లీలో కాంగ్రెస్ పార్టీ 'ఓట్ చోర్- గద్దీ ఛోడ్' మహా ర్యాలీ
- ధర్నాలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

రాజ్యాంగాన్ని రద్దు చేయాలని బీజేపీ చూస్తోందని, కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిఅన్నారు. 'ఓట్ చోర్-గద్దీ ఛోడ్' పేరుతో దిల్లీలోని రామ్లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ మహా ధర్నా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు పలువురు ముఖ్య నేతలు హాజరయ్యారు. తెలంగాణ నుంచి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిప్రసంగించారు.

## భర్తగా గర్విస్తున్నా..

### నారా బ్రాహ్మణిపై లోకేష్ ప్రశంసలు



3లో

ఏపీ మంత్రి నారా లోకేశ్ సతీమణి నారా బ్రాహ్మణి ప్రతిష్ఠాత్మక గౌరవాన్ని అందుకున్నారు. ప్రముఖ వాణిజ్య మ్యాగజైన్ 'బిజినెస్ టుడే' ప్రతి ఏడాది నిర్వహించే.. అవార్డులలో భాగంగా ఆమెకు 'మోస్ట్ పవర్ఫుల్ ఉమెన్ ఇన్ బిజినెస్' అవార్డు లభించింది.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### రెండో విడత పంచాయతీ పోరులోనూ

# కాంగ్రెస్ హవా

- నిన్న మధ్యాహ్నం 1 గంట వరకు సాగిన పోలింగ్
- 2 గంటల నుంచి కౌంటింగ్

రాష్ట్రంలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ లోనూ కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. ఈ దశలో కూడా కాంగ్రెస్ సర్పంచులు అత్యధిక స్థానాలను కైవసం చేసుకోగా, బీఆర్ఎస్ ఓటమి పాలై పలు చోట్ల ఘర్షణకు దిగింది. 3,911 పంచాయతీలు, 29,917 వార్డులకు మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరిగింది. ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు నిన్న ఉదయం బారులు తీరారు. ఉదయం 9 గంటల వరకు 22.54 శాతం పోలింగ్ నమోదవ్వగా, ఉదయం 11 గంటలకు 56.71 శాతం పోలింగ్ నమోదైంది.



7లో

### తిరుపతిలో వాజ్ పేయి

# విగ్రహావిష్కరణ

- భారతదేశం అద్భుతమైన ప్రగతి పథంలో దూసుకెళ్తోంది
- ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణమే లక్ష్యం
- ఉత్తరాఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి



2లో

### బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా

## నితిన్ నబీన్



6లో

- శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ
- జేపీ నడ్డా స్థానంలో నితిన్ నబీన్

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బిహార్కు చెందిన నితిన్ నబీన్ ఆదివారం నియమితులయ్యారు. బీజేపీ పార్లమెంటరీ బోర్డు ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.

## అంతే ఇంతే!



అంటే ఓట్ చోరీ మనమే చేయాలన్న మాట!

### ప్రమాదంలో

# ప్రజాస్వామ్యం

- దేశంలో ఓట్ చోరీ జరుగుతోంది
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- బీజేపీకి ఎన్నికల కమిషన్ అనుబంధ సంఘంగా మారిపోయింది
- మంత్రి పొన్నం ప్రభాకర్



2లో

దేశంలో ఓట్ చోరీ జరుగుతోందని, దీంతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం ఢిల్లీలో రాంలీలా మైదాన్ లో జరుగుతున్న ఓట్ చోరి ర్యాలీలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఓట్ చోరీ విషయంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి. ఓటు ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి.

# ఆస్ట్రేలియా బీచ్‌లో కాల్పులు..

### 11 మంది మృతి!



6లో

ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో ప్రముఖ పర్యాటక ప్రదేశమైన బాండి బీచ్లో ఆదివారం సాయంత్రం 6.30 (స్థానిక కాలమానం ప్రకారం) గంటలకు కాల్పులు చోటు చేసుకొన్నాయి. దీనిలో కనీసం 11 మంది ప్రాణాలు కోల్పోయారు. పర్యాటకులు ఉల్లాసంగా గడుపుతున్న సమయంలో బీచ్లోకి ప్రవేశించిన ఇద్దరు గన్మెన్లు ఒక్కసారిగా ఫైరింగ్ మొదలుపెట్టడంతో వందల మంది పర్యాటకులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పరుగులు తీశారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం నల్లటి ముసుగులు ధరించిన ఇద్దరు వ్యక్తులు షాట్గన్స్తో సర్ఫ్ క్లబ్ పక్కనే ఉన్న పాదచారుల వంతెనపైకి చేరుకొని కాల్పులు జరిపారు.అక్కడ జరుగుతున్న ఒక ఈవెంట్ను లక్ష్యంగా చేసుకొని దాడి చేసినట్లు అనుమానిస్తున్నారు. ఈ ఘటనలో ప్రాథమిక సమాచారం మేరకు 11 మంది మృతి చెందినట్లు ఆస్ట్రేలియా పత్రికలు పేర్కొన్నాయి.

### దేశానికి త్వరలో

# కొత్త ప్రధాని

- మరాఠీ వ్యక్తే పిఎం అయ్యే అవకాశం
- ఎప్స్టీన్ ఫైళ్ల విడుదలతో అది ముడిపడి ఉంది
- సంచలన వ్యాఖ్యలు చేసిన మహారాష్ట్ర మాజీ సీఎం, పృథ్వీరాజ్ చవాన్



6లో

మహారాష్ట్ర మాజీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత పృథ్వీరాజ్ చవాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు.దేశం లో త్వరలో పెద్ద రాజకీయ ప్రకం పనలు చోటుచేసుకుని, కేంద్రంలో నాయకత్వ మార్పు జరుగుతుం దని వ్యాఖ్యానించారు. ఒక మరాఠీ వ్యక్తి దేశానికి పధానమంత్రి అవుతారని జోస్యం చెప్పారు. పింప్రి చించ్వాడ్లో సామాజిక కార్యకర్త మానవ్ కాంబ్లే రాసిన జన గణ మన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో చవాన్ ఈ వ్యాఖ్యలు చేశారు. తన ఈ వాదనకు అమెరికాలో (యూఎస్) ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఎప్ స్టీన్ ఫైల్స్ విడుదలతో సంబంధం ఉందన్నారు పృథ్వీరాజ్ చవాన్.

# ఓట్ చోరీ, ఎస్ఐఆర్‌లు అక్రమం

● వీటి సాయంలో మళ్లీ గెలవాలని బీజేపీ చూస్తోంది ● ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ 'ఓట్ చోర్- గద్దీ ఛోడ్' మహా ర్యాలీ
● ధర్నాలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



న్యూఢిల్లీ : రాజ్యాంగాన్ని రద్దు చేయాలని బీజేపీ చూస్తోందని, కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 'ఓట్ చోర్–గద్దీ ఛోడ్' పేరుతో ఢిల్లీలోని రామ్లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ మహా ధర్నా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు పలువురు ముఖ్య నేతలు హాజరయ్యారు. తెలంగాణ నుంచి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రసంగించారు.

240 సీట్లకు పరిమితం చేశారు : 'మహాత్మా గాంధీ, అంబేద్కర్ రాజ్యాంగ రచన టైంలో రాజ్యాంగ సభలో దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, పేదలకు ఓటు హక్కు విషయమై చర్చిస్తున్నప్పుడు ఆరెస్సెస్ సిద్ధాంతకర్త ఎం.ఎస్ గోల్వాల్కర్ తదితరులు వారికి ఓటు హక్కు ఇవ్వొద్దన్నారని తెలిపారు. కానీ గాంధీ, అంబేద్కర్ వారికి ఓటు హక్కు కల్పించినందున ఈ దేశంలో ప్రభుత్వం ఏర్పాటులో వాళ్లు కూడా భాగస్వాములవుతున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్, గోల్వాల్కర్ భావజాలంతో ఉన్న నరేంద్ర మోదీ, అమిత్ షా కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత వారి భావజాలాన్ని అమలు చేసేందుకు 400 సీట్లు కావాలని కోరుకున్నారని, బీజేపీకి 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని, రిజర్వేషన్లు ఎత్తివేస్తారని రాహుల్ గాంధీ చెప్పడంతోనే దేశ ప్రజలు ఆ పార్టీని 240 సీట్లకు పరిమితం చేశారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ చేసే పోరాటంలో తెలంగాణ సిద్ధంగా ఉంది : అలా చేయబట్టే ఇవాళ రాజ్యాంగం రిజర్వేషన్లు ఉన్నాయని, అందుకే ఇప్పుడు ఎస్ఐఆర్ పేరుతో ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. నాడు పేదలు, ఆదివాసీలు, దళితులు, మైనారిటీల కోసం గాంధీ, అంబేద్కర్ నిలబడినట్లే, ఇప్పుడు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నిలుస్తున్నారని కొనియాడారు. మనం వారికి అండగా నిలవాలని కోరారు. ఎస్ఐఆర్ పేరుతో తొలుత ఓటరు కార్డు తొలగిస్తారని, తర్వాత ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ రద్దు చేస్తారని ఆరోపించారు. ఆ తర్వాత మనకు ఉన్న హక్కులన్నీ గుంజుకుంటారని తెలిపారు. ఈ సమస్య ఎన్నికలదో, కాంగ్రెస్ పార్టీదో కాదని, దేశ సమస్య అని, ఈ సమస్యకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ చేసే పోరాటంలో కలిసి సాగేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని ప్రకటించారు. దేశ ప్రజలంతా కలిసి రావాలని కోరుతున్నానని తెలిపారు.

"ఎస్ఐఆర్, ఓట్ల చోరీ పేరుతో దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు, పేదల ఓట్లు తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆ రోజు గాంధీజీ, అంబేద్కర్ వారి కోసం నిలబడ్డారు. ఇప్పుడు రాహుల్గాంధీ, మల్లిఖార్జున ఖర్గే ఈ జాతి ప్రజల కోసం నిలబడి మోదీ , అమిత్షాకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు . ఆ ఆర్ఎస్ఎస్, ఆ గోల్వాల్కర్ భావజాలన్ని ఓడించేందుకు రామ్లీలా మైదానంలో మనం ఇక్కడికి ఒకటిగా చేరాం. అక్కా, తమ్ముళ్లారా ఇది పోటీ కాదు. ఇది కాంగ్రెస్ సమస్య కాదు. ఈ సమస్య దేశానిది. దేశంలో పేదలది, దళితులది, ఆదివాసీ, మైనార్టీలది. ఈ సమస్య కోసం రాహుల్ మోదీకి వ్యతిరేకంగా పోరాడుతున్నారు. అందుకే రాహుల్కు మరింత బలాన్ని ఇచ్చి ఆయనకు అండగా నిలబడాలి. ఈ యుద్ధంలో రాహుల్గాంధీని దేశం గెలిపించాలి. లేకుంటే పేదల ఓటు హక్కును లాక్కుంటారు. ఆ తర్వాత ఆధార్కార్డ్ తొలగిస్తారు. రేషన్కార్డు తీసేస్తారు. భూములు, ఆస్తులను లాక్కుంటారు. ఆదివాసీలు సర్వం కోల్పోతారు. అందుకే మనమందరూ ఒక్కటై రాహుల్గారికి మద్దతుగా సైన్యంగా మారి మోదీకి వ్యతిరేకంగా పోరాడాలి. తెలంగాణ తరఫున మేము ఇక్కడికి వచ్చాము. మీరు మాతో పోరాడేందుకు సిద్ధమా?" అని తెలంగాణ సీఎం అన్నారు.



# రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్ర

● దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది ● రాజ్యాంగ సభలో దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, పేదలకు ఓటు హక్కు కల్పించిన అంబేద్కర్ ● వారికి ఓటు హక్కు ఇవ్వొద్దన్నఆరెస్సెస్ సిద్ధాంతకర్త ఎం.ఎస్ గోల్వాల్కర్ ● ఈ దేశంలో ప్రభుత్వం ఏర్పాటులో వాళ్లు కూడా భాగస్వాములే అన్నగాంధీ, రాజ్యంగ రచయిత ● గోల్వాల్కర్ భావజాలంతో ఉన్న నరేంద్ర మోదీ, అమిత్‌షా ● రాహుల్ గాంధీ చేసే పోరాటంలో కలిసి సాగేందుకు తెలంగాణ సిద్ధంగా ఉంది ● దేశ ప్రజలంతా కలిసి రావాలని కోరుతున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: రాజ్యాంగాన్ని రద్దు చేయాలని భారతీయ జనతా పార్టీ చూస్తోందని, కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అన్నారు. 'ఓట్ చోర్–గద్దీ ఛోడ్' పేరు ఢిల్లీలోని రామ్లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ మహా ధర్నా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్ర నేతలు రాహుల్గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు పలువురు ముఖ్య నేతలు హాజరయ్యారు. తెలంగాణ నుంచి ధర్నాలో రేవంత్రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్రెడ్డి మాట్లాడుతూ.."మహాత్మా గాంధీ, అంబేద్కర్ రాజ్యాంగ రచన సమయంలో రాజ్యాంగ సభలో దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, పేదలకు ఓటు హక్కు విషయమై చర్చిస్తున్నప్పుడు ఆరెస్సెస్ సిద్ధాంతకర్త ఎం.ఎస్ గోల్వాల్కర్ తదితరులు వారికి ఓటు హక్కు ఇవ్వొద్దన్నారు. కానీ.. గాంధీ, అంబేద్కర్ వారికి ఓటు హక్కు కల్పించినందున ఈ దేశంలో ప్రభుత్వం ఏర్పాటులో వాళ్లు కూడా భాగస్వాములవుతున్నారు. ఆర్ఎస్ఎస్, గోల్వాల్కర్ భావజాలంతో ఉన్న నరేంద్ర మోదీ, అమిత్ షా కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత వారి భావజాలాన్ని అమలు చేసేందుకు 400 సీట్లు కావాలని కోరుకున్నారు. భాజపాకు 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని, రిజర్వేషన్లు ఎత్తివేస్తారని రాహుల్ గాంధీ చెప్పడంతోనే దేశ ప్రజలు ఆ పార్టీని 240 సీట్లకు పరిమితం చేశారు. అలా చేయబట్టే ఇవాళ రాజ్యాంగం.. రిజర్వేషన్లు ఉన్నాయి. అందుకే ఇప్పుడు ఎస్ఐఆర్ పేరుతో ప్రయత్నాలు చేస్తున్నారు. నాడు పేదలు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీల కోసం గాంధీ, అంబేద్కర్ నిలబడినట్లే.. ఇప్పుడు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నిలుస్తున్నారు. మనం వారికి అండగా నిలవాలి. ఎస్ఐఆర్ పేరుతో తొలుత ఓటరు కార్డు తొలగిస్తారు.. తర్వాత ఆధార్, రేషన్ కార్డ్ రద్దు చేస్తారు. ఆ తర్వాత వాళ్లకున్న హక్కులన్నీ గుంజుకుంటారు. ఈ సమస్య ఎన్నికలదో.. కాంగ్రెస్ పార్టీదో కాదు దేశ సమస్య.

# 19న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ విస్తృతస్థాయి సమావేశం

● తెలంగాణ భవన్‌లో సమావేశానికి ఏర్పాట్లు ● అదే రోజు పార్టీ అధినేతతో బీఆర్ఎస్ ఎల్పీ భేటీ
● ప్రజా ఉద్యమాలపై విస్తృత స్థాయి సమావేశంలో చర్చ ● పార్టీ సంస్థాగత నిర్మాణం, కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకునే ఛాన్స్



హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన ఈ నెల 19న పార్టీకి చెందిన కీలక సమావేశం జరగనుంది. హైదరాబాద్లోని తెలంగాణ భవన్లో మధ్యాహ్నం 2 గంటలకు బీఆర్ఎస్ ఎల్పీ, పార్టీ రాష్ట్ర కార్యవర్గ విస్తృతస్థాయి సంయుక్త సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో ప్రజా ఉద్యమాలు, పార్టీ కార్యాచరణ, సంస్థాగత నిర్మాణంపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రత్యేకంగా కృష్ణా–గోదావరి జలాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరగనుంది. బీఆర్ఎస్ హయాంలో ప్రారంభించి నిర్మాణం చేపట్టిన కీలక సాగునీటి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ చేస్తున్న జలదోపిడిని అడ్డుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారు. తెలంగాణ రైతాంగానికి సాగునీటి హక్కులు కాపాడేందుకు మరో ప్రజా ఉద్యమం తప్పదని కేసీఆర్ స్పష్టం చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. రాబోయే రోజుల్లో చేపట్టే ఉద్యమాల రూపురేఖలపై ఈ విస్తృతస్థాయి సమావేశంలో లోతైన చర్చ జరగనుంది. ముఖ్యంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు కేటాయించాల్సిన నీటిని 90 టీఎంసీల నుంచి 45 టీఎంసీలకు తగ్గించడంపై బీఆర్ఎస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. 45 టీఎంసీలకు అంగీకరించి కేంద్ర ప్రభుత్వానికి తలవంచడం రైతాంగ ప్రయోజనాలకు ఘోరమైన ద్రోహమని బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారు. పాలమూరు రెండో దశ పనులు ఎలా పూర్తవుతాయో చెప్పాలని కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి తెలంగాణకు తీవ్రమైన అన్యాయమని ఆయన ఆరోపించినట్లు సమాచారం. ఇదే సందర్భంలో కేంద్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ తెలంగాణ ప్రయోజనాలపై ఒక్కరూ మాట్లాడటం లేదని కేసీఆర్ విమర్శించారు. నల్గొండ జిల్లాల రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. రెండేళ్లు గడిచినా రైతాంగ ప్రయోజనాలపై మౌనం వీడాల్సిన సమయం వచ్చిందని హెచ్చరించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. సాగునీటి హక్కుల విషయంలో తెలంగాణ రైతాంగ ప్రయోజనాలకు బీజేపీ కూడా గండి కొడుతోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. కేంద్రం చేస్తున్న సాగునీటి అన్యాయాన్ని ఎదుర్కోవాలంటే ప్రత్యక్ష ప్రజా పోరాటాలే మార్గమని కేసీఆర్ స్పష్టం చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగి ఉంటే పాలమూరు నుంచే ఇప్పటికే నీళ్లు వచ్చేవని కేసీఆర్ వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. రెండేళ్లు




గడిచినా రైతాంగ ప్రయోజనాలపై మౌనం వీడాల్సిన సమయం వచ్చిందని హెచ్చరించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. సాగునీటి హక్కుల విషయంలో బీఆర్ఎస్ ఎలాంటి రాజీకి సిద్ధంగా లేదని స్పష్టం చేసింది. ఈ నెల 19న జరగనున్న సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, భవిష్యత్తు కార్యాచరణతో పాటు తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులు, జల కేటాయింపులపై ఉద్యమానికి శ్రీకారం చుట్టే నిర్ణయాలు తీసుకునే అవకాశముందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఆంధ్రప్రదేశ్ జలదోపిడిపై పోరాటానికి బీఆర్ఎస్ సిద్ధమవుతోందని పేర్కొన్నారు.

# తిరుపతిలో ఘనంగా అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహావిష్కరణ

● భారతదేశం అద్భుతమైన ప్రగతి పథంలో దూసుకెళ్తోంది ● ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణమే లక్ష్యం
● ఉత్తరాఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది భారతదేశ మాజీ ప్రధాని, అజాతశత్రువు, మహానాయకుడు అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి సందర్భంగా ఆయనకు ఘనమైన నివాళులు అర్పిస్తూ, ఆయన జీవితం, ఆశయాలు, ప్రజాస్వామ్య విలువలు భారతదేశానికి ఎప్పటికీ మార్గదర్శకమని ఉత్తరాఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి పేర్కొన్నారు. ఆదివారం రేణిగుంట హైవే లోని మర్రిగుంట కూడలి నందు నిర్వహించిన అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, శ్రీ కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, మాజీ ఎం.పి వరప్రసాద్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువై ఉన్న "ఈ పవిత్ర క్షేత్రంలో అడుగుపెట్టిన ప్రతి ఒక్కరికీ కలియుగ దైవం సుఖసంతోషాలు, శాంతి, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నానని" తెలిపారు. యమునా, గంగా పవిత్ర నదులు ప్రవహించే దేవభూమిగా పేరుగాంచిన ఉత్తరాఖండ్ నుంచి వచ్చిన తనకు ఈ శుభకార్యంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అద్భుతమైన వాక్చాతుర్యం, గంభీరమైన ఆలోచనాశక్తి, విశాల హృదయం కలిగిన నాయకుడు అటల్ బిహారీ వాజ్పేయి ని పేర్కొన్నారు. "పదవుల కంటే ప్రజలే ముఖ్యమని నమ్మిన నాయకుడు వాజ్పేయి గారు. అధికారం కన్నా మానవీయ విలువలకు ప్రాధాన్యత ఇచ్చిన మహనీయుడు" అని కొనియాడారు. పార్లమెంటులో ప్రజా సమస్యలపై గళమెత్తి, జీవితాంతం దేశ సేవకే అంకితమై పనిచేశారని గుర్తు చేశారు. అటల్ బిహారీ వాజ్పేయి కి ఎవరూ శత్రువులు లేరని, అందుకే ఆయనను 'అజాతశత్రువు'గా దేశం మొత్తం గౌరవించిందని ముఖ్యమంత్రి తెలిపారు. "దేవుడా, నన్ను ఎంత ఎత్తుకు తీసుకెళ్లినా ప్రజల మధ్యనే ఉంచు" అని వాజ్పేయి ప్రార్థించిన తీరును గుర్తుచేస్తూ, ప్రజలతో మమేకమవడమే నిజమైన నాయకత్వమని ఆయన జీవితమే నిరూపించిందన్నారు. అటల్ బిహారీ వాజ్పేయి కేవలం ఒక ప్రధానమంత్రి మాత్రమే కాకుండా, కోట్లాది భారతీయుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పారు. విద్యార్థి దశ నుంచే వాజ్పేయి గారి మార్గదర్శకత్వంలో పనిచేసే అవకాశం తనకు లభించిందని, లక్నో పార్లమెంట్ నియోజకవర్గంలో విద్యార్థి నాయకుడిగా ఆయన ఎన్నికల సమయంలో పనిచేసిన అనుభవాన్ని గుర్తుచేసుకున్నారు. దేశాభివృద్ధికి బలమైన పునాది వేసిన నాయకుడు వాజ్పేయి ని పేర్కొంటూ, ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన ద్వారా గ్రామాలకు రహదారులు, స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్ట్ ద్వారా దేశవ్యాప్తంగా జాతీయ రహదారుల నిర్మాణం, టెలికాం విప్లవానికి శ్రీకారం చుట్టిన ఘనత ఆయనదేనని అన్నారు. సంకీర్ణ ప్రభుత్వాన్ని పూర్తి కాలం విజయవంతంగా నడిపిన తొలి ప్రధాని కూడా అటల్ బిహారీ వాజ్పేయి గారేనని తెలిపారు. అభివృద్ధి, సుపరిపాలన, పారదర్శకతను ప్రాతిపదికగా తీసుకుని పాలన అందించిన ఆయన, సమాజంలో అట్టడుగున ఉన్న వర్గాల జీవితాల్లో వెలుగులు నింపారని చెప్పారు. వాజ్పేయి గారి ఆశయాల నుంచి స్ఫూర్తి పొందిన నేటి ప్రధాని నరేంద్ర మోదీ కూడా సేవ, సుపరిపాలన, అభివృద్ధి లక్ష్యంగా దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. 'లోకల్ ఫర్ లోకల్', 'స్టార్టప్ ఇండియా', 'స్టాండ్ అప్ ఇండియా', 'స్కిల్ ఇండియా' వంటి వినూత్న కార్యక్రమాలతో భారత్ను స్వయం సమృద్ధ, ఆత్మనిర్భర దేశంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. స్టార్టప్ రంగంలో భారత్ ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద దేశంగా ఎదగడం, గతంలో 11వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ నేడు ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడం మోదీ ప్రభుత్వ నిర్ణయాత్మక పాలనకు నిదర్శనమన్నారు. అమెరికా, యూరోప్ వంటి అభివృద్ధి చెందిన దేశాలు కూడా భారతదేశ అభివృద్ధిని ఆశ్చర్యంగా చూస్తున్నాయని, చిన్న వ్యాపారి కూడా %ఖు×% ద్వారా ప్రపంచంతో లావాదేవీలు జరుపుతున్న తీరు భారత్ సాధించిన డిజిటల్ విప్లవానికి నిదర్శనమని పేర్కొన్నారు. డిసెంబర్ 25న అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి సందర్భంగా అమరావతిలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. భారతదేశం నేడు అద్భుతమైన ప్రగతిని సాధిస్తూ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలు, చారిత్రాత్మక నిర్ణయాలు, ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణం దిశగా వేగంగా ముందుకు సాగుతోందని ఉత్తరాఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి సందర్భంగా నిర్వహించిన అటల్ శుభపాలన యాత్ర కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. భారతదేశ శాస్త్రీయ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పే విధంగా చంద్రయాన్%–%3 విజయవంతంగా చంద్రుడిపై ల్యాండ్ కావడం, ఆదిత్య%–ూ%1 ద్వారా సూర్య అధ్యయనం, రాబోయే గగన్యాన్ మిషన్ ద్వారా మానవ సహిత అంతరిక్ష యాత్ర వంటి ఘన విజయాలు సాధించామని తెలిపారు. ఇవన్నీ భారతదేశ శాస్త్రవేత్తల ప్రతిభకు, స్వదేశీ సాంకేతికతకు నిదర్శనమన్నారు. కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికించిన సమయంలో, స్వదేశీంగానే వ్యాక్సిన్ను అభివృద్ధి చేసి దేశంలోని ప్రతి పౌరుడికి ఉచితంగా అందించి కోట్లాది ప్రాణాలను కాపాడిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీ దేనని పేర్కొన్నారు. ఒక కుటుంబ పెద్దలా దేశ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడారని కొనియాడారు. దేశంలో పెట్టుబడులు భారీగా పెరుగుతున్నాయని, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న తీరును చూసి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపోతున్నాయని అన్నారు. హైవేలు, ఎక్స్ప్రెస్ హైవేలు, ఎలివేటెడ్ రోడ్ల నిర్మాణం ద్వారా భారతదేశానికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభిస్తోందన్నారు. నేడు దేశవ్యాప్తంగా 99 శాతం గ్రామాలను రహదారులతో అనుసంధానం చేయడం జరిగిందని, ప్రతిరోజూ సగటున 36 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. వందే భారత్ వంటి అత్యాధునిక రైళ్లను స్వదేశీంగానే తయారు చేసి మధ్యతరగతి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. గత 11 సంవత్సరాల్లో మోదీ నాయకత్వంలో దేశంలో నిర్మించిన విమానాశ్రయాల సంఖ్య, అంతకుముందు ఎన్నో దశాబ్దాల్లో నిర్మించిన వాటికంటే రెట్టింపుగా ఉందన్నారు. ఆరోగ్యం, విద్య రంగాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ, దేశవ్యాప్తంగా 23 ఎయిమ్స్ సంస్థలను ఏర్పాటు చేయడం, 7 ఐఐటీలు, 8 ఐఐఎంలను ప్రారంభించడం జరిగిందన్నారు. విమానాశ్రయాల విస్తరణ, కొత్త అంతర్జాతీయ విమానాశ్రయాల నిర్మాణం ద్వారా ప్రాంతీయ అభివృద్ధి సాధ్యమవుతోందని చెప్పారు. సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణలో భాగంగా అయోధ్యలో శ్రీరామ జన్మభూమి ఆలయ నిర్మాణం, కాశీ విశ్వనాథ్ కారిడార్, ఉజ్జయినిలో మహాకాలేశ్వర్ ఆలయ అభివృద్ధి వంటి చారిత్రాత్మక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. దేవభూమిగా పేరొందిన ఉత్తరాఖండ్ రాష్ట్రంలో కేదార్నాథ్%–%బద్రీనాథ్ మాస్టర్ ప్లాన్ అమలులో ఉందని, రాబోయే రోజుల్లో అవి మరింత భవ్యంగా రూపుదిద్దుకుంటాయని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ వంటి అమానవీయ చట్టాల తొలగింపు, పలు ఆర్థిక సంస్కరణలు వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు.

ఇవన్నీ దేశాన్ని శ్రేష్ఠమైన, బలమైన భారత్గా మార్చే దిశగా నడిపిస్తున్నాయని చెప్పారు. మోడీ సహకారంతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని ప్రశంసించారు. ఉజ్వల యోజన, ఇతర కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో పోలావరం ప్రాజెక్టు, ఆర్థిక కారిడార్లు, విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్లు, క్వాంటం కంప్యూటింగ్ వంటి ఆధునిక పెట్టుబడులు రాష్ట్రాన్ని అభివృద్ధి కేంద్రంగా మారుస్తున్నాయని పేర్కొన్నారు. రక్షణ రంగంలో కూడా భారత్ అపూర్వ విజయాలు సాధిస్తోందని తెలిపారు. ఒకప్పుడు రక్షణ సామగ్రి దిగుమతి చేసుకునే స్థితి నుంచి నేడు ఎగుమతి చేసే స్థాయికి భారత్ చేరుకుందని అన్నారు. స్వదేశీ రక్షణ ఉత్పత్తులు, నైట్ విజన్ పరికరాలు వంటి ఆధునిక సాంకేతికతలు భారత్ను ఆత్మనిర్భర్ రక్షణ దేశంగా తీర్చిదిద్దుతున్నాయని చెప్పారు. డబుల్ ఇంజన్ సర్కార్ కారణంగా అభివృద్ధి అత్యంత వేగంగా జరుగుతోందని తెలిపారు. తిరుపతి%–%రేణిగుంట విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా అభివృద్ధి చేయడం, భారతమాత ప్రాజెక్టు కింద రహదారుల నిర్మాణం, ఐఐటీ, ఐఐఎం, ఇతర ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థలు తిరుపతి ప్రాంతానికి రావడం ఈ అభివృద్ధికి నిదర్శనమన్నారు. అటల్ బిహారీ వాజ్పేయి గారి ప్రధానమంత్రి కాలంలోనే ఉత్తరాఖండ్ రాష్ట్రం ఏర్పాటు కావడం తనకు గర్వకారణమని పేర్కొంటూ, నేడు డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారా ఉత్తరాఖండ్ను కూడా ఆత్మనిర్భర్ రాష్ట్రంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. అటల్ శుభపాలన యాత్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, స్వదేశీ ఉత్పత్తులను వినియోగిస్తూ ఆత్మనిర్భర్ భారత్ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. అటల్ బిహారీ వాజ్పేయి గారి శత జయంతి సందర్భంగా ఆయనను మరొక్కసారి స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి బిజెపి జిల్లా అధ్యక్షులు చామంచి శ్రీనివాస్, టిటిడి బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, హస్తకళల చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో ప్రజాస్వామ్యం

● దేశంలో ఓట్ చోరీ జరుగుతోంది ● ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ● బీజేపీకి ఎన్నికల కమిషన్ అనుబంధ సంఘంగా మారిపోయింది ● మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః దేశంలో ఓట్ చోరీ జరుగుతోందని, దీంతో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం ఢిల్లీలో రాంలీలా మైదాన్ లో జరుగుతున్న ఓట్ చోరి ర్యాలీలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఓట్ చోరీ విషయంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి. ఓటు ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి. ఢిల్లీలో ఓటు చోరీపై బహిరంగ ర్యాలీ జరగుతుంది. దేశవ్యాప్తంగా ప్రజాస్వామిక వాదులు వస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ రాజ్యాంగాన్ని రక్షించాలి ఓట్లు తొలగించకుండా ఎన్నికల సంఘం సరైన విధంగా వ్యవహరించాలి. బిజెపికి ఎన్నికల కమిషన్ అనుబంధ సంఘంగా మారిపోయింది. రాహుల్ గాంధీ ఉద్యమాన్ని తీసుకున్నారు. తెలంగాణ నుంచి కూడా ముఖ్యమంత్రి పిసిసి చీఫ్ మంత్రులు అందరం వచ్చారు. ప్రజల నుంచి సేకరించిన సంతకాలు అందజేస్తాం. రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటంలో ప్రజలంతా కలిసి రావాలి. అధికారం కోసం మాత్రమే రాముని పేరు, ఎన్నికల కమిషన్ లను ఉపయోగించుకుంటున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు.

## ఘనంగా కొమురవెల్లి మల్లన్న స్వామి కళ్యాణం

పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః దక్షిణాది భారతంలో అతిపెద్ద జాతరగా సాగే కొమురవెల్లి మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఆదివారం మార్గశిర రోజున కొమురవెల్లి మల్లన్న కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరుగింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం స్వామివారి కోసం పట్టు వస్త్రాలు కళ్యాణానికి మంత్రి అందజేశారు. ఈ నేపథ్యంలో ఉదయం ఉదయం 10:45 గంటల సమయంలో మల్లన్న కళ్యాణోత్సవంకి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ హరీష్, ఆలయ ఈవో వెంకటేష్ తదితరులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా స్వామి వారికి మంత్రి కొండా సురేఖ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రి కొండా సరేఖ మాట్లాడుతూ స్వామి వారి కృప అందరి పై ఉండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

## ఏపీ ప్రభుత్వానికి షాక్ ఇచ్చిన కాగ్నిజెంట్

● ఇచ్చిన టార్గెట్ పూర్తికాకపోయినా చర్యలు తీసుకోకూడదని వినతి ● ఉద్యోగాలు ఇవ్వలేకపోయినా ఎంఓయు రద్దు చేయకూడదంటూ షరతు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఏపీలో ఐటీ సంస్థల్ని, పెట్టుబడుల్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఆయా సంస్థలకు వరంగా మారుతున్నాయి. ఓవైపు పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రానికి వస్తామంటూనే, మరోవైపు సవాలక్ష షరతులు పెడుతున్నాయి. అలాగే రాయితీలు కూడా కోరుతున్నాయి. ఇవన్నీ ఇచ్చాక కూడా తమ లక్ష్యాలు నెరవేరకపోతే కేటాయించిన భూములు రద్దు చేయొద్దంటూ ప్రభుత్వానికి షరతులు పెడుతున్నాయి. తాజాగా వైజాగ్ కు వచ్చిన కాగ్నిజెంట్ సంస్థ ఇదే చేసింది. విశాఖలో కాగ్నిజెంట్ ప్రస్తుతానికి ఓ తాత్కాలిక కార్యాలయం ఏర్పాటు చేసుకుంది. ఇందులో తమ కార్యకలాపాలు ప్రారంభించింది. అలాగే శాశ్వత కార్యాలయం ఏర్పాటు కోసం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకుంటే కాపులుప్పాడలో 22.19 ఎకరాలు కేటాయించింది. ఇక్కడ శాశ్వత కార్యాలయం నిర్మాణానికి సీఎం చంద్రబాబు తాజాగా శంఖుస్థాపన చేశారు. ఈ క్యాంపస్ ను 8వేల మంది ఉద్యోగులు పనిచేసేలా అత్యాధునిక వసతులతో నిర్మించాల్సి ఉంది. మరిన్ని కనుగొనండి బిజినెస్ కన్సల్టింగ్ సేవలు ఆటోమొబైల్స్ వివరాలు ఎడ్యుకేషన్ %డ% జాబ్స్ గైడెన్స్ సైన్స్ టెక్నాలజీ ఈ రోజు రాశిఫలాలు కూడా చదవండి: వీరికి ఆకస్మిక ధనలాభాలు, సంపదలు.. మీరున్నారా?" 2033 నాటికి 3 దశల్లో రూ.1,583 కోట్ల పెట్టుబడితో కాగ్నిజెంట్ టెక్నాలజీస్ క్యాంపస్ నిర్మాణం పూర్తి కావాల్సి ఉంది. ఇందులో 2026 నాటికి మొదటి దశ నిర్మాణం పూర్తి చేసుకోనుంది. అయితే కాగ్నిజెంట్ తాజాగా భూమిపూజ సమయంలో ప్రభుత్వానికి ఓ విజ్ఞప్తి చేసింది. ఒప్పందం ప్రకారం తమ సంస్థ నిర్ణీత లక్ష్యాలను (క్యాంపస్ నిర్మాణం, ఉద్యోగాల కల్పన) గడువు లోపు అందుకోలేకపోతే ఏకపక్షంగా ఎంఓయూ రద్దు చేయకూడదని కోరింది. గడువులోపు నిర్మాణం పూర్తి కాక, ఉద్యోగాలు కల్పించలేకపోయినా అందుకు దారితీసిన పరిస్థితులు, కారణాలు తెలుసుకుని తుది నిర్ణయం తీసుకోవాలని, అలాగే ఏదైనా అంశంలో ప్రభుత్వానికీ, తమకూ ఏకాభిప్రాయం కుదరకపోతే మధ్యవర్తిత్వానికి వెళ్లేందుకు అనుమతి ఉండాలంటూ కోరింది. దీంతో ప్రభుత్వం కూడా చేసేది లేక అందుకు సమ్మతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ వ్యవహారం ఇప్పుడు రాష్ట్రానికి వస్తున్న సంస్థల డిమాండ్లను తెరపైకి తెచ్చింది.

## విశాఖలో నేవీ మారథాన్

● పండుగ వాతావరణం
● ఆరోగ్య జీవనశైలి, శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం
● భాగస్వాములైన మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, ఉద్యోగులు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి విశాఖ సాగరతీరంలో ఆదివారం నిర్వహించిన నేవీ మారథాన్ నగరానికి పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చింది. తెల్లవారుజాము నుంచే ఆర్కే బీచ్ పరిసర ప్రాంతాలు పరుగెత్తే అడుగుల శబ్దాలతో, ఉత్సాహ నినాదాలతో మార్మోగాయి. భారత నేవీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఈ మారథాన్లో వేలాది మంది పాల్గొని ఆరోగ్యమే మహాభాగ్యమని మరోసారి చాటారు. సముద్ర అలల మృదుస్వరం, సూర్యోదయ కాంతుల మధ్య సాగిన పరుగు ప్రతి పాల్గొనేవారిలో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో యువత, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, ఉద్యోగులు అన్న తేడా లేకుండా అందరూ భాగస్వాములయ్యారు. కొందరు విజయం లక్ష్యంగా పరుగు తీస్తే, మరికొందరు తమ ఆరోగ్యం కోసం, మరికొందరు నేవీ పట్ల గౌరవాభిమానాలతో ఈ మారథాన్లో అడుగులు వేశారు. పరుగు మార్గం అంతా నేవీ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు క్రమశిక్షణతో ఏర్పాట్లు చేయడంతో పాల్గొన్నవారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదు. భద్రతా చర్యలు, వైద్య సదుపాయాలు సమర్థవంతంగా ఉండటంతో కార్యక్రమం ప్రశాంతంగా, సాఫీగా సాగింది. నేవీ మారథాన్ కేవలం ఒక క్రీడా ఈవెంట్కే పరిమితం కాలేదు. ఆరోగ్య జీవనశైలి, శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం ఎంత ముఖ్యమో ప్రజలకు తెలియజేసే సందేశంగా ఇది నిలిచింది.




# కనకమేడలకు పదవి?

## టీడీపీలో అంతర్గత చర్చ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మాజీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్కు అడిషనల్ సొలిసిటర్ జనరల్ (ఏఎస్జీ) పదవిని అప్పగించనున్నదనే చర్చ టీడీపీ వర్గాల్లో బలంగా సాగుతోంది. సీనియర్ న్యాయవాదిగా పేరున్న రవీంద్ర కుమార్ సుదీర్ఘకాలంగా తెలుగుదేశం పార్టీకి సంబంధించిన న్యాయపరమైన వ్యవహారాలను సమర్థంగా నిర్వహిస్తూ వచ్చారు. ఆయన సేవలను గుర్తించిన టీడీపీ గతంలో రాజ్యసభ సభ్యత్వం కూడా ఇచ్చిన విషయం తెలిసిందే. న్యాయ రంగంలో ఉన్న అనుభవం, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకునే సామర్థ్యం ఆయనకు ఈ కీలక పదవికి అర్హత కల్పిస్తున్నాయనే అభిప్రాయం పార్టీలో వ్యక్తమవుతోంది.ప్రస్తుతం కేంద్రంలో మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటంతో, రాజకీయంగా అనుకూల వాతావరణం ఉందని టీడీపీ నేతలు భావిస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో నామినేటెడ్ పోస్టుల కేటాయింపుల్లో బీజేపీ బలాన్ని ఆధారంగా చేసుకుని ఆ పార్టీకి పలు పదవులు దక్కుతున్నప్పటికీ, కేంద్రంలో మాత్రం టీడీపీకి తగిన స్థాయిలో ప్రాతినిధ్యం దక్కడం లేదన్న అసంతృప్తి కొంతకాలంగా పార్టీ వర్గాల్లో ఉంది. కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కకపోవడమే కాకుండా, నామినేటెడ్ కీలక పోస్టుల్లో కూడా టీడీపీ పేరు పెద్దగా వినిపించకపోవడంపై నేతలు అంతర్గతంగా చర్చించుకుంటున్నారు.ఇప్పటి వరకు కేంద్ర స్థాయిలో తెలుగుదేశం పార్టీకి దక్కిన ముఖ్యమైన పదవిగా చూస్తే, సీనియర్ నేత, మాజీ మంత్రి అశోక్ గజపతి రాజును గోవా గవర్నర్గా నియమించిన సందర్భమే ప్రధానంగా కనిపిస్తోంది. ఆ తర్వాత పెద్దగా అవకాశాలు రాకపోవడంతో, పార్టీ నుంచి కేంద్రానికి మరిన్ని సిఫారసులు చేయాలనే ఆలోచన ఉన్నప్పటికీ, పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఈ విషయంలో గతానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారనే చర్చ సాగుతోంది. నామినేటెడ్ పోస్టుల కోసం ప్రత్యేకంగా ప్రధాని మోదీని కలిసి ఒత్తిడి తెచ్చే కంటే, రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధి అంశాలపైనే ఆయన ఎక్కువగా దృష్టి సారిస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.అయితే కనకమేడల రవీంద్ర కుమార్ విషయానికి వస్తే, ఈ పదవికి సంబంధించి ఇప్పటికే అధిష్ఠానం నుంచి సానుకూల సంకేతాలు వచ్చినట్టు సమాచారం. వచ్చే ఏడాది నాటికి ఆయనకు అడిషనల్ సొలిసిటర్ జనరల్ పదవి దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని టీడీపీ వర్గాలు భావిస్తున్నాయి. ఇదే సమయంలో మరికొందరు కీలక నేతలు కూడా కేంద్రంలోని నామినేటెడ్ పోస్టుల కోసం తమ ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్టు తెలుస్తోంది. చివరకు ఎవరి పేర్లు ఏ పదవులకు చంద్రబాబు నాయుడు సిఫారసు చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. కేంద్రంతో, ప్రధాని మోదీతో ప్రస్తుతం చంద్రబాబు సౌహార్దపూర్వకంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో, అవసరమైతే తప్ప నామినేటెడ్ పోస్టుల విషయంలో పెద్దగా ముందడుగు వేయకపోవచ్చన్న అభిప్రాయమూ పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది.

# నితిన్ నబిన్కు ఉప ముఖ్యమంత్రి అభినందనలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నితిన్ నబిన్ ఆదివారం నియమితులయ్యారు. ఆయనకు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. బీజేపీలో యువజన విభాగంలో ఆయన సేవలందించారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. బిహార్ రాష్ట్ర రాజకీయాలతోపాటు ప్రజా జీవితంలో నితిన్ నబిన్ క్రియాశీలకంగా వ్యవహరించారని పేర్కొన్నారు. ప్రస్తుతం బిహార్లో నితీష్ కేబినెట్లో మంత్రిగా ఆయన సేవలందిస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డా.. ఎన్.డి.ఏను పటిష్టంగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. ఆ స్ఫూర్తిని నితిన్ నబిన్ బలంగా ముందుకు తీసుకు వెళ్తారని ఆకాంక్షిస్తున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యా చెప్పారు. బీజేపీ జాతీయ అధ్యక్ష్యుడిగా నితిన్ నబిన్ నియామకంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్పై విధంగా స్పందించారు.బిహార్కు చెందిన నితిన్ నబిన్ను బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నియమించినట్లు ఆ పార్టీ అగ్రనాయకత్వం ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయనకు ప్రశంసలు అందుతున్నాయి. ఇప్పటి వరకు పార్టీ జాతీయ అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్న జేపీ నడ్డా.. ఆ పదవికి రాజీనామా చేయనున్నారు.మూడోసారి ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత.. ఆయన కేబినెట్లో ఆరోగ్య శాఖ మంత్రిగా జేపీ నడ్డా బాధ్యతలు చేపట్టారు. అనంతరం పార్టీ అధ్యక్ష బాధ్యతలు సీనియర్ నాయకుడిని ఎంపిక చేసి.. వారికి అప్పగిస్తారంటూ ప్రచారం జరిగింది. ఆ క్రమంలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను నియమించారు. అనంతరం జాతీయ అధ్యక్షుడి పదవికి నితిన్ నబిన్ను ఎంపిక చేశారు.

# పిన్నెల్లి సోదరులు నరరూప రాక్షసులు

- అధికార మదంతో అనేక నేరాలు
- మాచర్ల ప్రజలు దీపావళి సంబరాలు చేసుకుంటున్నారు
- మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ ఎంఎల్ ఏ పిన్నెల్లి వంటి నరరూప రాక్షసులకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మద్దతు ఇస్తున్నాడని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. నరహంతకుడు జైలుకు పోయాడు, మాచర్ల ప్రజలు మళ్లీ దీపావళి సంబరాలు చేసుకుంటున్నారని ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో వివరించారు. ప్రజలు ఆనందంగా ఉంటుంటే, వైసీపీ రాజకీయ కక్షతో డ్రామాలు ఆడుతోందన్నారు.. అధికార మదంతో చేసిన నేరాలు, ఘోరాలు శాపాలుగా వెంటాడుతున్నప్పుడు, అక్రమ కేసులని సానుభూతి కోసం టాపిక్ డైవర్షన్ రాజకీయాలు చేయటం వైసీపీకే చెల్లుతుందని వివరించారు.. పిన్నెల్లి సోదరులు చేసిన దాడులు, దౌర్జన్యాలు, హత్యలను ప్రజలు కళ్లారా చూశారు. తురకా కిషోర్ వంటి రాక్షసులను తయారు చేసి ప్రజల మీద వదిలేసి, వారి ఆర్తనాదాల మధ్య జగన్మోహన్ రెడ్డితో కలిసి సైకో ఆనందం పొందిన నీచులు పిన్నెల్లి సోదరులు. 'జై జగన్' అనలేదని తోట చంద్రయ్యను పీక కోసేశారు, జల్లయ్యని పొట్టన పెట్టుకున్నారు. బడుగు–బలహీన వర్గాలను హింసించి, హతమార్చి ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేసారు... వాళ్ళు మనుషులు కదా? నరహంతకులను వెనకేసుకునే జగన్మోహన్ రెడ్డికి కనీసం మానవత్వం లేదా? ఒక హంతకుడి పాపం పండి కోర్టు ఆదేశాలతో అరెస్టు అయితే అక్రమ నిర్బంధన అంటున్న వైసీపీకి కోర్టు అంటే లెక్క లేదు, ప్రజాస్వామ్యం పట్ల గౌరవం లేదు.. జగన్మోహన్ రెడ్డి లాంటి సైకో నాయకులు రాష్ట్రంలో ఉండటం రాష్ట్రానికి ప్రమాదం.మాచర్ల నియోజకవర్గాన్ని రావణకాష్ఠంలా మార్చి, తాలిబాన్లా ప్రతిపక్షాలు, ప్రజలపై దారుణ దమనకాండకు తెగబడిన దౌర్జన్యకారులకు సంఘీభావమా? జగన్మోహన్ రెడ్డి అండతో వ్యవస్థలన్నింటినీ గుప్పిట్లో పెట్టుకుని పేట్రేగిపోయారని చెప్పారు.. మాచర్లలో గత ఐదేళ్లు పిన్నెల్లి రాజ్యాంగం, చట్టమే అమలైంది. అక్రమ వ్యాపారాలు, భూదందాలు, గనుల అక్రమ తవ్వకాలతో పెద్ద ఎత్తున దోపిడీకి పాల్పడ్డారు. పోలింగ్ కేంద్రాల్లో చొరబడి ఈవీఎంలను ధ్వంసం చేశారు, సీఐపై హత్యాయత్నం చేసి బరితెగించారు.

బడుగు–బలహీన వర్గాల గొంతు నొక్కి, రక్తం తాగిన ఈ ఇద్దరు నరరూప రాక్షసులు చట్టం ముందు అడ్డంగా దొరికిపోయారు. చేసిన పాపాలు ఊరికే పోతాయా? మాచర్లలో మరోసారి దీపావళి వేడుకలు జరుగుతున్నాయి. ప్రజలు సంతోషంగా ఉంటే జగన్మోహన్ రెడ్డి తట్టుకుపోలేకపోతున్నాడని చెప్పారు.

# భర్తగా గర్విస్తున్నా..

## నారా బ్రాహ్మణిపై లోకేష్ ప్రశంసలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : ఏపీ మంత్రి నారా లోకేశ్ సతీమణి నారా బ్రాహ్మణి ప్రతిష్ఠాత్మక గౌరవాన్ని అందుకున్నారు. ప్రముఖ వాణిజ్య మ్యాగజైన్ 'బిజినెస్ టుడే' ప్రతి ఏడాది నిర్వహించే.. అవార్డులలో భాగంగా ఆమెకు 'మోస్ట్ పవర్ఫుల్ ఉమెన్ ఇన్ బిజినెస్' అవార్డు లభించింది. వ్యాపార రంగంలో మహిళల నాయకత్వం, సంస్థల అభివృద్ధిలో వారి పాత్రను గుర్తిస్తూ ఈ పురస్కారం అందజేస్తారు. ఈ క్రమంలో నారా బ్రాహ్మణి ఎంపిక కావడం వ్యాపార వర్గాల్లోనే కాకుండా ఏపీ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. హెరిటేజ్ ఫుడ్స్లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నారా బ్రాహ్మణి.. సంస్థ విస్తరణ, బ్రాండ్ బలోపేతం, రైతులతో అనుసంధానం వంటి కీలక అంశాల్లో తనదైన ముద్ర వేశారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ హెరిటేజ్ ఫుడ్స్ను మరింత బలమైన సంస్థగా తీర్చిదిద్దడంలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారు. అంతే కాకుండా మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటూ సంస్థను నడిపిస్తూ గుర్తింపు తెచ్చుకుంటున్నారు. %కూశ్రీంశీ =ఝ౦% "%ష్ట్రశీతీశీం౩శీజూవ శీఝ౦%: వీరికి ఆకస్మిక ధనలాభాలు, సంపదలు.. మీరున్నారా?" ఈ మేరకు అవార్డు దక్కిన సందర్భంగా మంత్రి నారా లోకేష్ భార్యపై ప్రశంసలు కురిపించారు. సోషల్ మీడియా వేదికగా.. భర్తగా గర్విస్తున్నాను అని పోస్ట్ చేశారు. నాయకత్వం అంటే నిశ్శబ్దంగా సంస్థలను నిర్మించడం, దీర్ఘకాలికంగా ఆలోచించడం, మాటలకన్నా పని మాట్లాడేలా చేయడం అంటూ పొగడ్తలతో ముంచెత్తారు. బ్రాహ్మణి ఆలోచనలకు ఇది తగిన గుర్తింపు అని ట్వీట్ చేశారు. అంతే కాకుండా వ్యాపార రంగంలో మహిళల ప్రాధాన్యత పెరుగుతున్న తరుణంలో.. నారా బ్రాహ్మణి వంటి నాయకులకు ఈ తరహా పురస్కారాలు మరింత ప్రేరణనిస్తాయని విశ్లేషకులు అంటున్నారు. యువతికి, ముఖ్యంగా వ్యాపార రంగంలోకి అడుగుపెట్టాలనుకునే మహిళలకు ఆమె ఒక ఆదర్శంగా నిలుస్తున్నారని అభిప్రాయం వ్యక్తమవుతోంది. కుటుంబ బాధ్యతలు, వ్యాపార నిర్వహణ రెండింటినీ సమర్థవంతంగా సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్న నారా బ్రాహ్మణి ప్రయాణం ఎంతో మందికి స్ఫూర్తినిస్తోందని పేర్కొంటున్నారు.

# పండ్లు, చేపల ఉత్పత్తిలో దేశంలో మొదటి స్థానంలో ఏపీ

- రిజర్వు బ్యాంకు తాజా నివేదిక
- ఏపీలో సగటు జీవిత కాలం 70 సంవత్సరాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజా నివేదికలో వివిధ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచింది.దేశం మొత్తం మీద పండ్లు,చేపల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది.పండ్ల తోటల సాగులో రెండవ స్థానంలో నిలిచింది. ఆంధ్రప్రదేశ్ సగటు జీవిత కాలం 70 ఏళ్ళు ఉన్నట్టు ఆర్బిఐ నివేదిక వెల్లడించింది.. వివరాలు ఇవి.సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో 74 మార్కులతో ఆంధ్రప్రదేశ్ 10వ స్థానంలో నిలిచింది. 2024–25 ఆర్థిక సంవత్సరంలో వివిధ రంగాల్లో రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలు సాధించిన పురోగతి గణాంకాలను రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విడుదల చేసింది.పండ్ల ఉత్పత్తిలో దేశంలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానం దక్కించుకుంది.పండ్ల తోటల సాగులో రెండో స్థానంలో నిలిచింది. కోటి 93 లక్షల టన్నుల పండ్లు ఉత్పత్తి చేస్తూ ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. కోటి 68 లక్షల టన్నుల ఉత్పత్తితో మహారాష్ట్ర రెండో స్థానంలో నిలిచింది. 8.96 లక్షల హెక్టార్లలో పండ్ల తోటలు సాగు చేస్తూ మహారాష్ట్ర తొలి స్థానంలో ఉండగా 8.07 లక్షల హెక్టార్లలో పండ్ల తోటలు సాగు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రెండో స్థానం దక్కించుకుంది.51.58 లక్షల టన్నుల చేపల ఉత్పత్తితో ఏపీ దేశంలోనే అగ్రస్థానం సంపాదించింది.22.02 లక్షల టన్నులతో పశ్చిమ బెంగాల్ రెండో స్థానంలో నిలిచింది.ప్రస్తుత ధరల వద్ద ఆంధ్రప్రదేశ్ స్థూల ఉత్పత్తి 2024–25లో 15.93 లక్షల కోట్లుగా ఉన్నట్లు ఆర్బిఐ తెలిపింది. ఎపి తలసరి జీఎస్డిపి 2.66 లక్షలుగా ఉంది. ఆంధ్రప్రదేశ్ లో 2019–23 మధ్య జనన మరణ వివరాల ప్రకారం మనిషి జీవిత కాలం 70 ఏళ్ళు అందులో పురుషుల జీవిత కాలం 68 ఏళ్ళు,మహిళల జీవిత కాలం 73 ఏళ్ళుగా ఉంది.పురుషుల కంటే మహిళలు ఐదేళ్ళు ఎక్కువగా జీవిస్తున్నారు. జాతీయ సగటు 70 ఏళ్లతో సమానంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది.. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో 74 మార్కులతో ఆంధ్రప్రదేశ్ 10వ స్థానంలో నిలిచిందని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా తన తాజా నివేదికలో వెల్లడించింది.

# హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చూపితే కఠిన చర్యలు

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- సత్యసాయి జిల్లా ఓడీ చెరువు మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ఆరా
- గాయపడిన ఇద్దరు ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వైద్యమందించండి, జిల్లా కలెక్టర్, ఎస్పీకి ఫోన్లో మంత్రి ఆదేశం
- హాస్టల్లో ఉండాల్సిన విద్యార్థులు రోడ్డుపై ఎందుకు వచ్చారు...?
- బాధ్యులపై చర్యలు తీసుకోండి : మంత్రి సవిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సత్యసాయి జిల్లా ఓడీ చెరువు మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇద్దరు ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వైద్యమందించాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ తో మంత్రి ఫోన్ మాట్లాడుతూ, హాస్టల్ లో ఉండాల్సిన విద్యార్థులు రోడ్డుకు పైగా రావడానికి కారణాలు తెలుసుకుని బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన ఆదివారం విడుదల చేశారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజ వర్గం ఓడీ చెరువు మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ లో లక్ష్మీనరసింహా తొమ్మిదో తరగతి, భార్గవ్ ఎనిమిదో తరగతి చదువుతున్నారు. హాస్టల్ సమీపంలోని బైపాస్ రోడ్డులో ఉన్న అయ్యప్ప స్వాములు ఏర్పాటు చేసుకున్న మండపానికి ప్రసాదం కోసం వంట పాత్రలతో వెళ్లారు. అదే సమయంలో ఎదురుగా వస్తున్న కారు ఇద్దరు విద్యార్థులను బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో లక్ష్మీ నరసింహా తలకు బలమైన గాయం కావడంతో అనంతపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. మరో విద్యార్థి భార్గవ్ ను కదిరి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందజేస్తున్నారు. ప్రమాద ఘటనపై జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ తో ఫోన్ లో మాట్లాడి, విద్యార్థులకు మెరుగైన వైద్యమందించాలన్నారు. వంట పాత్రలిచ్చి ప్రసాదం ఎవరు తీసుకు రమ్మనారో తెలుసుకుని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టల్ లో ఉండాల్సిన విద్యార్థులు రోడ్డుపైకి ఎందుకొచ్చారని డీఎస్సీడబ్ల్యూవో రెడ్డి బాలాజీని మంత్రి ఫోన్ లో ప్రశ్నించారు. తక్షణమే గాయడిన విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారమందించాలని, ప్రమాదానికి కారణమైన వాహనాన్ని సీజ్ చేసి, డ్రైవర్ కేసు నమోదు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, సంబంధిత హాస్టల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత స్పష్టం చేశారు.

# కేంద్ర సమాచార కమిషన్లో ఏలూరు యువతి

## ఉత్తర్వులు జారీ చేసిన కేంద్ర ప్రభుత్వం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సుధారాణి రేలంగి ఆంధ్రప్రదేశ్ ఏలూరు జిల్లా యువతి, కేంద్ర ప్రభుత్వంలో అత్యంత కీలకమైన పదవిని అందుకున్నారు. ఆమె సొంత సామర్థ్యంతో, న్యాయ, విధాన, మరియు ప్రభుత్వ విభాగాల్లో అనుభవాన్ని చాటి, ఇప్పుడు కేంద్ర సమాచార కమిషన్లో ఉన్నత స్థాయి హోదాలో నియమితురాలైనట్లు అధికారికంగా ప్రకటించబడింది. సుధారాణి ప్రస్తుతం పెట్రోలియం మరియు సహజ వాయు నియంత్రణ మండలి లో లీగల్ మెంబర్గా పని చేస్తున్నారు. ఆమెకు కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖలో జాయింట్ సెక్రటరీ, సీబీఐలో డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్, ఇండియన్ టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్లో కీలక పదవులలో సేవల అనుభవం ఉంది. విద్యా రంగంలో ఆమె ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి బిఎస్సీ ,ఎల్ ఎల్ బీ లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఫైనాన్స్ నుంచి ఇంటర్నేషనల్ బిజినెస్ పూర్తి చేశారు. ఆమె నియామకం ప్రధాని నేతృత్వంలోని కమిటీ ద్వారా సిఫార్సు చేయబడింది. ఈ నియామకం ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువతకి ప్రేరణగా నిలుస్తుందని విశ్లేషకులు పేర్కొన్నారు.

# రైతులకు అన్యాయం జరగదు

- ప్రతీ ధాన్యపు గింజ కొంటాం
- 24 గంటల్లో నగదు చెల్లిస్తాం మంత్రి సారథి




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రైతులకు అన్యాయం జరగకుండా ప్రతి ధాన్యపు గింజ ప్రభుత్వమే కొనుగోలు చేసి ఎక్కడ లేని విధంగా 24 గంటల్లో పైకం చెల్లిస్తుందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.ఆదివారం మంత్రివర్యులు రాష్ట్ర గౌడ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి జన్మదిన వేడుకలలో భాగంగా తొట్ల వల్లూరులో ప్రభుత్వ వైద్యులు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తాను రైతు బిడ్డ అని, రైతుల కష్టాలు తెలుసని, రైతులకు మేలు చేయాలని ఉద్దేశంతోనే తాను శనివారం కఠినంగా వ్యవహరించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం డబ్బులు రైతులకు చెల్లించే ఏర్పాటు చేశామన్నారు.శనివారం జరిగిన సంఘటనను వివరిస్తూ మంత్రివర్యులు కొంతమంది రైతులు రైస్ మిల్లర్ల నుండి తడిసిన ధాన్యం సంబంధించి నష్టపోతున్నట్లు తన దృష్టికి తీసుకొని వచ్చారన్నారు. ఈ విషయమై అధికారులతో మాట్లాడడం మాట్లాడటం జరిగిందన్నారు. తన సొంత ఊరు కారకంపాడు నుండి వస్తుంటే పక్క గ్రామం అయిన పెద్ద ముత్తేవి నుండి 3 లారీల ధాన్యం లోడ్ చేసుకుని వెళుతుంటే ఆ లారీలను ఆపి ఎక్కడి నుండి వస్తున్నాయి, ధాన్యం ఎంతకు కొనుగోలు చేశారు అని లారీ డ్రైవర్ను అందులోని వారిని అడిగితే తమకు తెలియదని తాము కేవలం రవాణాకు చెందిన వాళ్ళమని గుడివాడ రైల్వే షెడ్ లో వ్యాగిన్స్ లో లోడ్ చేసుకునేందుకు తీసుకెళుతున్నట్లు చెప్పారన్నారు. ఎవరు కొన్నారు వారిని పిలిపించాలని పక్క గ్రామమే కదా అని వారిని అడిగితే ప్రక్క గ్రామం నుండి వారు వచ్చారన్నారు. నాతో మొదట 1550 అని ఆ తరువాత 1450 రూపాయలకు కొనుగోలు చేసినట్లు చెప్పారన్నారు. అంత తక్కువకు కొనుగోలు ఎలా చేశారని చేసే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించానన్నారు. వెంటనే గోనెసంచిలో నుండి ధాన్యాన్ని బయటకు తీసి తేమ శాతం పరీక్షించే యంత్ర పరికరాన్ని తెప్పించి పరిశీలించగా 22% తేమ ఉందన్నారు. అడిగితే ధాన్యం రంగు మారిందని చెప్పారు. అక్కడే ఒక బేరగాడు ఉంటే ధాన్యాన్ని అరచేతిలో వేసుకుని నూరితే లోపల బియ్యం ఎక్కడ రంగు మారలేదన్నారు. బియ్యం అంతా బాగానే ఉన్నా నూక రంగు మారితే మీకు వచ్చే నష్టమేంటని ప్రశ్నించామన్నారు. ఎవరు దీన్ని తక్కువ ధరకు కొనమని చెప్పారని అంటూ రైతు సేవా కేంద్రంలోని సాంకేతిక సిబ్బందిని పిలిపించామన్నారు. తేమ శాతం పరికరాన్ని అప్పటికప్పుడు తెప్పించామన్నారు. తేమశాతం పరిశీలిస్తే 22 శాతం ఉందని ధాన్యం బాగుందని ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమశాతం 17 కంటే ఎన్ని పాయింట్లు ఎక్కువ ఉంటే అన్ని కిలోల బియ్యం తగ్గించుకోవలసి ఉంటుందన్నారు. ఆ ప్రకారం 5 కిలోల బియ్యానికి కిలో 24 రూపాయల చొప్పున 120 రూపాయలు తగ్గించాల్సి ఉంటుందన్నారు. ఆ ప్రకారం 1450 రూపాయలు కొనుగోలు చేయడం ఏంటని మిల్లర్లతో మాట్లాడటం జరిగిందన్నారు. 1650 రూపాయలు చెల్లిస్తే గాని లారీలను వెళ్ళనివ్వమని గట్టిగా చెప్పడం జరిగిందన్నారు ఈ సందర్భంగా సాక్షి దినపత్రిక విషయాన్ని పక్కదారి పట్టించడంతో తాను పరుషంగా మాట్లాడవలసి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం లాగా రైతులకు డబ్బులు ఎగ్గొట్టే ఆలోచన తమ ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. అనా పైసలతో సహా నిబంధనల ప్రకారం ప్రతి రైతు పండించిన పంటకు ధర చెల్లించడమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 24 గంటల్లోనే ధాన్యం డబ్బులు రైతులకు చెల్లిస్తున్న ప్రభుత్వం తమదేనన్నారు.దాదాపు 20 వేల కోట్ల రూపాయల విధులను ధాన్యం డబ్బులు చెల్లింపు కోసం ముందుగానే సిద్ధం చేసుకున్నామన్నారు. కొన్న ప్రతి బస్తాకు 24 గంటల్లో అవసరమైతే 4 నుంచి 5 గంటల్లో కూడా చెల్లింపు చేసిన దాఖలాలు ఉన్నాయన్నారు.రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టం జరగకూడదన్నది ప్రధాన ఉద్దేశం అని ప్రతి రైతుకు మేలు జరగాలన్నదే తమ అభిమతం అన్నారు. రైతులకు మిల్లర్లు గాని, బ్రోకర్లు గాని ఎవరు అన్యాయం చేసిన కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ప్రభుత్వ అధికారులు పనితీరు, ప్రవర్తన పట్ల ప్రజల అభిప్రాయాలను పైనుండి ఎప్పటికప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి సేకరిస్తున్నారన్నారు.తాను గట్టిగా మాట్లాడి రైతుకు 1450 నుంచి 1650 రూపాయలకు ఇప్పించడం తప్పు కాదన్నారు.దీంతో మిల్లర్లు గాని, అధికారులు గానీ ఎవరు కూడా రైతుకు అన్యాయం చేయాలంటే వెనుకంజ వేస్తారన్నారు.

# ఏపీకి మరో ప్రతిష్టాత్మక సంస్థ..

## అనకాపల్లిలో ఏర్పాటుకు నిర్ణయం




అమరావతి : ఆంధ్రప్రదేశ్ కు ప్రతిష్ఠాత్మక సంస్థలు క్యూకడుతున్నాయి. గూగుల్, కాగ్నిజెంట్ వంటి ప్రముఖ కంపెనీలు విశాఖలో కార్యాలయాల ఏర్పాటుకు శంకుస్థాపన చేశాయి. తాజాగా మరో ప్రతిష్ఠాత్మక కేంద్ర సంస్థ బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. అనకాపల్లి జిల్లాలో మూడు వేల ఎకరాల్లో బార్క్ సంస్థను విస్తరించనున్నట్లు సమాచారం. 175 పారిశ్రామిక పార్కులు ఇంటికో పారిశ్రామికవేత్త, నియోజకవర్గానికి ఓ పారిశ్రామిక పార్కు నినాదంతో ఎంఎస్ఎంఈల బలోపేతానికి కృషి చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు చెప్పారు. కేంద్రం సహకారంతో 175 పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు దాదాపు 11 వేల కోట్ల రూపాయలు ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు.పలు కంపెనీలకు భూకేటాయింపు కూటమి ప్రభుత్వం పెట్టుబడులు ఆకర్షించేందుకు అన్ని విధాలా పనిచేస్తుంది. ఎవరైనా పెట్టుబడులు పెట్టేందుకు వస్తే వేగంగా అనుమతులు ఇస్తుంది. సింగిల్ విండో డెస్క్ తో అనుమతులు జారీ చేస్తూ.. అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుంది. అనుమతులు మంజూరుతో భూసేకరణ త్వరగా పూర్తి చేస్తుంది. తాజాగా కూటమి ప్రభుత్వం పలు కంపెనీలకు భారీగా భూమి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కంపెనీలకు కేబినెట్తో పాటు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి ఆమోద ముద్రవేసింది.100 ఎకరాలు విరూపాక్ష ఆర్గానిక్స్ లిమిటెడ్ కంపెనీకి 100.23 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. ఈ కంపెనీ కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం ఐపీ గుట్టపాడు క్లస్టర్లో ఫార్మా ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం ఈ కంపెనీకి ఎకరం రూ. 30 లక్షల చొప్పున మొత్తం 100 ఎకరాలకు కేటాయించింది ప్రభుత్వం. ప్యూర్ ఎనర్జీ లిమిటెడ్ అనే కంపెనీకి గతంలో 105.12 ఎకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా ఈ ఉత్తర్వులను రద్దు చేసి ఆ భూములను విరూపాక్ష కంపెనీకి కేటాయించింది.నెల్లూరు జిల్లా రాచర్లపాడులో ఇఫ్కో కిసాన్ సెజ్ లిమిటెడ్ కంపెనీకి 2,776.23 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ కంపెనీ రూ. 870 కోట్ల పెట్టుబడులతో 70 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించనుంది.

# ఓర్వకల్లుకు 50వేల కోట్ల రూపాయల పెట్టుబడులు

## అనంతపురం నుండి కర్నూలు వరకు ఇండస్ట్రియల్ కారిడార్ : రాష్ట్ర మంత్రి టీజీ భరత్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కర్నూలు జిల్లా ఓర్వకల్లుకు 50వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ చెప్పారు. అనంతపురం నుండి కర్నూలు వరకు ఇండస్ట్రియల్ కారిడార్లా డెవలప్ చేస్తామన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు భారీగా వస్తాయన్నారు. తమ ప్రభుత్వం ఇలాగే కొనసాగితే రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే టాప్లో ఉంటుందన్నారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన మేరకు కర్నూలులోని ఏ,బి,సి క్యాంపు క్వార్టర్లలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుచేసేందుకు ఆలోచన చేస్తున్నామన్నారు. ఇదే ప్రాంతంలో కలెక్టరేట్ కార్యాలయం కూడా నిర్మిస్తామన్నారు. మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు గూడెం కొట్టాల ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇచ్చామన్నారు. అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక పేపర్లో తనపై తప్పుడు వార్తలు రాస్తున్నారన్నారు. తప్పుడు వార్తలు రాసే వారిపై న్యాయపరంగా ముందుకు వెళతామన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు ప్రతి ఒక్కరూ ప్రజలకు చేరవేయాలని పార్టీ క్యాడర్కు మంత్రి చెప్పారు. సోషల్ మీడియాను వాడుకోవాలని ఆయన కోరారు. గత ప్రభుత్వంలో విధ్వంసం తప్ప అభివృద్ధి జరగలేదన్నారు. వైసీపీ నాయకులు అసెంబ్లీకి రాకుండా ప్రతిపక్ష హోదా కావాలని అడుగుతున్నారని.. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలన్నారు. ప్రజలు సరైన తీర్పు ఇచ్చినప్పటికీ వైసీపీ వైఖరి మారడంలేదన్నారు. ఇదే పరిస్థితి కొనసాగిస్తే వచ్చే ఎన్నికల్లో ఒక్క సీటుకే పరిమితం అవుతారన్నారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 15 డిసెంబర్ 2025

suryaeditpage@gmail.com

## చందమామ లో..అ



అ – అక్షరాల తొలి అక్షరము
ఆ అంటే వెలుగు మయము
ఆ శక్తి తెలుసుకొనవలయు
అవని పై జన్మించు ప్రతి ప్రాణి
ఆదిగ అమ్మ యని కమ్మగ పలుకు
ఆ భాష,లిపి,ప్రాంతమేదైన
ఆ స్వరం ప్రాణి ఆదిస్వరం
ఆ క్షరాలను
అక్షరాలుగా చేయు
అవనిపై వున్నంత వరకు
అక్షరాన్ని ఎన్నడు మరువకు
అచ్చుల్లో ' లిఅలి ఆదిఅక్షరం
అచ్చులు హల్లుల
అక్షరాలను లక్షణంగా పలికించే
అ అక్షరం అక్షరాల స్వరాలకు
అంతర్గత ప్రాణ స్వరం!
నీలి నీలి గగన పలకపై
ఆ నిండు చందమామలో
చదూవుల తల్లి రాసిన
లిఆలి అక్షరం తోనే వెండీ వెలుగులు
లిఅలి అక్షరం అజ్ఞానాన్ని తొలగించే
అజరామర జ్ఞాన స్వరూపం !

**పట్లొళ్ళ బక్కారెడ్డి 9705315250**

## "నా నమ్మకాల మీద నేను నడుస్తాను"



కొన్ని సమ్మోహిత పృథఃకరణలు
చుట్టూ అవర్ణాలైనప్పుడు
నేను విశాల సమూహం మీద
మార్పు కోసం కొన్ని
మాటల చినుకుల్ని జల్లుతుంటాను.
వాళ్లు నా కేసి అసహనంగా చూసి
ఓ పెడసరపు నవ్వునవ్వుతారు.
రుగ్మతల్ని మాన్పడానికి
నేను మానసిక వైద్యున్ని కాను.
నా మాటల ఔషధాలేమాత్రమూ
రుచించని చేదు మాత్రలు.
అయినా సరే !
నేను పదేపదే వాళ్ళ నిర్లిప్తతల మీద
ఆప్యాయతల పన్నీరు చిలకరిస్తూనే ఉంటాను.
మంచి చుట్టూ గాలిలా వీస్తుంటాను కదా!
నా దారుల నడిచే వాళ్ళని
వెంటేసుకు సైన్యమై సాగిపోతుంటాను.
గొంతుల్ని నొక్కినవ్వే వికట్టాట్టహాసాల్ని
నేను అనుమతించను.
వాళ్ళ అరుపుల్ని
పరిశుద్ధ వచనాలతో శుద్ధి చేస్తాను
కన్నీటిని వర్షించే నయనాల నుండి
ఆనందభాష్పాల్ని కాంక్షిస్తాను.
నా నమ్మకాల మీద నేను
నిటారుగా నడుస్తాను.
కొన్ని సిద్ధాంతాల్ని ఇబ్బందులేవీ
కలగనంతవరకు తలొగ్గి నమ్ముతుంటాను.
తరాలుగా నారక్తంలో
నిక్షేపించబడ్డ భావాల్ని నేనెలా వొదులుకోను

**– లేదాళ్ల జయ, 9441873602,**

## ఎన్నికల రుబాయిలు



స్వపరిపాలనకే పంచాయితీ ఎన్నికలు
గ్రామ స్వరాజ్యమే బాపూజీ కన్న కలలు
గ్రామాలు బాగుంటే నగరాలు బాగుంటై
గ్రామాలే ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలు
అలవికాని హామీలు గుప్పిస్తారు
ఓటుకు నోటని ఆశ చూపిస్తారు
అధికారమే ముద్దు రాజకీయులకు
గద్దెనెక్కాక ముఖం చాటేస్తారు
ఓటనేది రాజ్యాంగం నీకిచ్చిన హక్కు
ఓటేస్తేనే ప్రజాస్వామ్య ఫలాలు దక్కు
ఇంటిలో కూర్చునే దేశాన్ని నిందించకు
నీ ప్రయత్నం చెయ్ ఆపై దేవుడే దిక్కు

**సింగారపు రాజయ్య**
**9945744332**

## పుస్తకాల తోటలో (69)

**డా: అమ్మిన @ 77298 83223**




తెలుగు నేల నలు దిశలా బాల సాహిత్య వికాసం దినదిన ప్రవర్ధమానమై వ్యాపిస్తుంది అనడానికి చక్కని ఉదాహరణ రాయలసీమ ప్రాంతానికి చెందిన చాగలమర్రి మండలం పెద్ద బోధనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాసిన కథా సంకలనం "నీతి పరిమళ పుష్పాలు" పాఠశాల తెలుగు అధ్యాపకురాలు మారంరెడ్డి నాగేశ్వరమ్మ నేతృత్వంలో 8 మంది విద్యార్థులు 17 కథలు వ్రాశారు, వీరంతా 7, 8, 9, 10, తరగతులు చదువుతున్న చిన్నారులు.

"మాయా పుస్తకం" మొదలు "స్నేహం" వరకు సాగిన ఈ కథలు అన్నీ నేటితరం పిల్లల ఆలోచన పఠిమకు అద్దం పడుతున్నాయి,

కష్టం విలువను దాని ద్వారా కలిగే ఫలితాన్ని "కష్టేఫలి" కథలో వివరించాడు యశ్వంత్, కష్టాన్ని నమ్ముకున్న రాముడు ఎలా ప్రయోజకుడు అయ్యాడు.. చూపిస్తూనే సోమరిపోతయిన భీముడు చివరికి ఎలా నష్టపోయింది కళ్ళకు కట్టినట్టు ఈ కథలో వివరించాడు,

అనుభవం యొక్క విలువను చెబుతూ ఐకమత్యం ద్వారా కలిగే ప్రయోజనాన్ని వివరించిన చక్కని కథ "వృద్ధుని సలహా", పొందిన సాయం మరవకుండా కృతజ్ఞతతో ఉండటం వల్ల కలిగే లాభం తెలిపిన "ముంగిస" కథ, అదే కోవకు చెందిన పావురం – గ్రద్ద ,కథ పిల్లల్లో కృతజ్ఞతా భావం పెంచడానికి ఎంతగానో దోహదపడతాయి,

అధిక ఆశతో కష్టపడకుండా ఒకేసారి ధనవంతులు అయిపోవాలి అనుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతాయో కళ్ళకు కట్టినట్టు చెప్పిన హర్షవర్ధన్ వ్రాసినకథ "అత్యాశ" నేటి కాలం పిల్లల్లో కొందరు ఇలాంటి ఆలోచనలతో తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు, అలాంటి వారికి ఈకథ చక్కని కనువిప్పులా ఉంది,

మానవ జీవితం అంటేనే కష్టాలమయం వాటిని ఎదుర్కొని ముందుకు సాగినప్పుడే ఎవరైనా ఉన్నత స్థానం చేరుకోగలరు, ఆత్మస్థైర్యంను మించిన ఆయుధం మరొకటి లేదు అనే స్ఫూర్తిని తెలిపిన చక్కని కథ "సింధు"

చిన్న వయసులోనే తల్లిని కోల్పోయిన సింధు గురువులు అందించిన సహకారంతో ఉన్నత ఉద్యోగిగా ఎదగడం, కొద్ది కాలానికి పాప కలిగాక దురదృష్టంగా భర్తను కోల్పోయి ఒంటరి అయిన సింధు ,అధైర్య పడకుండా రాణించి తన పాపను మంచిగా చదివించి జాతీయస్థాయి క్రీడాకారిణిగా తీర్చిదిద్దడం సింధు కథలో మన గమనించవచ్చు, పదో తరగతి విద్యార్థిని పి.వి. చంద్రకళ వ్రాసిన ఈ కథ నేటితరం పిల్లలకు మంచి ఆత్మస్థైర్యం అందిస్తుంది,

అందం యొక్క అసలు రహస్యం చెబుతూ 'మంచి మనసే మనిషికి అసలైన అందం' అని నిరూపించిన చక్కని కథ "అందం", జన్మతః మనకు వచ్చిన రూపానికి బాధపడకుండా అనుకున్న లక్ష్యం వైపు సాగడమే మన కర్తవ్యం అని ఈ కథ నిరూపిస్తుంది, రాజేశ్వరి మొదట తన నలుపు రంగు వల్ల బాధపడ్డ స్వామీజీ ఇచ్చిన మాయ అర్థం సాయంగా తనలో ఎలాంటి పరివర్తన వచ్చిందో తెలుసుకోవాలి అంటే "అందం" కథ చదివి తీరాల్సిందే!!

సాయం చేయడంలోని సంతృప్తిని తెలిపిన "పావురం – గద్ద" కథ, ఎవరు ఏది చెబితే అది నమ్మి మోసపోకూడదని మంచి చెడుల విచక్షత తెలుసుకొని మసులుకోవాలి అనే మంచి కథను "జింకపిల్ల" పేరుతో అందించిన నందకిషోర్ అభినందనీయుడు,

ఉచితంగా వచ్చిన సొమ్ము ఊరకనే పోతుంది అన్నట్టు కష్టపడ్డ సొమ్ముకే విలువ ఉంటుందని చాటిన మరో మంచి కథ "మాయ పుస్తకం" ఇలా ఇందులోని ప్రతి కథ చిన్నారుల సృజనాత్మక శక్తులకు అద్దం పడుతూ సాగుతాయి, ఇవి అన్ని చిన్నారుల తొలి కథలే అయినా.. మంచి పరిపక్కత నిండి ఉన్నాయి చిన్నారి విష్ణు శిరీష గీసిన కథా చిత్రాలు కథలకు అర్థవంతగా అమిరాయి, చిన్నారుల సృజనాత్మకతలను అక్షర బద్ధం చేసిన నాగేశ్వరమ్మ గారు అభినందనీయులు.

నీతి పరిమళ పుష్పాలు (కథా సంకలనం) పేజీలు: 36, వెల: 10/– రూ, ప్రతులకు: మారం రెడ్డి నాగేశ్వరమ్మ. సెల్: 81799 50667.

# గోపికల దగ్గరకి ఉద్ధవుడిని పంపిన శ్రీకృష్ణుడు

## శ్రీ మహాభాగవత కథ-65





**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

**కంll చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, దమృతఝరి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

కంసుడిని వధించిన అనంతరం, ఆయనతో పాటు చనిపోయినవారికి ఉత్తర క్రియజరిపించిన తరువాత, కృష్ణుడు, చెరనుండి విడిపించిన తల్లిదండ్రుదేవకీవసుదేవులకు నమస్కారం చేశాడు. దేవకీవసుదేవుకొడుకులను చూసి వారు సాక్షాత్తూ భగవంతుఅని అంతా సంశయిస్తున్నారని అన్నారు. అప్పుడు కృష్ణుడు తన మాయతో వారికి కలిగిన తత్త్వజ్ఞానాన్ని పోగొట్టాడు. తల్లిదండ్రులైన వారిద్దరూ కొడుకుల బాల్యాన్ని చూడలేదని, గారాబంగా పెంచే అదృష్టాన్ని పొందలేదని, అలాగే వారి లాలనను పొందే అదృష్టం తమకు కూడా లభించలేదని కృష్ణుడు వారితో అన్నాడు. ఇన్ని రోజువారిని చెరనుండి విడిపించలేక పోయినందుకు మన్నించమని అడిగాడు. ఆ తరువాత తాతగారైన ఉగ్రసేనుడిని పలకరించి, కొడుకు మరణానికి దుఃఖిస్తున్న అతడిని ఓదార్చి, మథురా నగరానికి రాజును చేశాడు.

కంసుడికి భయపడి అన్య దేశాలకు వలసపోయిన వారందరినీ రప్పించాడు. మథురలో వున్న బంధువులందరికీ సుఖాన్ని కలగచేసి వ్రేపల్లెకు వస్తామని తనను పెంచిన తండ్రైన నందుడికి చెప్పాడు. అలా చెప్పి నందాదులను వ్రేపల్లెకు సాగనంపాడు. అనంతరం వసుదేవుడు తన కొడుకులకు గర్గుడు మొదలైన బ్రాహ్మణులతో శాస్త్రప్రకారం ఉపనయనాన్ని చేయించాడు. దాంతో వారు ద్విజరాజత్వాన్ని పొందారు. ఆతరువాత వారిద్దరూ బ్రహ్మచారులై ఆచార్యుడిని అన్వేషిస్తూ బయల్దేరారు. కాశీ పట్టణానికి చేరుకున్నారు. అక్కడ నివసిస్తున్న సాందీపుడు అనే విద్వాంసుడిని గురువుగా చేసుకున్నారు. ఆయన దగ్గర నాగు వేదా, ఆరు వేదాంగా, ధనుర్విద్య, సిద్ధాంత విషయమైన గ్రంథా, మన్వాది శాస్త్రా, నీతి శాస్త్రం, తర్క శాస్త్రం, రాజనీతి మొదలైన సకల విద్యఅభ్యసించారు. అరవైనాగు రోజుల్లో అరవైనాగు విద్యలను నేర్చుకున్నారు.

విద్యాభ్యాసం పూర్తైన తరువాత గురుదక్షిణగా, సముద్ర స్నానం చేస్తూ నీట మునిగిన, తన కుమారుడిని తెచ్చి ఇవ్వమని అడిగాడు సాందీపుడు. వెంటనే వారు సముద్ర సమీపానికి పోయి నీట మునిగిన గురువుగారి కుమారుడిని ఇవ్వమని సముద్రుడిని శాసించారు. బాడు స్నానం చేస్తున్నప్పుడు పంచజనుడు అనే రాక్షసుడు మింగాడని చెప్పాడు సముద్రుడు. వెంటనే సముద్రంలో ప్రవేశించి పంచజనుడి పొట్ట చీల్చాడు కృష్ణుడు. అయినా ఆ బాడు కనపడలేదు. ఆ రాక్షసుడి దేహంలో పుట్టిన పాంచజన్యం అనే శంఖాన్ని తీసుకున్నాడు. అక్కడి నుండి రథం ఎక్కి బలరాముడితో కలిసి యముడి పట్టణానికి పోయాడు. వచ్చినవాడు సాక్షాత్తు శ్రీమహావిష్ణువే అని గ్రహించిన యముడు కృష్ణుడు కోరినట్లే గురుపుత్రుడిని ఆయనకు అప్పగించాడు. ఇచ్చిన మాట ప్రకారం గురుపుత్రుడిని ఆయన తండ్రి సాందీపుడికి గురుదక్షిణగా అప్పచెప్పారు. ఆ తరువాత ఆయన దగ్గర సెలవు తీసుకుని మథురకు వచ్చారు బలరామకృష్ణు.

ఒకనాడు కృష్ణుడికి గోపికగుర్తుకు వచ్చారు. బృహస్పతిని పోలిన ఉద్ధవుడిని పిలిచి వ్రేపల్లెకు వెళ్లమన్నాడు. తన ఎడబాటు వల్ల దుఃఖిస్తున్న గోపికలను పలకరించి, తాను వారిని విడవనని, త్వరలోనే బృందావనం వస్తానని తన సందేశంగా వాళ్లకు చెప్పమన్నాడు. సూర్యాస్తమయ సమయానికల్లా ఉద్ధవుడు వ్రేపల్లె చేరి నందుడిని కలిశాడు. అతడినే కృష్ణుడిగా భావించిన నందుడు కుశల ప్రశ్నవేశాడు. మథురలో వున్న వారందరి క్షేమ సమాచారం అడిగాడు. కృష్ణుడు ఎప్పుడొస్తాడని అడిగాడు. యశోదాదేవి కూడా కృష్ణుడి గురించి అడిగి కళ్లనీళ్లు పెట్టుకుంది. త్వరలోనో వస్తాడు కృష్ణుడని చెప్పాడు ఉద్ధవుడు.

ఆ రాత్రి హరి మహిమచెప్పుకుంటూ గడిపారు. మర్నాడు నిద్ర లేచి, ఉద్ధవుడు అనుష్టానాది కార్యక్రమాపూర్తి చేసుకుని ఒక ఏకాంత ప్రదేశంలో వున్నప్పుడు, గోపికలక్కడికి వచ్చారు. వారంతా ఉద్ధవుడిని చూసి, కృష్ణుడిలాగానే ప్రకాశిస్తున్నాడని అనుకున్నారు. తమ క్షేమ సమాచారం కనుక్కునేందుకు కృష్ణుడు ఆయన్ను పంపారని తెలుసుకుని సంతోషించారు. వచ్చిన వారిలో ఒక గోపిక కృష్ణ చరణ ధ్యానంలో పరవశురాలయింది. ఆమె ఒక తుమ్మెదను చూసింది అక్కడ. దాన్ని, కృష్ణుడు పంపిన దూతగా కల్పించుకుని, ఉద్ధవుడికి అన్యాపదేశంగా తెలిసేట్లుగా ఆ గోపిక కృష్ణుడి లీలావతారాలను గురించి మాట్లాడ సాగింది. ఆమెతో పాటు అంతా గొంతు కలిపి భ్రమర గీతాపాడారు, మాట్లాడారు. వారిని చూసి, వారి మాటవిని, ఉద్ధవుడు, ప్రియమైన మాటలతో వారిని ఊరడించాడు. కృష్ణుడు గోపికలకు చెప్పమని చెప్పిన మాటలన్నీ చెప్పాడు.

కృష్ణుడి మాటగా, 'మీరు చేసే నిరంతర ధ్యానం వల్ల నేను మీలోనే వున్నాను. మీరు ఎప్పుడూ నన్ను తలస్తూ వుండాలనే కోరిక వల్ల నేను ఈ విధంగా మీకు దూరంగా వున్నాను. కాబట్టి మీరు ఎడతెగని ధ్యానం ద్వారా నన్ను పొందగలరు' అని ఉద్ధవుడు చెప్పాడు. గోపికకృష్ణుడిని గురించి పరిపరి విధాగా అడిగారు. తాము పడే అవస్థను తమ ప్రాణ నాయకుడైన కృష్ణుడికి చెప్పమని ఉద్ధవుడిని ప్రార్థించారు. ఆయన రావడం ఆలశ్యం చేస్తే శ్రీకృష్ణుడిని ఎడబాసిన తమ దేహాభూమ్మీద నిలవవవి చెప్పమన్నారు. అసశ్రీకృష్ణుడు ఎప్పటికైనా వ్రేపల్లెకు వస్తాడా అన్న సందేహం కూడా వెలిబుచ్చారు.

ఆ తరువాత కృష్ణుడు చెప్పి పంపిన మరి కొన్ని మాటఉద్ధవుడు చెప్పగా, గోపికల మనస్సుకుదుట పడ్డాయి. ఆయన్ను పూజించారు. ఇలా కృష్ణ లీలా వర్ణనచేస్తూ వ్రేపల్లెలో మరికొన్ని నెలవుండి, నందాదుల దగ్గర సెలవు తీసుకుని మథురకు బయల్దేరాడు ఉద్ధవుడు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం,**
**రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

## కొండమెట్లు ఇదీ (ఒక విజేత) ఆత్మకథ

సి ఆర్ నాయుడు గారి ఆత్మకథ ఇది. వ్రాసింది తానే అయినా రాయడానికి

పురికొల్పింది– వారి శ్రీమతి శశికళ. అలా రాస్తే మన పిల్లవాళ్ళ పిల్లరాబోయే తరాల వాళ్ళు– వెనుక తరాలను చూసుకొని ఆనందపడతారు కదా! అన్న మాటలే కారణం. అయితే రచయిత ఎంచుకొని ఎరుకపరచిన విషయాకేవలం తమ వ్యక్తిగత కుటుంబ విషయామాత్రమే కాదు ప్రస్ఫుటంగా కనబడే ఇతరులకూ ఉపయోగపడేవే. చేరెడ్డి రామచంద్ర నాయుడు అనే పల్లెటూరు పిలగాడు స్వయంకృషితో ఎలా చదువుకుని ఉద్యోగం సంపాదించుకొని దానిని ఎలా నిర్వహించారో, ఇంకా రెండేళ్ల సర్వీస్ ఉండగానే వీఆర్ఎస్ తీసుకొని మందుల పరిశ్రమలోకి ఎందుకు, ఎలా ప్రవేశించారో, స్టాక్ మార్కెట్లోకి దిగి నాగు రాళ్లు వెనకేసుకున్న తీరు, పల్లె జీవితం నుంచి తాను మహానగరంలో నిలదొక్కుకున్న తీరును రాసుకుంటూ పోతే.. అది కొండ మెట్లు ఆత్మకథ అయింది. జీవితం అందరికీ వడ్డించిన విస్తరి కాదు. దైవ దర్శనం కావాలంటే ఏడుకొండల మెట్లు ఎక్కి వెళితే అది భక్తి యాత్ర. నిజ జీవిత సోపానం మీద విజేతగా మెట్టు మెట్టును అధిగమిస్తూ పోతే అప్పుడు అందరి దృష్టిని ఆ విజేత జీవన యానం ఆకర్షిస్తుంది. ప్రచార ఆర్భాటం లేకుండా, పారదర్శకంగా నిజాయితీగా ఉద్యోగ జీవితంలోనూ నిజజీవితంలోనూ పాటించిన వి.. ఇతరులకూ ఆదర్శప్రాయం అవుతుంది. అలా తామూ తమ జీవితంలో విజేతకావడానికి మార్గదర్శకం అవుతుంది ఈ పుస్తకం.

లికొండమెట్లు ఆత్మ కథలో తన బాల్యాన్ని, విద్యార్థి దశలో చదువు, అప్పుడే రాజకీయ కార్యక్రమా, తనపై గురువుల ప్రభావం, అదే క్రమంలో ఆయన మీద వారి అమ్మానాన్నల ప్రభావమే కాదు తన జీవితంలో రెండవ మపు ఐన వివాహం, ఉద్యోగం ఆ తరువాత వ్యాపార నిర్వహణ చివరగా వర్తమానంలో తన జీవన కార్యకలాపాల గురించి సాగిన కథనం ఇది. చదువుకున్న మహిళ చరిత్రను తిరగరాస్తుందంటారు. అలా శ్రీమతి శశికళ తన భర్త పురోగమంలో నీడలా ఉంటూ కుటుంబ జీవనంలో గృహిణిగా తన బాధ్యతసక్రమంగా నిర్వహిస్తూనే ఆమె కూడా పిల్లల చదువుశ్రీవారి జీవితంలో అడుగడుగునా తన వంతు సహకారాన్ని అందిస్తూ, ఒక దశలో వ్యాపారంగంలోకి కూడా దిగి కుటుంబ జీవనాన్ని వంటావార్పుకే పరిమితం చేయకుండా శ్రీవారు చేసే మంచి పనులకు కొంత సహాయం చేయడం, కొత్త కొత్త దేశా, ప్రదేశాతిరుగుతూ లైఫ్ ని సెలబ్రేట్ చేసుకోవడంలో సమన్వయ, సమతూకాన్ని ఎలా పాటించారో కూడా చెప్పకుండా చెప్పినట్లు మనకు అర్థమవుతుంది. ఈ ఆత్మకథ రాయడంలో కూడా ఆమె పరోక్ష పాత్ర ఎలాంటిదంటే, ఎప్పటికప్పుడు న్యూస్ రిపోర్ట్సఫోటోకట్ చేసి ఫైల్ చేస్తూ రావడం వల్ల ఇందులో ఎన్నో గడిచిపోయిన విషయాలలోని వాస్తవాచోటుచేసుకుని పాఠకులను ఆసక్తితో చదివిస్తాయి. మరీ ముఖ్యంగా చెప్పుకోవాల్సింది– రచయిత భాష, వ్యక్తీకరణ శైలి. ప్రధానంగా ఆయన రచయిత కాకపోయినా సెల్ఫ్ ఎడిటింగ్ తో సగటు వ్యక్తులకు సాధ్యం కాని, సాంకేతిక విషయాలను పారిభాషిక పదాలను, సంక్షిప్త (యాక్రనిమ్స్)పదాల వివరణ, సరళంగా.. ఏ విషయాన్ని అయినా శుబోధకంగా ఆసక్తికరంగా చదవడానికి ఎంతగానో దోహదపడింది.




లికొండ మెట్లు ఆత్మకథలో చదువు పరిశ్రమ కుటుంబం స్టాక్ మార్కెట్ విశ్రాంతి అన్న మెట్లు, అధ్యాయాగా ఉన్నాయి. ఎక్కడా అచ్చుతప్పులేని 195 పేజీలలో అందమైన ముద్రణ, కొన్ని ముఖ్య ఘట్టాలను మనకు దృశ్యమానం చేసే దాచిపెట్టిన వర్ణచిత్రాల కూర్పుతో రచయితగా కూడా తన ఆత్మ కథను మరో మెట్టు ఎక్కించారు సిఆర్ నాయుడు గారు.(వెల ₹150. ఈ పుస్తకం ప్రగతి ప్రింటర్స్ అచ్చువేయగా నవోదయ బుక్ హౌస్ హైదరాబాదులో దొరుకుతుంది) రచయిత ఈ పుస్తకాన్ని మా ఃడైమండ్ శశికళకిః అంటూ అంకితం చేశారు.

రచయిత 9వ తరగతి చదువుతుండగా తన తల్లిని చికిత్స కోసం చిత్తూరు జిల్లా దామల్ చెరువు సమీపంలోని తమ, కొమ్మేపల్లి గ్రామం నుండి రాయవ్మెలూరుకు తీసుకు వెళ్లడంతో ప్రారంభమవుతుంది. చదువురాని తండ్రి, ఆడ దిక్కులేని కుటుంబాన్ని, అక్క మేనమామ, కృష్ణాపురం తీసుకెళ్లిపోతారు. విద్యార్థి నాయకుడిగా ఃసినయ్యవారుః గా తరగతి గదిలోనూ,స్కూల్లోనూ పేరు పద్మారు. భారతంలోని ఆదిపర్వం పుస్తకం చదివి టీకా తాత్పర్యాచెబుతుంటే దగ్గర బంధువుకూడా చేరి వినడానికి కూర్చున్నవారే. నాగలి పట్టి కొండ్ర వేయడంలోనూ, చెరుకు

గానుగాడించి బెల్లం తయారు చేయడంలోనూ, తాళ్లు పగ్గాపేనడంలోనూ నేర్పరి. బాల్యంలోనే సూక్ష్మ ఏకసంథాగ్రహి కావడం వల్ల,ఒక ఉపాధ్యాయుడి ప్రోత్సాహంతో రాసిన వ్యాసరచన పోటీలో మొదటి స్థానంలో నిలపగా ఆ తెంపు తెగువ తన జీవితాంతం అండగా నిలబడ్డాయి అంటారు రచయిత. చంగల్ రాయుడు అనే టీచర్ ఃనీకు ఆ కెపాసిటీ ఉంది, సివిల్స్ రాయమని ఆ దశలోనే టార్గెట్ పెట్టడంతో తనకు గురి కుదిరిందిః అని రాస్తారు.

మొదటినుండి విద్యార్థి నాయకుడిగా విద్యార్థి రాజకీయాల్లో పాల్గొన్న నాయుడు గారు, పాఠ్య గ్రంథాలనే కాకుండా రిఫరెన్స్ పుస్తకాచదవడం వల్ల అవి తన విశ్లేషణా సామర్థ్య పెంచాయని చెబుతారు. అందుకు గ్రంథాలయంలో ఎక్కువ సమయం అంటిపెట్టుకొని ఉ ఒడటం వల్ల అదే ఆయన క్యాంపస్ లో కేరాఫ్ అడ్రస్ గా మారింది. అప్పట్లో ఎస్వీయూ లోనే డిగ్రీ కోర్సుఉండడం చేత బి.ఎ చదువుతూ ఉండగానే ఫైనల్ ఇయర్ లో సివిల్స్ రాస్తే, ఇంటర్వ్యూ దాకా వెళ్లారు. అప్పటికి ఆయనే క్యాంపస్లో అలాంటి విజయం సాధించిన మొదటి వ్యక్తి. 1975లో రెండవసారి కూడా ఇంటర్వ్యూలో ఫెయిల్ కావడంతో లెక్చరర్ కావాలని సోషియాలజీ లో యం.ఏ. చదివిన ఆయన రెసిడెంట్ ట్యూటర్ గా ఉద్యోగం చేశారు. అప్పుడు చంద్రబాబు నాయుడు గారు తనకు ఒక సంవత్సరం జూనియర్. అప్పుడే గ్రూప్ వన్ ప్రకటన రావడం, అందులో డీఎస్పి గా ఎంపిక కావడంతో ఈ అధ్యాయం ముగుస్తుంది. ఉద్యోగపర్వంలో పోలీసు శిక్షణ, అది పూర్తయ్యాక గుంటూరు రూరల్ డిఎస్పీగా జాయిన్ అయినప్పుడు, అది వారి పెళ్లయి ఏడవ రోజు.వివిధ పోలీస్ విభాగాల్లో పనిచేస్తున్న సందర్భంలో టైగర్ నాగేశ్వరరావు ఎన్కౌంటర్, తొలినాళ్ల తెగుదేశం, చంద్రబాబు తిరుగుబాటు మొదలైన ముఖ్య ఘట్టాలతో పాటు నాయుడు గారి పెట్ ప్రాజెక్ట్ పోలీస్ కళ్యాణమండపం, పోలీస్ ఆసుపత్రి నిర్మాణం పను, 1990లో ఐపీఎస్ కు ప్రమోషన్, కోబాన్(ఖుదీరాచీ) అనే పోలీసు విధానం, జువా (చైల్డ్ అండ్ పోలీస్ ప్రాజెక్టు) ,పాపా (పోలీస్ అండ్ పబ్లిక్ అసోసియేషన్) హోమ్స్, ఇండియన్ పోలీస్ మెడల్ అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద్వారా అందుకోవడం, స్టెప్ (స్టూడెంట్ ట్రాఫిక్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం), జిల్లా స్థాయిలో ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్స్, డి– అడిక్షన్ సెంటర్స్ నడపడం, ఐజీగా ఉన్నప్పుడు అఖిలభారత పోలీస్ బ్యాండ్ పోటీలను మొదటిసారిగా రాష్ట్రంలో నిర్వహించడం, ప్రివెంటివ్ డిటెన్షన్ మీద పుస్తకం రాస్తే అది ఏ.పీ పోలీస్ అకాడమీ ప్రచురించడం మొదలైనవి సర్వీస్ ముఖ్య ఘట్టాఈ అధ్యాయంలో ఉన్నాయి. చివరిగా జాయింట్ డైరెక్టర్ జనరల్ గా చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థకు బదిలీ కావడం, ఆ తర్వాత 2007లో 27 నెలల సర్వీస్ ఉండగానే వీఆర్ఎస్ తీసుకోవడంతో ముగుస్తుంది .లిపరిశ్రమ అన్న అధ్యాయంలో తాను ఆర్థికంగా ఎదగడం.. రిచ్ డాడ్–పూర్ డాడ్ పుస్తకం చదివాకే ఉద్యోగం వదిలి వ్యాపార రంగంలోకి వచ్చి త్రికరణశుద్ధిగా తాను అధ్యయనం చేసిన పుస్తకాల సారాన్ని ప్రాక్టికల్ గా ఆచరణలో పెట్టడం ద్వారా లక్ష రూపాయజీతం వచ్చే ఉద్యోగాన్ని వదుకొని ఐదు లక్షల జీతం పొందే ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ స్థాయికి ఎదిగిన క్రమం ఉంది. పరిశ్రమరియల్ ఎస్టేట్ రంగంలో కన్సల్టెన్సీ సర్వీసుమ్యాన్ పవర్ మేనేజ్మెంట్ మొదలైన రంగాలలో ఆయన ఆరితేరిన విధానం.. చదువుతూ మధ్యలో పక్కన పెట్టగలిగే సాహసం పాఠకులెవరూ చేయలేరు. ఇలాంటి ఃగోల్డెన్ రూల్స్ః రహస్యారిపోర్టుల అధ్యయనం సంబంధిత ప్రముఖమైన పుస్తకాలను చదవడం, వ్యాపారంగంలో నగురితో నారాయణ అనేలా ఉండడం వెనుక రహాస్యాఆయనకూ, మనకు అర్థం అవుతాయి.

లికుటుంబం అనే అధ్యాయంలో తమ ఇద్దరు కుమారువిదేశీ ఉన్నత విద్యను అభ్యసించి తిరిగి ఇండియాకు వచ్చి స్వరాష్ట్రం అంటే అప్పటి హైదరాబాదులోనే వ్యాపార, స్టాక్ మార్కెట్ రంగంలో అనుభవజ్ఞగా రూపాంతరం చెందినవిధం, ఇద్దరు కోడళ్ళ కూడా ఉద్యోగాల్లో కాకుండా వ్యాపార రంగంలోనే తమ నైపుణ్యాలను సాధించిన వారు కావడం.. అలా కుటుంబం మొత్తం ఒక ఃబంగారు కుటుంబంః అని మనకు అనిపిస్తుంది.అటుతర్వాత శ్రీమతి అండ్ శ్రీ నాయుడు గార్లది స్టాక్ మార్కెట్ పై అందె వేసిన చేయి కావడం మొదలైన విషయాఉన్నాయి. స్టాక్ మార్కెట్లో నిలదొక్కుకొని లాభాకళ్ల చూడాలంటే ఏ విదేశీ పుస్తకాలనో కాకుండా తెగు వాళ్ళు, ఈ అధ్యాయాన్ని చదివితే చా, అందులో కీలకమైన వజ్రాలలాంటి అనుభవ పూర్వకమైన మాట.. ముఖ్యంగా మన దేశ కాలమాన పరిస్థితులకు అనువైనవి– ఏ బిజినెస్ స్కూల్ కు వెళ్లకుండా. వ్యాపార మనస్తత్వం కలవాళ్లకు పెద్దబాలశిక్ష లాంటి అధ్యాయం ఇది.

కుటుంబ సభ్యులందరూ కూడా జీవితానికి, వ్యాపార సామర్థ్యాలను పెంచుకునే పుస్తకాచదివిన వాళ్లే,. ఇచ్చుపుచ్చుకొని మరీ. అలాంటి వాటిలో–ఇంటలిజెంట్ ఇన్వెస్టర్, థింకింగ్ ఫాస్ట్ అండ్ స్లో, బెస్ట్ వర్డ్స్ ఇన్ బెస్ట్ ఆర్డర్ మొదలైనవి ఉన్నాయి. లిస్టాక్ మార్కెట్ అనే అధ్యాయంలో కూడా ఆ రంగంలోని ఎగుడు దిగుళ్లు ఎందులో ఎప్పుడు ఎంత ఇన్వెస్ట్ చేయాలో అర్థం అయ్యేలా తమ అనుభవం ద్వారా రచయిత చెప్పారు. ఇందులో కూడా కొన్ని మంచి పుస్తకాగురించి వన్ అప్ ఆన్ వాల్ స్ట్రీట్ లాంటివి ఉన్నాయి.అలాగే ట్రిబుల్ సి– జ జ జ, నూచీజ్ ఖీూజూ ణ×ూమీచీణ వీఖణ రాజుూూచీ జ=ాఔచీ అనే సంక్షిప్త నామాల పూర్తి వివరణ చదివి స్టాక్ మార్కెట్ పై అవగాహన ఈ ఆత్మ కథ పుస్తకం ద్వారా పొందడం మనకు ఊహించని బహుమతి. చివరగా విశ్రాంతి అన్న అధ్యాయంలో తను వీఆర్ఎస్ తీసుకున్నది ఇంట్లో ఖాళీగా కూర్చోవడానికి కాదు, వచ్చిన పనిని నచ్చిన వారితో చేయడంః ప్రపంచంలోని వింతవినోదాచూడటం, కుటుంబానికి సమాజానికి వీలైనంత మేచేయడానికి, దర్జాగా బతకడానికని కుండబద్దకొట్టి చెబుతూ ఃనిత్యం ఖాళీగా ఉంటూనే అనునిత్యం బిజీగా ఉండదృకొన్నానని చెప్పారు. నిత్య విద్యార్థికి నిత్యము గెపే! అని చెప్పడానికి ఉదాహరణ ఃగోల్ఫ్ మై వే ఃఅన్న పుస్తకాన్ని ఆ ఆటలో తాను పరిణతి సాధించడానికి ఉపయోగపడిందని చెబుతూ తన దిన చర్య ఃపక్షుల ఆహ్లాదకర సంగీతాలాపనలతో మొదలై, నిద్రపోయే ముందు ఒక పుస్తకం చదవడం లేక హరిప్రసాద్ చౌరసియ ఫ్లూట్ సంగీతాన్ని వింటూ నిద్రలోకి జారిపోవడంః తన అలవాటుగా చెబుతారు. డబ్బుకి నిద్రకూ పొంతన కుదరదని మనం వింటుంటాం. కానీ అది అబద్ధమని, అదెలాగో ఒక్కొక్క మెట్టు ఎక్కి శిఖరారోహణము శిఖర దర్శనము, స్వామి దర్శనము చేసుకున్న వారిని విజయము, విజయలక్ష్మి ఎలా వరిస్తుందో, అలాగే తృప్తితో కూడిన జీవితాన్ని అనుభవించే వారికి నిద్ర దేవత కూడా ఇలా పిలిస్తే అ కళ్ళపై వచ్చి వాతుందని మనకు అర్థమవుతుంది.

**మల్లేశ్వరరావు ఆకుల**
**79818 72655**

# మంచిని పెంచే చేదు మాత్ర




బాలచదువులో చురుగ్గా ఉండాలంటే, ఆటపాటల్లో ముందుండాలి. సాహిత్యం, కళల పట్ల అభిరుచి కలిగి ఉండాలి. అప్పుడే సృజనాత్మకత వెల్లివిరుస్తుంది. బాలఆత్మవిశ్వాసంతో, వ్యక్తిత్వ వికాసం తో భవిష్యత్తుకు వాళ్లే బాటవేసుకోగగుతారు. సాహిత్య పఠనం ద్వారా పిల్లమానవీయ విల గురించి తెుకోగగుతారు. పిల్లల మానసిక వికాసానికి దోహదపడేలా, పిల్లల సంపూర్ణ మూర్తిమత్వానికి మద్దతు పలికేలా ఉన్న మంచి పుస్తకం కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత దాసరి వెంకటరమణ గారి కలం నుండి జారిన చేదు మాత్ర.

అమరావతి పబ్లికేషన్ వారు ప్రచురించిన పుస్తకం చిన్నదే అయినా వైనది. ఉన్నది పది కథలే అయినా బుద్ధికి పదును పెడతాయి. పిల్లల మనసులను చెడు దారి నుండి సక్రమమైన మార్గానికి మళ్ళిస్తాయి. సమాజ పోకడలను వివరిస్తాయి. ఃచేదు మాత్రః అనే కథలో భవానిభట్టు తన శిష్యుడితో వస్తుండగా ఒక స్త్రీ తన ఆరేళ్ల కొడుక్కు పాము కరిచిందని, కాపాడమని వేడుకుంటుంది. భవానిభట్టు అప్పటికప్పుడు మంత్రం వేసి మందుల కోసం ఇంటికి రమ్మంటాడు. శిష్యుడు ఃమంత్రం వేశారు కదాః అనగా ఃమంత్రం మనస్సుకు, మందు శరీరానికిః అంటాడు గురువు. ఃఈ మంత్రం మనసులోని భయాన్ని మాత్రమే పోగొడుతుంది. మందు విషానికి విరుగుడుగా పనిచేస్తుందనిః చెబుతాడు గురువుగారు. ఈ విషయం అందరికీ తెలియ చేయాలంటే అందరూ చదువుకోవడమే పరిష్కార మార్గం అంటాడు గురువు. పాములన్నీ విషం కాదని కొన్ని పాముమాత్రమే ప్రమాదకరమైనవని పిల్లతెుకుంటారు.

ఃఅసంతృప్తిః అనే కథ సున్నితమైన విషయంతో, జమీందారు విశాల హృదయానికి కేశవుడి మనసు పడిన సంఘర్షణతో కథను మలచడం చాలా బాగుంది. కేశవుడు పని కోసం జమీందారు దగ్గరకు వెళితే, ఎంత జీతం కావాలో అడగమనడం, 200 రూపాయకేశవుడు అడగడం, ఆయన ఒప్పుకోవడం జరుగుతుంది. ఇంటికి వచ్చి కేశవుడు ఎంత అడిగినా అంత ఇచ్చేవాడు కదా! చాలా తక్కువ అడిగానేమోనని చాలా మదనపడడం, మరుసటి రోజు పనిలోకి వెళితే జమిందారు వద్దనడం, కేశవుడు చాలా సంతోషపడడం, జమీందారుకు కేశవుడు ఃఇకపై ఉద్యోగంలో చేరే వారికి పనిని బట్టి మీరే జీతం నిర్ణయించండిః. అని సలహా ఇవ్వడం, ఇలాంటి సున్నిత మనస్కుపని దొంగకారని గ్రహించి 500 జీతంతో జమీందారు పనిలో పెట్టుకోవడం ఇలా ఃఅసంతృప్తిః కథను చదివితే సంతృప్తి కగుతుంది.

ఃమారిన మనసుః కథలో శంకరం, భార్యకు తెలియకుండా దొంగతనాచేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంటాడు. మార్గ మధ్యలో గుడి ముందు భార్యాభర్తకూర్చుని ఉండగా జమీందారు భార్య నగను దొంగ ఎత్తుకెళుతూ కనిపిస్తాడు. శంకరం ఆ నగను చూసి వాడి దగ్గర నుండి లాక్కోవాలని వెంబడించి వాన్ని దొరకబుచ్చుకుంటాడు. అంతలో అక్కడికి భటువచ్చి దొంగను పట్టుకుంటారు. శంకరాన్ని అభినందిస్తాడు జమీందారు. దొరికిన దొంగ స్థానంలో తను ఉంటే భార్య ముందు దొంగగా ముద్రపడే వాడిని కదా! అనుకొని మనసు మార్చుకుంటాడు. జమీందారు మెచ్చుకొని హారాన్ని ఇవ్వబోగా, వద్దని వారించి పని కల్పించమని కోరుతాడు. జమీందారు ఒప్పుకుంటాడు. బలమైన కారణం మనిషిని క్షణాల్లో మార్చివేస్తుందని తెలియజేస్తుందీ కథ.సునిశిత హాస్యం కలగలిసిన కథ ఃనిజమే చెప్పాడుః. వరదయ్య బీదా,బిక్కికి అవసరానికి అప్పుఇచ్చి అధిక వడ్డీ వసూచేసి బాగా సంపాదించాడు. భార్య కోరిక మేరకు ఆవును కొనడానికి సంతకు వెళతాడు. అక్కడ ఒక ఆవును అధిక ధర చెబుతాడు వ్యాపారి. అధిక ధర ఎందుకనగా ఃదాన్ని ఎవరికి అమ్మినా తిరిగి తన దగ్గరికే వస్తుందని. దీనిపై ఇలా చాలా సంపాదించాను.సంపాదించింది చా. నేను దూర ప్రాంతానికి వెళుతున్నాను. ఈ ఆవును అమ్ముకుంటూ ధనం సంపాదించుకోవచ్చు. అందుకే అధిక ధర అన్నాడు. వరదయ్యకు ఆశ పుట్టింది. కొని ఇంటికి తెచ్చాడు. భార్యాభర్త దండిగా సంపాదించుకోవచ్చు అని రాత్రంతా లెక్కవేసుకున్నారు. తెల్లవారి చూస్తే ఆవు కనిపించలేదు. ఇరుగుపొరుగు ఃఇంకెందుకు బాధపడడం వాడు నిజమే చెప్పి అమ్మాడు కదాః అన్నారు. దురాశపడిన వరదయ్యకు తర్వాత ఎక్కడ వెతికినా ఆవు కనిపించలేదు.

ఇలా నిజాయితీని తెలిపే ఃపరీక్షః కథ. అంకిత భావం తెలిపే ఃదృక్పథంః కథ. సోమరి తెలివిని ప్రదర్శించే ఃసోమరి తెలివిః. ఃతెలివైన తీర్పుఃని చెప్పే రాజు కథ. తెలివిగా ఃబాకీ వసూః చేసే రామరాజు కథ. వ్యాపార రహస్యాతెలిపే ఃబుద్ధికి పదునుః కథలను పుస్తకంలో చదివి ఆనందించండి.,

రచయిత : దాసరి వెంకటరమణ వెల : రూ 50 ప్రతులకు : విశాలాంధ్ర బుక్ హౌస్ బ్రాంచీ, నవచేతన బుక్ హౌస్ బ్రాంచీ

**సమీక్షకు: ఆవుల చక్రపాణి యాదవ్ 9963350973**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## అనంత్ నేషనల్ యూనివర్సిటీ 7వ కాంక్లూజన్: చీఫ్ గెస్ట్ డా. శ్రీధర్ వెంబు




అనంత్ నేషనల్ యూనివర్సిటీ ఐదేళ్ల 7వ కాన్వొకేషన్‌ను నిర్వహించింది, ఇందులో బ్యాచిలర్ ఆఫ్ డిజైన్, బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్, మాస్టర్ ఆఫ్ డిజైన్, సస్టెనబిలిటీ మరియు బిల్ట్ ఎన్విరాన్‌మెంట్ లో అనంత్ ఫెలోషిప్, ఎంఎస్సీ ఇన్ సస్టెనబిలిటీ మరియు బిల్ట్ ఎన్విరాన్‌మెంట్, మరియు క్లైమేట్ యాక్షన్ లో అనంత్ ఫెలోషిప్ వంటి కోర్సుల నుండి 299 మంది విద్యార్థులకు డిగ్రీలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోహో కార్పొరేషన్ సహ-సంస్థాపకులు మరియు చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ శ్రీధర్ వేంబు హాజరయ్యారు. అనంత్ యూనివర్సిటీ అధ్యక్షుడు శ్రీ అజయ్ పిరమల్, ప్రొవోస్ట్ డాక్టర్ సంజీవ్ విద్యార్థి మరియు బోర్డు సభ్యులు కూడా కాన్వొకేషన్‌లో పాల్గొన్నారు. డాక్టర్ శ్రీధర్ వేంబు కన్వొకేషన్ ప్రసంగంలో విద్యార్థుల సృజనాత్మకత, సమస్య పరిష్కార దృష్టిని ప్రత్యేకంగా ప్రశంసించారు. "మనం గత విజయాలను మాత్రమే ఉత్సాహంగా గుర్తిస్తాము, కానీ ప్రస్తుతంలో మనం సృష్టిస్తున్న దానిని గౌరవించడం మరచిపోతాము. భవిష్యత్తు సృష్టించేది, డిజైన్ మన ఆత్మను మరియు మనస్సును పెరుగుతుంది. సమస్యపై దృష్టి పెట్టినప్పుడు అత్యుత్తమ సృజనాత్మక పని సహజంగా వస్తుంది" అని సూచించారు. అనంత్ యూనివర్సిటీ అధ్యక్షుడు శ్రీ అజయ్ పిరమల్ డిజైన్ శక్తి ద్వారా ప్రాంతాలను, సమాజాలను మరియు వాతావరణాన్ని పునరుద్ధరించవచ్చని, సృజనాత్మకతను కెరీర్‌లుగా మార్చడం ద్వారా సమాజానికి సేవ చేయడం ముఖ్యమని చెప్పారు. ప్రొవోస్ట్ డాక్టర్ సంజీవ్ విద్యార్థి భారతదేశంలో సుస్థిర, సమావేశ, అంతర్జాతీయంగా గుర్తింపుపొందిన దేశాన్ని నిర్మించడంలో కొత్త తరాన్ని భవిష్యత్తుకు సిద్ధం చేస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థుల అనుభవ ప్రదర్శనలు, ఉత్తమ అవార్డులు, ఇన్నోవేషన్, గ్రాడ్యుయేషన్ ప్రాజెక్ట్, థీసిస్ మరియు లైవ్-యాక్షన్ ప్రాజెక్ట్‌లో ప్రత్యేకంగా గుర్తింపు పొందిన విద్యార్థులను ప్రదర్శించారు. యూనివర్సిటీ క్యాంపస్ గ్యాలరీలు, స్టూడియోలు మరియు ఆడిటోరియంలలో ఒక డైనమిక్ ఎక్జిబిషన్ స్థలంగా మారింది, విద్యార్థుల సృజనాత్మకత మరియు పట్టుదలను వేడుకలుగా చూపించింది.

## భారత హస్తకళ వారసత్వ సంరక్షణకు మై ఈ హాట్ సంకల్పం



నోయిడాలోని నోయిడా హాట్‌లో హెచ్‌సిఎల్ ఫౌండేషన్ నిర్వహించిన మై ఈ హాట్ కాన్క్లేవ్ రెండు వేల ఇరవై ఐదు భారత హస్తకళల గొప్ప వారసత్వాన్ని ఉత్సవంగా జరుపుకుంటూ, సాంకేతికత, నవోత్తేజం మరియు మార్కెట్ అనుసంధానాల ద్వారా ఈ రంగాన్ని బలోపేతం చేసే మార్గాలపై చర్చలకు వేదికైంది. మై ఈ హాట్ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు పది రాష్ట్రాలకు పైగా నలభైకి పైగా క్లస్టర్లలో ఐదు వేల ఐదు వందల మందికి పైగా కళాకారులకు మద్దతు అందించబడింది. వందకు పైగా క్లస్టర్ కళాకారులు నేరుగా వినియోగదారులకు తమ ఉత్పత్తుల విక్రయం ద్వారా ఆదాయం పెంచుకున్నారు. ఈ మూడో సంచిక కాన్క్లేవ్‌లో కళాకారులు, పరిశ్రమ ప్రతినిధులు, ప్రభుత్వ, పౌరసమాజం మరియు విద్యావేత్తలు పాల్గొని సంభాషణలు, ఉత్పత్తి ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భారత గిరిజన సహకార మార్కెటింగ్ అభివృద్ధి సమాఖ్య నిర్వాహక దర్శకుడు రాజా మురుగన్, వ్యాపార అభివృద్ధి సంస్థ భారతదేశం ప్రధాన దర్శకుడు సునీల్ శుక్లా కీలక ప్రసంగాలు చేశారు. "నేయబడిన కథలు, వారసత్వపు మగ్గాలు" అనే అంశంతో రెండు ప్యానెల్ చర్చలు జరిగాయి. భారత హస్తకళ రంగం దెబ్బై లక్షల మందికి ఉపాధి కల్పించగా, అందులో సగానికి మించిన వారు మహిళలు, ఆర్థిక సంవత్సరం రెండు వేల ఇరవై ఐదులో పదిహేను వేల కోట్ల రూపాయల విలువైన హస్తకళల ఎగుమతులు జరిగాయని స్పష్టిస్తా తెలిపింది.

## పార్కిన్సన్ చికిత్సకు సక్రా ఆధునిక కేంద్ర ప్రారంభం



బెంగళూరులో సక్రా వరల్డ్ హాస్పిటల్ ఆధునిక పార్కిన్సన్ వ్యాధి చికిత్స కేంద్రాన్ని ప్రారంభించి సమగ్ర నాడీవ్యవస్థ సంరక్షణలో మరో మైలురాయిని నెలకొల్పింది. ఈ ప్రత్యేక కేంద్రం ద్వారా తొలిదశలోనే వ్యాధి గుర్తింపు, వ్యక్తిగత అవసరాలకు అనుగుణమైన చికిత్స, శస్త్రచికిత్స విధానాలు, పునరావాస సేవలు మరియు దీర్ఘకాల సంరక్షణ ఒకే వేదికపై అందించనున్నారు. నాడీవిజ్ఞానం, కదలికల లోపాల నిపుణత, కార్యాచరణ నాడీ శస్త్రచికిత్స, మానసిక మూల్యాంకనం మరియు పునరావాస శాస్త్రాలను సమన్వయం చేస్తూ రోగులు మరియు సంరక్షకులకు సంపూర్ణ మద్దతు ఇవ్వడమే లక్ష్యంగా ఈ కేంద్రం పనిచేస్తుంది. దేశంలో పార్కిన్సన్ వ్యాధి భారాన్ని గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో, ముఖ్యంగా యువ వయస్సులోనే లక్షణాలు కనిపిస్తున్న పరిస్థితిలో, ఈ కేంద్రం రోగుల జీవన నాణ్యతను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని సక్రా ప్రతినిధులు పేర్కొన్నారు.

## శీతాకాల వాహన సంరక్షణకు మారుతి ప్రత్యేక సేవా కార్యక్రమం




దేశవ్యాప్తంగా వినియోగదారుల కోసం మారుతి సుజుకి శీతాకాల ప్రత్యేక వాహన సంరక్షణ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రతి కాలానికీ తగిన సంరక్షణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమం ద్వారా సమీప అధికారిక సేవా కేంద్రాలలో ఇరవై ఏడు అంశాల వాహన ఆరోగ్య పరిశీలనను నిర్వహించనున్నారు. దీపాలు, అద్దాలు, వేడి మరియు గాలి వ్యవస్థ, గాలి వడపోతలు, బ్యాటరీ స్థితి, టైరు ఒత్తిడి, బ్రేకులు వంటి ముఖ్య భాగాలను సమగ్రంగా తనిఖీ చేస్తారు. అదనంగా వినియోగదారులకు ఉచిత వాహన శుభ్రపరిచే సౌకర్యాన్ని కూడా అందిస్తున్నారు. ఈ సేవా కార్యక్రమం జనవరి నాలుగో తేదీ వరకు కొనసాగుతుందని సంస్థ తెలిపింది.

## పండుగ సీజన్‌కు బాడీ షాప్ ప్రత్యేక సౌందర్య శ్రేణి




హైదరాబాద్‌లోని ఇనార్బిట్ మాల్‌లో బాడీ షాప్ పరిమిత కాల క్రిస్మస్ సౌందర్య శ్రేణిని ఘనంగా ఆవిష్కరించింది. పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించే అనుభవాత్మక కార్యక్రమాలు, వ్యక్తిగతంగా పేర్లు చెక్కించే బహుమతులు, ఆశ్చర్యకర బహుమానాలు అందించే ప్రత్యేక లాకర్ కార్యక్రమాలు వినియోగదారులను ఆకట్టుకున్నాయి. సువాసనభరితమైన పండ్లు, మిఠాయి మరియు పుష్పాల స్ఫూర్తితో రూపొందించిన ఈ శ్రేణిలో స్నాన ద్రావణాలు, శరీర మృదుకరణ క్రీములు, చేతి సంరక్షణ ఉత్పత్తులు ఉన్నాయి. సహజ పదార్థాలు, సమాజాభివృద్ధి మరియు మహిళల సాధికారతకు తోడ్పడే విలువలతో ఈ ఉత్పత్తులు రూపొందించబడ్డాయి. వినియోగదారులు తమకు నచ్చిన విధంగా బహుమతి పెట్టెలు తయారుచేసుకునే అవకాశం కల్పించడంతో పాటు ముందే సిద్ధంగా ఉన్న బహుమతి సమాహారాలను కూడా అందుబాటులో ఉంచారు. ఈ ప్రత్యేక పండుగ శ్రేణి దేశవ్యాప్తంగా దుకాణాలు మరియు ఆన్‌లైన్‌లో లభ్యమవుతూ పండుగ వేడుకలకు మరింత మెరుపు తెస్తోంది.

## విజయనగరంలో క్రోమా తొలి ఎలక్ట్రానిక్స్ స్టోర్ ప్రారంభం




ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరంలో టాటా సమూహానికి చెందిన విశ్వసనీయ ఎలక్ట్రానిక్స్ రిటైల్ సంస్థ క్రోమా తన తొలి స్టోర్‌ను ప్రారంభించి రాష్ట్రంలో తన ఉనికిని మరింత బలోపేతం చేసింది. కృష్ణరాజపురం ప్రాంతంలో విస్తారమైన విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ స్టోర్‌ను అనుభవాత్మక కేంద్రంగా రూపకల్పన చేసి, స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, టెలివిజన్లు, గృహోపకరణాలు తదితర ఆధునిక ఉత్పత్తుల ప్రత్యక్ష ప్రదర్శనలు మరియు నిపుణుల సలహాలు అందుబాటులో ఉంచారు. ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ఎంపిక చేసిన ఉత్పత్తులపై ప్రత్యేక రాయితీలు ప్రకటించారు. ఈ స్టోర్ ద్వారా ప్రాంతీయ వినియోగదారులకు ప్రపంచస్థాయి సాంకేతికతను ఒకే చోట సులభంగా అందించడమే క్రోమా లక్ష్యంగా పెట్టుకుంది.

## కొత్త నియమాలతో భారత చమురు వాయు రంగానికి దిశామార్పు



భారత చమురు మరియు వాయు అన్వేషణ రంగంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త నియమాలు చారిత్రాత్మక మలుపుగా నిలుస్తాయని వేదాంత సంస్థ చైర్మన్ అనిల్ అగర్వాల్ అన్నారు. ఈ సంస్కరణలు ఇప్పటివరకు పూర్తిగా వినియోగంలోకి రాని భారత హైడ్రోకార్బన్ వనరులను వెలికితీయడానికి అనుకూల వాతావరణాన్ని సృష్టిస్తాయని ఆయన పేర్కొన్నారు. దేశీయ ఉత్పత్తి పెరగడం ద్వారా దిగుమతులపై ఆధారపడటం తగ్గి, ముఖ్యంగా పేద ప్రజలకు అందుబాటు ధరల్లో ఇంధనం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కొత్త విధానం వల్ల పారిశ్రామికవేత్తలు, స్టార్టప్‌లు, యువ నవోత్తేజకులు, విద్యార్థులు కూడా తక్కువ పెట్టుబడితో అన్వేషణలో భాగస్వాములయ్యే అవకాశం కలుగుతుందని చెప్పారు. అమెరికాలో జరిగిన ఇంధన విప్లవాన్ని ఉదాహరణగా ప్రస్తావిస్తూ, భారత కూడా ఇదే బాటలో సాగి భవిష్యత్తులో కనీసం సగం ఇంధన అవసరాలను దేశీయంగా ఉత్పత్తి చేయగలదని విశ్వాసం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్‌లో జీసీసీల వృద్ధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి



భారతదేశంలో వివిధ దేశాల బహుళ జాతి కంపెనీలు తమ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లను (జీసీసీలు) ఏర్పాటుచేయడం ఎక్కువగా కొనసాగుతోంది. ఈ జీసీసీలలో ఎక్కువ హైదరాబాద్‌ను ఆకర్షిస్తోంది, ముఖ్యంగా ఐటీ, ఫార్మా, బయోటెక్ మరియు బీఎఫ్‌ఎస్‌ఐ రంగాల క్లస్టర్లు కొత్త కేంద్రాల కోసం హైదరాబాద్‌ను ఎంపిక చేస్తున్నాయి. దీంతో స్థానిక స్థిరాస్తి రంగానికి కూడా గిరాకీ పెరుగుతోంది, వాణిజ్య స్థలాల వినియోగం మరియు ఆకర్షణ కలిగేలా ఉంది.

2020-24 మధ్యకాలంలో హైదరాబాద్‌లో జీసీసీలు 1.86 కోట్ల చదరపు అడుగుల భవన నిర్మాణ స్థలాన్ని తీసుకున్నాయి, ఇది దేశవ్యాప్తంగా జీసీసీలు ఉపయోగిస్తున్న స్థలంలో 17శాతం సమానం. జీసీల అధిక సంఖ్య బెంగళూరు, పూణే తదితర నగరాల తరువాత హైదరాబాద్‌లో సన్నిహితంగా ఉంది. దేశవ్యాప్తంగా జీసీసీలు ఎక్కువగా అద్దె తీసుకున్న భవన నిర్మాణ స్థలంలో బెంగళూరు, హైదరాబాద్, పుణే మూడు నగరాల వాటా 86శాతం చేరింది.

ప్రస్తుతం దేశంలో 1800 జీసీసీలు ఉన్నాయి, వీటిలో 19 లక్షల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. సావిల్స్ ఇండియా అంచనా ప్రకారం, 2030 నాటికి జీసీసీల సంఖ్య 2200కు, ఉద్యోగుల సంఖ్య 28 లక్షలకు పెరగవచ్చు. ఐటీ, బీఎఫ్‌ఎస్‌ఐ, ఇంజనీరింగ్, ఫార్మా, రిటైల్, కన్స్యూమర్ సర్వీసెస్ రంగాలలో కొత్త క్లస్టర్లు ఏర్పడడం ద్వారా జీసీసీల విస్తరణకు దోహదం చేస్తుందని అంచనా. త్వరలో హైదరాబాద్‌లో మూడు కొత్త జీసీసీలు ఏర్పాటు కానున్నాయి: కార్గిల్, వెర్జర్, యూనియన్, స్ట్రోక్-నీల్సన్. వీటికి 400 మంది వరకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని అంచనా. జీసీసీల ఆకర్షణకు ప్రధాన కారణాలు: నిపుణుల ప్రాప్తి, తక్కువ నిర్వాహక వ్యయాలు, సానుకూల ప్రభుత్వ విధానాలు, ఆరంభ కార్యకలాపాలు, పర్యావరణ అనుకూల సదుపాయాలు, హైబ్రిడ్ పని విధానాలు, పూర్వాత్మక నగరాల వృద్ధి. 2020-24 మధ్య 262 మిలియన్ చదరపు అడుగుల వాణిజ్య స్థలంలో జీసీసీలు 112 మిలియన్ చదరపు అడుగులను ఉపయోగిస్తున్నాయి, ఇది మొత్తం స్థలంలో 43శాతం సమానం.

## ఈ శీతాకాలంలో కాలిఫోర్నియా బాదంతో మీ చర్మానికి సరైన సంరక్షణ



ఈ శీతాకాలంలో కాలిఫోర్నియా బాదంతో మీ చర్మానికి సరైన సంరక్షణ ఇవ్వండి

ఆహ్లాదకరమైన రాత్రులు మరియు పండుగ ఉత్సాహంతో శీతాకాలం వచ్చింది, అయినప్పటికీ ఇది చాలా మందికి సుపరిచితమైన సవాళ్లను కూడా తెస్తుంది: చర్మం పొడి బారటం, నిస్సత్తువగా మారటం , సున్నితమైన రీతిలో మారటం వంటి సమస్యలు ఈ కాలంలో ఎక్కువగా కనిపిస్తాయి. చల్లని గాలి మన చర్మం నుండి తేమను లాగేసుకుంటుంది, చర్మం పొరలను బలహీనం మారి, చికాకుకు గురిచేస్తుంది. సమయోచితంగా తీసుకునే చర్మ సంరక్షణ సహాయపడుతుంది, కానీ శాశ్వత పోషణ లోపల నుండి ప్రారంభమవుతుంది. శీతాకాలపు చర్మ సంరక్షణకు అత్యంత ప్రభావవంతమైన విధానం మీ శరీరానికి సరైన ఆహారాలను అందించటంలో ఉందని పోషకాహార నిపుణులు రితికా సమద్దర్ వివరిస్తున్నారు.

శీతాకాలంలో పొడిబారడం అనేది చర్మ సంరక్షణకు సంబంధించిన విషయం మాత్రమే కాదు, పోషక ఆహార సమస్య కూడా అని ఆమె వివరిస్తున్నారు. కొవ్వు పట్టిన చేపలు మరియు కాలిఫోర్నియా బాదం వంటి ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్ E మరియు ఒమేగా-3 అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం యొక్క ప్రాముఖ్యతను ఆమె వెల్లడించారు. మీ రోజువారీ ఆహారంలో బాదంను చేర్చుకోవడం వల్ల చర్మానికి లోపలి నుండి పోషణ అందించవచ్చు, కఠినమైన వాతావరణ పరిస్థితులలో కూడా చర్మం మృదువుగా, హైడ్రేటెడ్‌గా మరియు ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది.

కాలిఫోర్నియా బాదంలు శీతాకాలంలో తప్పనిసరిగా తీసుకోవలసిన మరొక కారణం వాటిలో ఆరోగ్యకరమైన మోనోశాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉండటం. ఈ ఆరోగ్యకరమైన కొవ్వులు అంతర్గత మాయిశ్చరైజర్లుగా పనిచేస్తాయి, చర్మ స్థిరత్వాన్ని మెరుగుపరుస్తాయి, అధిక పొడిని నివారిస్తాయి. ఇవి చర్మం బొద్దుగా మరియు మృదువుగా కనిపించడానికి సహాయపడతాయి, అదే సమయంలో చల్లని వాతావరణంలో కనిపించే సన్నని గీతల దృశ్యమానతను తగ్గిస్తాయి.

బాదంలో ప్రోటీన్, రిబోఫ్లేవిన్ మరియు జింక్ కూడా పుష్కలంగా ఉంటాయి, ఇవన్నీ మొత్తం చర్మ ఆరోగ్యాన్ని నిర్వహించడానికి దోహదం చేస్తాయి. ఈ పోషకాలు చర్మ ప్రకాశమును పునరుద్ధరించడానికి, నీరసాన్ని తగ్గించడానికి మరియు బలమైన చర్మ అవరోధానికి మద్దతు ఇస్తాయి. బాదంలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ముఖ చర్మపు రంగును మెరుగుపరచడంలో మరియు ముడతలు కనిపించడాన్ని తగ్గించడంలో సహాయపడుతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. పేగుల ఆరోగ్యం మరియు చర్మ ఆరోగ్యం మధ్య సంబంధాన్ని కూడా రితికా వెల్లడించారు. బాదంలు పేగు ఆరోగ్యం మద్దతు ఇస్తాయని అధ్యయనాలు చూపించాయి, మంట మరియు పగుళ్లను ఇవి తగ్గిస్తాయి. జీర్ణ సమస్యలు ఎక్కువగా ఉండే శీతాకాలంలో ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పోషకాల శోషణను మెరుగుపరచడానికి కాలిఫోర్నియా బాదంలను రోజువారీ భోజనంలో చేర్చుకోవాలని మరియు ఉదయం వాటిని తినాలని ఆమె సిఫార్సు చేస్తున్నారు.

## మహీంద్రా ఎక్స్‌యూవీ 7ఎక్స్ఓ ప్రీ-బుకింగ్ ప్రారంభం




మహీంద్రా & మహీంద్రా లిమిటెడ్ తన ప్రీమియం ఎస్‌యూవీ ఎక్స్‌యూవీ 7ఎక్స్ఓ కోసం ప్రీ-బుకింగ్‌ను ప్రారంభిస్తోంది. ప్రీ-బుకింగ్ 15 డిసెంబర్ 2025 మధ్యాహ్నం 12:00 నుండి ప్రారంభమవుతుంది, మరియు ప్రీ-బుకింగ్ కోసం 21,000 రూపాయల బుకింగ్ అమౌంట్ అవసరం. ప్రీ-బుకింగ్ ద్వారా కస్టమర్లు తమ ఇష్టమైన డీలర్‌షిప్, ఇంధన రకం (పెట్రోల్ లేదా డీజిల్) మరియు ట్రాన్స్‌మిషన్ (మాన్యువల్ లేదా ఆటోమేటిక్) ను ఎంచుకునే అవకాశాన్ని పొందుతారు. ఎక్స్‌యూవీ 7ఎక్స్ఓ ప్రీ-బుకింగ్ దేశంలోని అన్ని మహీంద్రా డీలర్‌షిప్‌లలో మరియు ఆన్‌లైన్ ఛానెల్స్ ద్వారా అందుబాటులో ఉంటుంది. ఈ ఎస్‌యూవీ ప్రత్యేకంగా అధునాతన సాంకేతికత, ఫ్యామిలీ-ఫ్రెండ్లీ డిజైన్ మరియు ప్రీమియం ఫీచర్స్ కలిగి, ఎస్‌యూవీ విభాగంలో కొత్త ప్రమాణికతను సృష్టించడానికి రూపొందించబడింది. మహీంద్రా గ్రూప్ 1945 లో స్థాపించబడింది మరియు [illegible]

## వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ క్రిస్మస్ ప్రత్యేక కార్యక్రమాలు




వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ 2025 చివరలో కార్టూన్ నెట్‌వర్క్, పోగో, డిస్కవరీ కిడ్స్ చానెల్స్‌లో కొత్త షోలు, ఎపిసోడ్‌లు మరియు సంవత్సరాంత ప్రత్యేక కార్యక్రమాలతో సందడి చేయనుంది. క్రిస్మస్ సీజన్‌ను పిల్లలు మరియు కుటుంబాలు ఆనందంగా గడపడానికి ఈ కార్యక్రమాలు రంగు, హాస్యం మరియు సరదా తో నిండినవి. కార్టూన్ నెట్‌వర్క్‌లో డిసెంబరు 15 నుండి ప్రారంభమయ్యే ఒక కొత్త స్టోరీ లో ఒక నాన్ అనే ఆకస్మిక భూల్ మనిషి ప్రతి రోజూ కొత్త అడ్వెంచర్లలో పాల్గొంటాడు. అతనితో నిబాల్ నామ్, ఒక నెల్లె, సైడర్ వంటి పాత్రలు కలసి చిన్నచిన్న క్షణాలను హాస్యప్రదంగా మార్చి, పిల్లల కోసం సరదా పండగను అందిస్తాయి. పోగోలో డిసెంబరు 15 నుండి ఓమ్ నెం.1 ప్రారంభమవుతుంది. పంజాబీ, తమిళ్, తెలుగు, మలయాళం, కన్నడ భాషల్లో ప్రసారం కానున్న ఈ షోలో ఓమ్ అనే పెద్దమనసు గల, అతి గుడ్‌వెర్ చిన్న మనిషి పండుగాకాలంలో వివిధ కాంప్లికేషన్లను ఎదుర్కొంటాడు. స్కూల్, కొత్త పనులు, అడవి-డెన్లర్ అడ్వెంచర్లలో అతని అప్రతిద్ద తప్పులు సరదా, ఉల్లాసం సృష్టిస్తాయి. డిస్కవరీ కిడ్స్‌లో టిటూ: శరారత్ కా గ్రాండ్ కౌంట్‌డౌన్ డిసెంబరు 25 నుండి 31 వరకు ప్రసారం అవుతుంది. ఫన్నీ ప్రాంక్స్, చురకపాటు కథలు, హాస్యభరిత ప్రయత్నాలతో పిల్లలకు పండుగ సీజన్‌లో మస్తి, ఉల్లాసం కల్పిస్తుంది. కార్టూన్ నెట్‌వర్క్ మరియు పోగోలో టీవీ ఛానెల్స్ గో, ప్రత్యేక టెలిఫీచర్, క్రాస్‌ఓవర్లు కూడా ప్రసారం కానున్నాయి, ఇంతలో పిల్లలు మరియు కుటుంబాలకు కొత్త కథలతో, సరదా మరియు పండగ వాతావరణంతో ఆనందించగలుగుతారు.

## ఎంజి సెలెక్ట్ మూడు ఘనత మైలురాళ్లు సాధించినది




జేఎస్‌డబ్ల్యు ఎంజి మోటార్ ఇండియా వారి లగ్జరీ రిటైల్ ఛానెల్ ఎంజి సెలెక్ట్ విస్తరణతో 15వ ఎక్స్పీరియన్స్ సెంటర్‌ను జైపూర్‌లో ప్రారంభించింది.

భారతదేశంలో 14 ప్రధాన నగరాల్లో 15 ఎక్స్పీరియన్స్ సెంటర్స్ ఏర్పాటు చేసి, లగ్జరీ కారు కొనుగోలు చేయనుందలకు ప్రత్యేకమైన, అద్భుతమైన రిటైల్ అనుభవాన్ని అందించడానికి బ్రాండ్ నిబద్ధతను చూపుతోంది.

ఎంజి సెలెక్ట్ అనేది కంపెనీ ఫ్లాగ్‌షిప్ మోడల్స్ ఎంజి ఎం9 - (ప్రెసిడెన్షియల్ లిమోజిన్ మరియు ఎంజి సైబర్‌స్టర్ - భారతంలో అత్యధిక విక్రయమయ్యే స్పోర్ట్స్ కారు కోసం ప్రత్యేక ప్రదర్శన కేంద్రాలుగా రూపొందించబడింది. ఇక్కడ కస్టమర్‌లతో సమగ్ర, గ్యారీ-స్టైల్ అనుభవాన్ని అందించడం లక్ష్యం. ప్రారంభం నుండి ఎంజి సెలెక్ట్ 1,000 యూనిట్ల అమ్మకాల మైలురాయిని దాటింది, ఇది జేఎస్‌డబ్ల్యు ఎంజి మోటార్ ఇండియా ను భారతలో లగ్జరీ ఈవీ మార్కెట్‌లో రెండవ స్థానంలో నిలిపింది. 2025లో కంపెనీ 32% సంవత్సరానికి-వారీ వృద్ధిని సాధించడం వరిగణనీయమైన సూచిస్తుంది. సైబర్‌స్టర్ 0-100 కిమీ/గం వేగాన్ని కేవలం 3.2 సెకన్లలో చేరుతుంది, ₹74.99 లక్షల ధరతో అందుబాటులో ఉంది. ఎం9 ధర ₹69.90 లక్షలుగా ఉంది. ఎంజి సెలెక్ట్ ప్రత్యేకత, లగ్జరీ మరియు నెక్స్ట్-జెనరేషన్ టెక్నాలజీ కలిపిన నెట్‌వర్క్ ద్వారా భారతదేశంలో లగ్జరీ ఎలక్ట్రిక్ కార్లకు పెరుగుతున్న ఆకాంక్షను ప్రతిఫలిస్తోంది. బ్రాండ్ యొక్క లక్ష్య కస్టమర్లకు ప్రతి టచ్‌పాయింట్‌లో సాగిస్తున అనుభవాన్ని అందిస్తూ, భారతదేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ యొక్క భవిష్యత్ దిశగా యాన్ని రూపకల్పన చేయడం.

## టెక్ మహీంద్రా గ్లోబల్ చెస్ లీగ్ ప్రారంభం



ముంబైలోని రాయల్ ఒపేరా హౌస్‌లో టెక్ మహీంద్రా, ఫిడే భాగస్వామ్యంతో గ్లోబల్ చెస్ లీగ్ మూడవ సీజన్ అట్టహాసంగా ప్రారంభమైంది. డిసెంబర్ 14 నుంచి 34 మ్యాచ్‌లలో ఆరు జట్లు గ్రాండ్ ప్రైజ్ కోసం పోటీ పడతాయి. ఈ సీజన్‌లో అలిరెజా ఫిరోజా, ఫాబియానో కరువానా, హికారు నకమురా, హౌ యిఫాన్, విశ్వనాథన్ ఆనంద్ వంటి ప్రపంచ చెస్ తారలు పాల్గొంటారు. 10 రోజుల పాటు డబుల్ రౌండ్-రాబిన్ ఫార్మాట్‌లో జరిగే ఈ లీగ్‌లో ప్రతి మ్యాచ్ ఆరు బోర్డులపై పురుషులు, మహిళలు, యువ క్రీడాకారులు కలిసి ఆడతారు. గ్రాండ్ ఫైనల్ డిసెంబర్ 23న, అభిమానులు జియోస్టార్ నెట్‌వర్క్‌లో, టిక్కెట్లు డిస్ట్రిక్ట్ యాప్ ద్వారా చూడవచ్చు.

## అశ్విని కంటైనర్ మూవర్స్ ఐపిఒ ప్రారంభం ఘన విజయం

ACMPL
Ashwini Container Movers Pvt. Ltd.

నవీ ముంబయి కేంద్రంగా పనిచేస్తున్న అశ్విని కంటైనర్ మూవర్స్ లిమిటెడ్ ఐపిఒ డిసెంబర్ పన్నెండున ప్రారంభమై, యాంకర్ పెట్టుబడిదారుల నుంచి ఇరవై కోట్ల పదకొండు లక్షల రూపాయలు విజయవంతంగా సమీకరించింది. ప్రతిష్ఠాత్మక పెట్టుబడి సంస్థలు ఈ యాంకర్ బుక్‌లో పాల్గొనగా, ఒక్కో షేరు ధర నూర నలభై రెండు రూపాయలుగా నిర్ణయించారు. ఈ ఐపిఒ ద్వారా సుమారు డెబ్బై ఒకటి కోట్ల రూపాయలు సమీకరించాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుని, అందులో ప్రధానంగా అప్పుల చెల్లింపు, వాహనాల కొనుగోలు కోసం మూలధన వ్యయం, మిగిలిన మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం వినియోగించనుంది. మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల్లో ప్రధాన కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ సంస్థ కంటైనర్ ట్రక్కుల ద్వారా సరుకు రవాణా సేవలు అందిస్తూ, ఆధునిక సాంకేతిక వ్యవస్థలతో తన కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహిస్తోంది. డిసెంబర్ పదహారుతో ఈ ఐపిఒ ముగియనుండగా, పెట్టుబడిదారుల నుంచి మంచి స్పందన లభిస్తుందని సంస్థ ఆశాభావం వ్యక్తం చేసింది.

## మహీంద్రా కొత్త మినీ కంపాక్టర్ రోడ్డు నిర్మాణం



మహీంద్రా కన్స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ బిజినెస్ కొత్త మినీ కంపాక్టర్ 'కంపాక్స్' ను రోడ్డు నిర్మాణ పరిశ్రమ కోసం ప్రదర్శించింది. ఈ మిషన్‌లో 2.0లీటర్, 3-సిలిండర్ ఇంజిన్ ద్వారా 25 హార్స్‌పవర్ మరియు 125 ఎన్ఎమ్ టార్క్ ఇవ్వబడుతూ, అత్యుత్తమ ఇంధన సామర్థ్యం, డ్యుయల్ ఫ్రీక్వెన్సీ వైబ్రేషన్ మోడ్ లు (55/65హెర్ట్జ్) కలిగి ఉంది. 720 మిమీ డ్రమ్ మరియు ఒకే ముక్క దొలనం షాఫ్ట్ దీర్ఘకాలిక పనితీరు, రోప్స్-సర్టిఫైడ్ కెనోపీ, ఎర్గోనామిక్ కంట్రోల్‌లు, లాక్ చేయగల కంపార్ట్‌మెంట్ కాంపోనెంట్లు, సమర్థవంతమైన హైడ్రాలిక్స్ మరియు సులభమైన నిర్వహణ ద్వారా ఆపరేటర్ సౌకర్యాన్ని పెంపొందిస్తుంది. మహీంద్రా ఈ రేంజ్‌ను "భారతదేశంలో తయారైంది, ప్రపంచం కోసం తయారు చేయబడింద" భావనతో రూపొందించింది, భారతీయ రోడ్డు నిర్మాణ అవసరాలకు అనుగుణంగా తయారుచేసిన ఈ మిషన్లు దీర్ఘకాలిక స్థిరత్వం, నాణ్యత, సౌకర్యం మరియు పనితీరు కల్పిస్తాయి. ఎంపిక యంత్రాలపై 136o టచ్‌పాయింట్లు, 51o 3%o% డీలర్‌షిప్స్, 16 సాథీ సర్వీస్ సెంటర్లు, 19 సాథీ సేల్స్ అవుట్‌లెట్లు మరియు 50o స్పేర్ పార్ట్ అవుట్‌లెట్లు వంటి విస్తృత సేవా మద్దతు అందిస్తుంది. ఈ మిషన్లు భారతీయ అవసరాలకు అనుగుణంగా చకన్, పూణేలోని గ్రీన్ ఫీల్డ్ ప్లాంట్‌లో తయారవుతాయి, ఇప్పటికే 16,000 కంటే ఎక్కువ యంత్రాలు దేశవ్యాప్తంగా విక్రయించబడ్డాయి. మహీంద్రా రోడ్మాస్టర్ మోటార్ గ్రేడర్ మరియు ఎర్త్‌మాస్టర్ బ్యాక్‌హో లోడర్ వంటి యంత్రాలతో రోడ్డు నిర్మాణం, ఉత్పాదకత, వినియోగదారుల లాభాలు పెంపొందించడం లక్ష్యంగా పనిచేస్తుంది, అంతర్జాతీయ మార్కెట్లకు కూడా ఎక్స్‌పోర్ట్ చేస్తోంది.

## మెర్సిడెస్-బెంజ్ ఇండియాలో ధరల సవరణ 2026

మెర్సిడెస్-బెంజ్ ఇండియా 2026 జనవరి 1 నుండి తన అన్ని మోడల్‌లలో గరిష్ఠంగా 2% వరకు ధరల సవరణను ప్రకటించింది. ఈ నిర్ణయం ప్రధానంగా యూరో-ఇన్ఆర్ మారకరేటు 100 కంటే పైగా ఉండటం, ఇంధన, వస్తు ధరల పెరుగుదల, లాజిస్టిక్స్ ఖర్చుల మరియు ద్రవ్యోల్బణం వంటి ఆర్థిక ఒత్తిళ్ల కారణంగా తీసుకోబడింది. కంపెనీ చాలా ఖర్చులను మినిహ్రి, కేవలం కొన్ని అదనపు వ్యయాలను మార్కెట్‌కు మాత్రమే మపిస్తోంది. స్థానిక అసెంబ్లీలో ఉపయోగించే భాగాలు మరియు సీబీయూ (పూర్తిగా తయారైన వాహనాలు) దిగుమతులపై ఫారెక్స్ ఒత్తిడి ప్రభావం చూపింది. మెర్సిడెస్-బెంజ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (ఎంబిఎఫ్ఎస్) వినియోగదారులకు ఈఎంఐ ప్రభావాన్ని తగ్గించే ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీలను అందిస్తుంది, తద్వారా మొత్తం యాజమాన్య వ్యయం నిలకడగా ఉంటుంది. ఈ ధరల సవరణతో కంపెనీ స్థిరమైన వ్యాపార నిర్వహణను కొనసాగించడానికి, అధిక ఖర్చులను సమర్థవంతంగా ఎదుర్కొంటుంది.

## హైదరాబాద్‌లో కళ్యాణ్ జువెలర్స్ కొత్త షోరూమ్ ప్రారంభం



హైదరాబాద్, బేగంపేట్ ప్రధాన రోడ్, పంజాగుట్టలో కళ్యాణ్ జువెలర్స్ కొత్త షోరూమ్‌ను ఫిల్మ్ స్టార్లు నాగార్జున మరియు శ్రీలీల ప్రారంభించారు. ఈ షోరూమ్ వినియోగదారులకు ప్రపంచ-స్థాయి వాతావరణం మరియు అత్యాధునిక సేవలతో విశాల్య షాపింగ్ అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది. షోరూమ్‌లో ముహూరత్ (వివాహ జ్యువెలరీ), ముద్ర (హ్యాండ్‌క్రాఫ్టెడ్ యాంటిక్ జ్యువెలరీ), నిమాహ్ (టెంపుల్ జ్యువెలరీ) వంటి ప్రత్యేక హౌస్ బ్రాండ్స్, అలాగే ఇతర విభిన్న డిజైన్ కలెక్షన్ లభిస్తుంది. ప్రారంభోత్సవ సందర్భంగా వినియోగదారులకు ఫ్లేట్ గోల్డ్ ప్రీమియం %o% స్టడ్ జ్యువెలరీ, టెంపుల్ %o% యాంటిక్ జ్యువెలరీపై ప్రత్యేక స్టోర్‌లో డిస్కౌంట్ ఆఫర్లు ప్రకటించబడ్డాయి. అన్ని ఆభరణాలు బిఐఎస్ హాల్‌మార్క్‌తో వస్తాయి మరియు 4-లెవల్ అస్యూరెన్స్ సర్టిఫికేట్ ద్వారా స్వచ్ఛత జీవితకాలం నిర్వహణ, పూర్తి ప్రోడక్ట్ సమాచారం, ట్రాన్స్‌పరెంట్ ఎక్స్‌చేంజ్ మరియు బైబ్యాక్ పాలసీలను కలిగి ఉంటాయి. కళ్యాణ్ జువెలర్స్ ఈ షోరూమ్ ద్వారా భాగాదారులు నమ్మకాన్ని మరింత పటిష్టం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## సింగపూర్‌లో కృత్రిమ మేధస్సు అనుభవ కేంద్రం ప్రారంభం

tcs TATA CONSULTANCY SERVICES Google Cloud

టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సింగపూర్‌లో గూగుల్ క్లౌడ్ సహకారంతో అత్యాధునిక జెమిని అనుభవ కేంద్రాన్ని ప్రారంభించి, వ్యాపార రంగాల్లో కృత్రిమ మేధస్సు ఆధారిత నవోత్తేజానికి కొత్త ఊపునిచ్చింది. ఈ కేంద్రం ద్వారా బ్యాంకింగ్, రిటైల్, తయారీ, రవాణా, ఆరోగ్య రంగాల సంస్థలు సంయుక్తంగా ఆలోచనలు రూపొందించి, వేగంగా నమూనాలు అభివృద్ధి చేసి, విస్తృత స్థాయిలో అమలు చేసే అవకాశం పొందుతాయి. టాటా సంస్థ ఇంజనీరింగ్ నైపుణ్యం మరియు గూగుల్ ఆధునిక మేధస్సు సాంకేతికత కలయికతో భద్రత, నియంత్రణ అనుసరణ, వినియోగదారుల అనుభవం మెరుగుపడేలా పరిష్కారాలు రూపొందించనున్నారు. సింగపూర్‌ను ఆసియా పసిఫిక్ ప్రాంతంలో సాంకేతిక నవోత్తేజ కేంద్రంగా మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ అనుభవ కేంద్రం పనిచేస్తుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## ఎల్అండ్‌టి ఎక్స్‌కాన్ 2025 లో స్మార్ట్ సాంకేతికత ప్రదర్శన



ముంబైలోని ఎల్&టి నిర్మాణం మరియు మైనింగ్ యంత్రాలు వ్యాపారం ఎక్స్‌కాన్ 2025 లో స్మార్ట్ నిర్మాణం, రిమోట్ ఆపరేషన్స్ మరియు సుస్థిర ఇన్ఫ్రాస్ట్రక్చర్ సొల్యూషన్లతో తన సాంకేతిక అభివృద్ధిని ప్రదర్శించింది. బెంగళూరులోని స్టాల్ ఓడి17 లో, జపాన్‌లో 7,000 కిమీ దూరంలో ఉన్న కొమాట్సు హైడ్రాలిక్ ఎక్స్కవేటర్‌ను భద్రంగా రిమోట్ ఆపరేట్ చేసే ప్రత్యేక డెమో ప్రేక్షకులను ఆకర్షించింది. ఎర్త్‌బ్రెయిన్ సిస్టమ్ ద్వారా డ్రోన్స్, ఐఓటీ సెన్సర్లు, 3డి డిజిటల్ మోడల్స్, రియల్‌టైమ్ ఫీడ్‌బ్యాక్ కలిగిన డిజిటల్ వాతావరణంలో యంత్రాలు, ఆపరేటర్లు మరియు వర్క్‌సైట్స్ సమన్వయం చేయబడ్డాయి. కంపెనీ కొమాట్సు పిసి225, పిసి390, పిసి350, పిసి500 వంటి కొత్త మరియు హెచ్‌డి365 హైబ్రిడ్ ఎక్స్కవేటర్లను, అలాగే టిఆర్‌బి60 (బైండర్, ఎల్‌ఈటి క్రషర్, సివిఎ-వి కాంపాక్ట్ వెయిల్ లోడర్లు, స్కిడ్ స్టీర్ లోడర్లు మరియు కంపనం కాంపాక్టర్లు వంటి స్థానికంగా తయారైన పరికరాలను ప్రదర్శించింది. సుస్థిరత కోసం క్లీన్ ఇంజిన్లు, హైబ్రిడ్ సిస్టమ్‌లు, అప్లిమెజ్ హైడ్రాలిక్స్ మరియు దీర్ఘకాలిక భాగాల జీవితం కేంద్రంగా ఉంచబడింది. ఎల్&టి తన బలమైన ఆఫ్టర్-సేల్స్ వ్యవస్థ, ఐఎస్ఓ-సర్టిఫైడ్ రిపేర్ సెంటర్లు, కాంపోనెంట్ సెంటర్లలో ఆపరేటర్ ట్రైనింగ్ మరియు కోమ్‌ట్రాక్స్ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ప్రాజెక్ట్ వేగం, భద్రత మరియు విశ్వసనీయతను పెంపొందించడానికి ప్రతిజ్ఞ వ్యక్తం చేసింది.

# దేశానికి త్వరలో కొత్త ప్రధాని

● మరాఠీ వ్యక్తే పీఎం అయ్యే అవకాశం ● ఎప్స్టీన్ ఫైళ్ల విడుదలతో అది ముడిపడి ఉంది
● సంచలన వ్యాఖ్యలు చేసిన మహారాష్ట్ర మాజీ సీఎం, పృథ్వీరాజ్ చవాన్



న్యూఢిల్లీ : మహారాష్ట్ర మాజీ సీఎం, కాంగ్రెస్ సీనియర్ నేత పృథ్వీరాజ్ చవాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశంలో త్వరలో పెద్ద రాజకీయ ప్రకంపనలు చోటుచేసుకుని, కేంద్రంలో నాయకత్వ మార్పు జరుగుతుందని వ్యాఖ్యానించారు. ఒక మరాఠీ వ్యక్తి దేశానికి ప్రధానమంత్రి అవుతారని జోస్యం చెప్పారు. పింప్రి చించ్వాడ్లో సామాజిక కార్యకర్త మానవ్ కాంబ్లే రాసిన జన గణ మన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో చవాన్ ఈ వ్యాఖ్యలు చేశారు. తన ఈ వాదనకు అమెరికాలో (యూఎస్) ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఎప్ స్టీన్ ఫైల్స్ విడుదలతో సంబంధం ఉందన్నారు పృథ్వీరాజ్ చవాన్. ఈ ఫైల్స్ విడుదల భారత్లో కూడా రాజకీయ గందరగోళానికి దారితీయవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న సంఘటనలు భారత రాజకీయాలపై కూడా బలమైన ప్రభావం చూపే అవకాశం ఉందని అన్నారు."అమెరికన్ కాంగ్రెస్ నవంబర్ 19న ఒక చట్టాన్ని ఆమోదించింది. డిసెంబర్ 19న స్టింగ్ ఆపరేషన్లో పట్టుబడిన ప్రముఖుల పేర్లను ప్రకటించవచ్చు. అమెరికాలోని ఓ ఇంట్లో ఇజ్రాయెల్ గూఢచారి ఏజెంట్ రహస్య కెమెరాలను ఉపయోగించి సేకరించిన ఒక రహస్య వీడియో రికార్డింగ్లో చాలా మంది రాజకీయ నాయకుల ఫొటోలు, వీడియోలు ఉన్నాయి. ఈ పేర్లలో కొన్ని ఇప్పటికే సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చాయి. అయితే ఈ జాబితాలో ఎవరి పేర్లు ఉంటాయనే దాని గురించి నా వద్ద వివరణాత్మక సమాచారం లేదు. ఈ పరిణామాల పర్యావసానాలు అమెరికాకే పరిమితం కాకుండా, భారత్ సహా అనేక దేశాలలో కనిపించే అవకాశం ఉంది." అని మాజీ ముఖ్యమంత్రి,పృథ్వీరాజ్ చవాన్ అన్నారు.

**'దేశానికి కొత్త ప్రధాని రావొచ్చు'** : అమెరికాలో డిసెంబర్ 19న వివాదాస్పద జెఫ్రీ ఎప్ స్టీన్ ఫైళ్లు విడుదల కానున్న నేపథ్యంలో దేశానికి త్వరలోనే కొత్త ప్రధాని రావచ్చొని పృథ్వీరాజ్ చవాన్ అభిప్రాయపడ్డారు. ఆ ప్రధానికి మహారాష్ట్రకు చెందిన వ్యక్తి కావొచ్చని జోస్యం చెప్పారు. ఒక నెలలోపు మరాఠీ వ్యక్తి దేశానికి ప్రధాని కావచ్చని ఇటీవలే సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అనంతరం తాజాగా జరిగిన ఓ కార్యక్రమంలో ఇదే తరహా వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

**పుస్తకావిష్కరణ కార్యక్రమంలో చవాన్** : "ప్రపంచ స్థాయిలో చాలా పరిణామాలు జరుగుతున్నాయి. నేను ఆ పోస్ట్ చేసినప్పుడు, దాని అర్థం ఏమిటో వివరించమని చాలా మంది నన్ను అడిగారు. నా ప్రకటన ఒక ఊహాజనిత రాజకీయ అవకాశాన్ని ఆధారంగా చేసుకుని చేసినది. మహారాష్ట్రకు చెందిన వ్యక్తి ప్రధాని అయితే, ప్రస్తుత పీఎం పదవి నుంచి వైదొలగాల్సి ఉంటుంది. నేను కేవలం మార్పు వచ్చే అవకాశం గురించి మాత్రమే చెప్పాను.

నా వ్యాఖ్యలు డిసెంబర్ 19వ తేదీకి సంబంధించినవి. ఆ రోజున అమెరికా కాంగ్రెస్ ఎప్ స్టీన్ ఫైళ్లను విడుదల చేస్తుంది. దీంతో విస్తృత ప్రపంచ పరిణామాలు ఉండవచ్చు. ఈ ఫైళ్లలో పలువురు పెద్ద నాయకులకు సంబంధించిన స్టింగ్ ఆపరేషన్ మెటీరియల్ ఉందని చెబుతున్నారు. ఫొటోల రూపంలో కొంత డేటా ఇప్పటికే విడుదల అయింది. ఆ డేటాలో అధ్యక్షులు, ప్రధానమంత్రులు వంటి పెద్ద ప్రపంచ నాయకులు ఉన్నారు. ఈ డేటా విడుదల మన దేశ రాజకీయాలను కూడా ప్రభావితం చేయవచ్చు."

**పృథ్వీరాజ్ చవాన్, మహారాష్ట్ర మాజీ సీఎం** : మరాఠీ వ్యక్తి ప్రధాని అవుతారనే తన వాదన గురించి కూడా పృథ్వీరాజ్ చవాన్ వెల్లడించారు. కొత్త ప్రధానిని నియమించాల్సి వస్తే, అది కేవలం బీజేపీకి చెందిన వ్యక్తే ఉంటాడని చెప్పడం కేవలం ఒక రాజకీయ విశ్లేషణ మాత్రమేనని అభిప్రాయపడ్డారు. బీజేపీ కొత్త పీఎం ఫేస్ కోసం ఎదురుచూస్తే, తనకు మహారాష్ట్ర నుంచే ప్రత్యామ్నాయాలు కనిపిస్తున్నాయని అన్నారు.

**జెఫ్రీ ఎప్ స్టీన్ ఫైల్స్ విడుదల** : జెఫ్రీ ఎప్ స్టీన్ ఒక ప్రముఖ అమెరికన్ ఆర్థికవేత్త. మైనర్లతో లైంగిక కార్యకలాపాల కేసులో శిక్ష పడిన ఆయన జైలులో 2019లో మరణించాడు. ఈ క్రమంలో ఆయనకు సంబంధించిన ఫైళ్లను బహిర్గతం చేయనున్నారు. అయితే అదే రోజున భారత్లో రాజకీయ ప్రకంపనలు రావొచ్చని కాంగ్రెస్ సీనియర్ నేత పృథ్వీరాజ్ చవాన్ వ్యాఖ్యానించడం గమనార్హం.

# మోదీ, అమిత్ షా కలిసే ఓట్ చోరీ

● సత్యమే అన్నింటి కంటే ముఖ్యం ● రామ్లీలా మైదానంలో కాంగ్రెస్ మహాధర్నా
● ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, రాహుల్ గాంధీ హాజరు



న్యూఢిల్లీ : నరేంద్ర మోదీ, అమిత్ షా ఓట్ చోరీకి పాల్పడుతున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆ విషయం అందరికీ తెలుసని అన్నారు. ఎన్నికల సంఘం బీజేపీ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తోందని ఆరోపించారు. ఈ మేరకు ఓట్ చోర్-గద్దీ ఛోడ్ పేరు దిల్లీలోని రామ్లీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన మహా ధర్నాలో పాల్గొన్న రాహుల్ గాంధీ, ఆదివారం పలు వ్యాఖ్యలు చేశారు."మోదీ, అమిత్ షా ఓట్ చోరీకి పాల్పడుతున్నారని దేశంలోని ప్రతి ఒక్కరికీ తెలుసు. హరియాణా ఎన్నికల్లో ఓట్ చోరీ జరిగింది. యూపీకి చెందిన బీజేపీ నేతకు హరియాణాలోనూ ఓటు ఉంది. ఓటరు జాబితాలోని అక్రమాలపై ఈసీని ప్రశ్నిస్తే జవాబు లేదు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి బీజేపీ కోసం పనిచేస్తున్నారు" అని రాహుల్ ఆరోపించారు."విశ్వం సత్యాన్ని కాదు శక్తిని చూస్తుంది. ఎవరి దగ్గర శక్తి ఉంటే వారినే గుర్తిస్తుంది. ఇది మోహన్ భాగవత్ ఆలోచన. ఆర్.ఎస్.ఎస్. సిద్ధాంతం. మా సిద్ధాంతం, హిందుస్థాన్ సిద్ధాంతం, హిందూధర్మం సిద్ధాంతం, ప్రపంచంలోని అన్నిధర్మాల సిద్ధాంతాలు సత్యమే అన్నింటి కంటే ముఖ్యమని చెబుతాయి. కానీ సత్యానికి అర్థమే లేదని, అధికారమే అన్నింటి కంటే ముఖ్యమని మోహన్ భాగవత్ అంటున్నారు"

**రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేత** : ఓటు చోరీ కేవలం ఓటు చోరీనే కాదు రాజ్యాంగం ఆక్రమణ అంటూ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ కార్యకర్తల డీఎన్ఏలో సత్యం ఉందని, భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. తన పార్టీ సత్యం వైపు నిలబడుతుందని అన్నారు. నరేంద్ర మోదీ- ఆర్ఎస్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని చెప్పారు. వారి వద్ద 'అధికారం' ఉందని, అందుకే వారు 'ఓట్ల దొంగతనానికి' పాల్పడుతున్నారని ఆరోపించారు.ఎన్నికల సమయంలో బీజేపీ రూ. 10,000 బదిలీ చేసిందని, అయితే ఎన్నికల సంఘం వారిపై ఎలాంటి చర్య తీసుకోలేదని గాంధీ ఆరోపించారు. సత్యానికి, అసత్యానికి మధ్య జరుగుతున్న ఈ పోరాటంలో, ఎన్నికల సంఘం బీజేపీ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తోందని ఆరోపణలు చేశారు. మోదీ ఎన్నికల సంఘానికి రక్షణ కల్పించడానికి ఒక కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. తాము ఆ చట్టాన్ని మార్చి ఎన్నికల కమిషనర్లపై చర్య తీసుకుంటామని తెలిపారు.

**దేశాన్ని కాపాడగలిగేది కాంగ్రెస్ మాత్రమే: ఖర్గే** : మరోవైపు, ఓటు హక్కును, రాజ్యాంగాన్ని కాపాడటానికి 'ఓట్ల దొంగతనానికి' పాల్పడుతున్న బీజేపీని అధికారం నుంచి తొలగించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విరుచుకుపడ్డారు. ఓట్ చోర్-గద్దీ ఛోడ్ ర్యాలీలో పాల్గొన్న ఆయన, దేశాన్ని కాపాడగలిగేది కేవలం కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. అందుకే కాంగ్రెస్ సిద్ధాంతాన్ని ఐక్యంగా బలోపేతం చేయడం ప్రతి భారతీయుడి కర్తవ్యం అని అన్నారు."రాహుల్గాంధీ ఈ దేశం కోసం చేస్తున్న పోరాటాన్ని బలపర్చాల్సిన బాధ్యత మనపై ఉంది. ఆయనకు మద్దతు ఇవ్వకుంటే మీకు నష్టం, దేశానికి నష్టం. ఈ దేశాన్ని కాపాడాలంటే, రాజ్యాంగాన్ని రక్షించాలంటే మీకోసం మీరు పనిచేయాలి. మన సమస్యలపై రాహుల్, సోనియా, ప్రియాంక పోరాటం చేస్తున్నారు. మనమంతా ఏకమై వారి పోరాటాన్ని బలపర్చాలి. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లాలి."

**మల్లికార్జున ఖర్గే** : ఆర్ఎస్ఎస్ సిద్ధాంతం దేశాన్ని నాశనం చేయడమేనని ఆరోపించారు. బీజేపీ వాళ్లు ద్రోహులు, నాటకాలు ఆడేవారని విమర్శించారు. అందుకే వారిని అధికారం నుంచి తొలగించాలని పిలుపినిచ్చారు. 140 కోట్ల మంది ప్రజలను కాపాడటం ముఖ్యమని తాను భావిస్తున్నట్లు తెలిపారు. అందుకే తన కొడుకు బెంగళూరులో ఆపరేషన్ చేయించుకుంటున్నా తాను వెళ్లకుండా ఈ ర్యాలీకి హాజరయ్యానని కాంగ్రెస్ అధ్యక్షుడు తెలిపారు.

# ప్రపంచం ముందు పాక్ ప్రధాని నవ్వుల పాలు



న్యూఢిల్లీ : పాకిస్థాన్ ప్రధాన మంత్రి షాబాజ్ షరీఫ్ తుర్క్మెనిస్థాన్లో ఘోర అవమానాన్ని ఎదుర్కొన్నారు. తుర్క్మెనిస్థాన్లో ఆయన పుతిన్ను కలవడానికి 40 నిమిషాల పాటు ఎదురు చూడాలని చెప్పారు. కానీ ఆయన అధికారుల మాటలు వినకుండా పుతిన్ - ఎర్డోగన్ సమావేశం జరుగుతున్న గదిలోకి బలవంతంగా ప్రవేశించారు. ఈ సంఘటన తర్వాత పాక్ ప్రధాని షాబాజ్ షరీఫ్ను సోషల్ మీడియాలో నెటిజన్లు ఒక రేంజ్లో ట్రోల్ చేశారు. నిజానికి గతంలో కూడా షాబాజ్పై ఇలాంటి ట్రోల్స్ అనేకం వచ్చాయి.

**1. పుతిన్తో షేక్హాండ్కోసం ఉరుకులు..**
సెప్టెంబరులో జరిగిన SCO శిఖరాగ్ర సమావేశంలో రష్యా అధ్యక్షుడు పుతిన్కు షేక్హాండ్ కోసం షాబాజ్ షరీఫ్ వైపు వేగంగా కదులుతూ కనిపించాడు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్గా మారింది. దీనిపై సోషల్ మీడియాలో అనేక మీమ్స్ వచ్చాయి.

**2. హెడ్సెట్తో ఆగమాగం..** : సెప్టెంబర్లో పుతిన్తో జరిగిన సమావేశంలో షాబాజ్ షరీఫ్ ధరించిన హెడ్సెట్ పదేపదే చెవుల్లోంచి జారిపోయింది. దాన్ని సరిచేయడానికి ఆయన చేసిన ప్రయత్నాలు కెమెరాలో రికార్డ్ అయ్యి వైరల్ అయ్యాయి.

**3. ట్రంప్ ప్రసన్నం కోసం తిప్పలు..** : అక్టోబర్లో ఈజిప్టులో జరిగిన శాంతి సదస్సులో షాబాజ్ షరీఫ్ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ను శాంతికాముకుడిగా, గొప్ప అధ్యక్షుడిగా అభివర్ణిస్తూ ప్రశంసించారు. అమెరికా అధ్యక్షుడిని అతిగా పొగిడినందుకు ఆయనపై సోషల్ మీడియా వేదికగా అనేక విమర్శలు వెల్లువెత్తాయి.

**4. పట్టించుకోని జి జిన్పింగ్..** : సెప్టెంబరులో జరిగిన SCO శిఖరాగ్ర సమావేశానికి సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యింది. ఈ వీడియోలో చైనా అధ్యక్షుడు జి జిన్పింగ్ కావాలనే షాబాజ్ షరీఫ్తో మాట్లాడకుండా తప్పించుకున్నట్లు ఉంది.

**5. VPN వాడి దొరికిపోయాడు..** : పాకిస్థాన్లో X ని నిషేధించినప్పటికీ షాబాజ్ ట్రంప్కు అభినందనలు తెలుపుతూ ఒక పోస్ట్ చేశారు. VPN ద్వారా షాబాజ్ షరీఫ్ Xని ఉపయోగించారని ఆయనపై ఆ టైంలో ఆరోపణలు వచ్చాయి. అలాగే ఆ టైంలో ఆయనపై దీనికి సంబంధించి సోషల్ మీడియాలో ట్రోలింగ్, మీమ్స్ కూడా వైరల్ అయ్యాయి. జాతీయ భద్రత, చట్టాన్ని పాటించకపోవడం వంటి కారణాలతో పాకిస్థాన్ ఫిబ్రవరి 2024లో Xని నిషేధించింది.

**6. ప్రధాని మోడీని కాపీ కొట్టారనే విమర్శలు..** : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మే 13న పంజాబ్లోని అడంపూర్ వైమానిక స్థావరాన్ని సందర్శించారు. ఇది జరిగిన ఒక రోజు తర్వాత పాక్ ప్రధాని షాబాజ్ షరీఫ్, ఆ దేశ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్తో కలిసి పస్రూర్, సియాల్కోట్ వైమానిక స్థావరాలను సందర్శించారు. ఇది ట్రోలింగ్కు దారితీసింది. షాబాజ్, భారత ప్రధాని మోడీని కాపీ కొడుతూ అనేక మంది పాక్ ప్రధాని సోషల్ మీడియా వేదికగా ట్రోల్ చేశారు.

# అమెరికాలో కాల్పుల కలకలం

● అమెరికాలోని బ్రౌన్ వర్సిటీ వద్ద ఘటన ● ఇద్దరు మృతి - 8మందికి తీవ్రగాయాలు



వాషింగ్టన్ : అమెరికాలో కాల్పుల కలకలం సృష్టించాయి. బ్రౌన్ విశ్వవిద్యాలయం రోడ్ ఐలాండ్లోని క్యాంపస్లో పరీక్ష జరుగుతుండగా దుండగుడు కాల్పులకు పాల్పడ్డాడు. ఈ ఘటనల్లో ఇద్దరు మృతి చెందారు. మరో 8 మంది గాయపడ్డారు. దుండగుడి కోసం వెతుకుతున్నట్లు మేయర్ వెల్లడించారు. ఫోన్లను సైలెంట్గా ఉంచుకోవాలని, డోర్లను లాక్ చేసుకోవాలని విద్యార్థులకు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.'బారస్ అండ్ హోలీ ఇంజినీరింగ్ భవనంలో జరిగిన కాల్పుల్లో ఇద్దరు మరణించినట్లు నిర్ధరించడం మాకు తీవ్ర విచారకరం. ఇంకా ఎనిమిది మంది తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి పరిస్థితి ప్రస్తుతం స్థిరంగా ఉంది. ప్రాంతంలో షెల్టర్-ఇన్-ప్లేస్ ఆదేశాలు కొనసాగుతున్నాయి. ఈ సమయంలో కాల్పులకు పాల్పడిన వారు ఇంకా పరారీలో ఉన్నారు. పోలీసు బలగాలు ఆ ప్రాంతంలో గాలింపు చేపడుతున్నాయి ' అని హెచ్చరికలో పేర్కొన్నారు.కాల్పుల సమయంలో బారస్ అండ్ హోలీ ఇంజినీరింగ్ భవనంలో ఉన్నవారు, అనంతరం అక్కడి నుంచి బయటకు వచ్చిన విద్యార్థులు లేదా యూనివర్సిటీ సభ్యులు పోలీసులను సంప్రదించాలని అధికారులు కోరారు. ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోంది. ఇప్పటివరకు ఎవరినీ అరెస్టు చేయలేదని అధికారులు తెలిపారు. అయితే కాల్పులు జరిగిన వ్యక్తి నల్లటి దుస్తులు ధరించాడని పోలీసులు తెలిపారు. నిందితుడు బ్రౌన్ యూనివర్సిటీ భవనంలోకి ఎలా ప్రవేశించాడనే అంశంపై విచారణ కొనసాగుతోందని అన్నారు. అయితే అతడు హోప్ స్ట్రీట్ వైపు నుంచి బయటకు వెళ్లినట్లు పోలీసులు నిర్ధరించారు. బ్రౌన్ యూనివర్సిటీ అధికారులు, ప్రావిడెన్స్ నగర పాలక సంస్థ, అలాగే ఎఫ్బీఐ కలిసి నిందితుడిని పట్టుకునేందుకు చర్యలు చేపడుతున్నట్లు మేయర్ బ్రెట్ స్మైలీని తెలిపారు.సాయంత్రం నాలుగు గంటల సమయంలో షూటర్ గురించి హెచ్చరికలు వచ్చాయని బ్రౌన్ యూనివర్సిటీ విద్యార్థి తెలిపారు. బ్రౌన్ అధికారులు విద్యార్థులు, సిబ్బందిని తలుపులు లాక్ చేసి, ఫోన్లను నిశ్శబ్దం చేసి, దాక్కుని ఉండాలని చెప్పారు. ఆ సమయంలో షూటర్ బారస్ అండ్ హోలీ ఇంజనీరింగ్ భవనంలో ఉన్నాడని చెబుతున్నారు. అయితే ఈ ఏడాది ఇప్పటివరకు అమెరికాలో 70కి పైగా పాఠశాల కాల్పుల ఘటనలు జరిగాయి.

**స్పందించిన ట్రంప్** : అయితే ఈ కాల్పుల ఘటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. 'రోడ్ ఐలాండ్లోని బ్రౌన్ యూనివర్సిటీలో జరిగిన కాల్పుల ఘటన గురించి నాకు సమాచారం అందింది. ఎఫ్బీఐ ఘటనా స్థలంలో ఉంది. అనుమానితుడు అదుపులో ఉన్నాడు. బాధితులకు మృతుల కుటుంబాలను దేవుడు ఆశీర్వదించుగాక' అని తన సొంత సోషల్ మీడియా ట్రూత్లో పోస్ట్ చేశారు. అయితే కొద్ది సేపటికే ట్వీట్ను వెనక్కి తీసుకున్నారు. నిందితుడుని ఇంకా పట్టుకోలేదని తెలిపారు.ఇటీవల అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం సమీపంలో కాల్పులు కలకలం రేగాయి.

ఓ దుండుగుడు నేషనల్ గార్డ్పై కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఇద్దరు నేషనల్ గార్డ్లు ప్రాణాలు విడిచినట్లు వెస్ట్ వర్జీనియా గవర్నర్ పాట్రిక్ మోరిసె సోషల్ మీడియాలో ప్రకటించారు. కాల్పులు జరిగిన వెంటనే సమీపంలో ఉన్న ఇతర నేషనల్ గార్డ్ సభ్యులు అలర్ట్ అయ్యారు. వెంటనే కాల్పులు జరిగిన ప్రదేశంలోకి పరుగెత్తుకు వచ్చి, కాల్పులు జరిపిన నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

# ఢిల్లీని ఆక్రమిస్తాం..

**పాక్ ఉగ్రవాది రెచ్చగొట్టే వ్యాఖ్యలు..!**



న్యూఢిల్లీ : భారత్ను ఉద్దేశిస్తూ.. పాకిస్థాన్లోని ఉగ్రవాద సంస్థ లష్కరే తయ్యబాకు చెందిన నాయకుడు మరోసారి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడు. దిల్లీని ఆక్రమిస్తాం అని అర్థం వచ్చేలా.. ఆ నగరాన్ని పెళ్లికూతురుగా చేస్తామంటూ వ్యాఖ్యానించాడు. ఈ క్రమంలో భారత వైమానిక దళంపై కూడా నోరుపారేసుకున్నాడు. లష్కరే వ్యవస్థాపకుడు హఫీజ్ సయీద్కు అత్యంత సన్నిహితుడు అబ్దుల్ రవూఫ్.అయితే, భారత్పై దాడులకు బహిరంగంగా పిలుపునిస్తూ చేసిన వ్యాఖ్యల్లో అతడిలోని ఉగ్ర భావజాలం స్పష్టమవుతుంది. తాజాగా ప్రసంగంలో అతడు మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్లో సాయుధపోరాటం సమసిపో యిందనే వాదనలను కొట్టిపారేశాడు. ఎల్ఈటీ సహ వ్యవస్థాపకుడు అబ్దుల్ రెహమాన్ మక్కీని ఉద్దేశిస్తూ.. భారత రాజధాని (దిల్లీని ఉద్దేశిస్తూ)ని స్వాధీనం చేసుకోవడమే తమ గ్రూపు లక్ష్యమన్నాడు. ఈ సందర్భంగా దిల్లీని ఆక్రమిస్తామంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశాడు.

**ఉక్రెయిన్పై రష్యా దాడులు** : ఇక భారత సైనిక శక్తిపై కూడా రవూఫ్ నోరుపారేసుకున్నాడు. రఫేల్ యుద్ధవిమానాలు, ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థలు, డ్రోన్లు అసమర్థమైనవిగా అభివర్ణించాడు. భారత వైమానిక దళం.. పాక్ గగనతలంలోకి ప్రవేశించే ధైర్యం చేయదని వ్యాఖ్యానించాడు. ఇస్లామిక్ దేశాల్లో పాక్ వద్ద మాత్రమే అసలైన అణ్వాయుధాలు ఉన్నాయన్నాడు.

# ప్రధాని మోడీని "అంతం" చేయడమే లక్ష్యమా..?

● కాంగ్రెస్ "ఓట్ చోరీ" ర్యాలీలో వివాదాస్పద వ్యాఖ్యలు.. ● బీజేపీ నేత పూనావాలా.. సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : " ఓట్ చోరీ"పై భారీ ర్యాలీకి కాంగ్రెస్ సిద్ధమవుతోంది. అయితే, ర్యాలీ వేదిక వద్ద ప్రధాని నరేంద్రమోడీని ఉద్దేశించి పలువురు కార్యకర్తలు విద్వేష వ్యాఖ్యలు చేయడం సంచలనంగా మారింది. ప్రధాని మోడీని "అంతం చేయడమే" కాంగ్రెస్ అసలు లక్ష్యంగా ఉందని బీజేపీ ఆరోపించింది. ఢిల్లీలో ఆదివారం కాంగ్రెస్ నిర్వహించిన భారీ ర్యాలీ వేదిక వద్ద ప్రతిపక్ష పార్టీకి చెందిన కార్యకర్తలు వివాదాస్పద నినాదాలు చేసిన తర్వాత, బీజేపీ నుంచి ఈ ఆరోపణలు వచ్చాయి. "మోదీ, తేరీ కబర్ ఖుదేగీ" అనే హింసాత్మక నినాదాలు చేశారని బీజేపీ నేతలు ఆరోపించారు.ప్రధాని మోడీని ఉద్దేశిస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన నినాదాలకు సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఆయన పాలన ముగిసిపోతుందని అందులో చెప్పడం కనిపిస్తోంది. ఈ వివాదంపై బీజేపీ నేత, అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా సంచలన వ్యాఖ్యలు చేశారు. "వారి ఎజెండా స్పష్టంగా ఉంది. ఇది ఎస్ఐఆర్ ( గురించి కాదు. ఇది రాజ్యాంగంపై దాడి గురించి%ా% ఎస్ఐఆర్ పేరుతో వారు ప్రధాని మోదీని అంతమొందించాలనుకుంటున్నారా? ఇటీవల రాహుల్ గాంధీ ఈసీఐని కూడా బెదిరించారు. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రధాని మోదీని 150కి పైగా సార్లు దూషించింది" అని పూనావాలా ఎక్స్లో ఒక పోస్ట్లో పేర్కొన్నారు."వారు ఎన్నికల్లో ఓడిపోయారు, మరియు ఆ బాధ్యతను రాహుల్ గాంధీ తీసుకోవాలని వారు కోరుకోవడం లేదు. కొన్నిసార్లు వారు ఎన్నికల సంఘాన్ని బెదిరిస్తారు, అదే పనిని రాహుల్ గాంధీ చేశారు, ఇప్పుడు వారు ప్రధాని మోదీని చంపాలనుకుంటున్నామని బహిరంగంగా చెప్పారు అతను కుటుంబాన్ని రాజ్యాంగం కంటే పైస్థానంలో ఉంచాలని, ప్రజాస్వామ్య సంస్థలను అణచివేయాలని, మరియు తమ కుటుంబం దేశం కంటే గొప్పదనే ఆధిపత్య మనస్తత్వాన్ని కొనసాగించాలని కోరుకుంటున్నారు" అని పూనావాలా ఆరోపించారు.ఓట్ చోరీ, ఓటర్ల జాబితా సవరణలపై ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ SIRను కాంగ్రెస్తో సహా దాని మిత్రపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. దీనికి వ్యతిరేకంగా తన ప్రచారాన్ని తీవ్రం చేయడానికి ఆదివారం కాంగ్రెస్ ఢిల్లీలోని రామ్ లీలా మైదాన్లో భారీ ర్యాలీని నిర్వహిస్తోంది. ఈ భారీ ర్యాలీకి హాజరయ్యేందుకు దేశవ్యాప్తంగా ఉన్న పార్టీ కార్యకర్తలు, నాయకులు ఢిల్లీకి వచ్చారు.

# ఉగ్రవాదాన్ని సహించేదేలే..

**సిడ్నీ అటాక్పై మోడీ రియాక్షన్**



న్యూఢిల్లీ : సిడ్నీలోని ప్రసిద్ధ బీచ్ సమీపంలో జరిగిన ఘోర కాల్పుల ఘటనపై భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విచారకరమైన సంఘటనను ఖండిస్తూ.. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆస్ట్రేలియాలోని సిడ్నీ బీచ్లో చోటుచేసుకున్న కాల్పుల ఘటన ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఈ దారుణ ఘటనపై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. ఈ వార్త తనను తీవ్ర దిగ్భ్రాంతికి, వేదనకు గురిచేసిందని ఆయన పేర్కొన్నారు. ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు భారత్ తరపున సానుభూతిని ప్రకటించారు.

**ఉగ్రవాదంపై రాజీలేని పోరాటం** : ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఉగ్రవాదంపై కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఉగ్రవాదాన్ని భారత్ ఏ రూపంలో ఉన్నా సహించబోదు' అని ఆయన మరోసారి స్పష్టం చేశారు. నాగరిక సమాజంలో ఇలాంటి హింసాత్మక చర్యలకు చోటు లేదని, టెర్రరిజంపై అంతర్జాతీయ సమాజం చేసే పోరాటానికి భారత్ ఎల్లప్పుడూ తన పూర్తి మద్దతును అందిస్తుందని ఆయన చెప్పారు. ఆపద సమయంలో ఆస్ట్రేలియా ప్రభుత్వానికి.. అక్కడి ప్రజలకు భారత్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్గా నితిన్ నబీన్

● శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ
● జేపీ నడ్డా స్థానంలో నితిన్ నబీన్



న్యూఢిల్లీ : భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బిహార్కు చెందిన నితిన్ నబీన్ ఆదివారం నియమితుల య్యారు. బీజేపీ పార్లమెంటరీ బోర్డు ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.నితిన్ నబీన్ వరుసగా 4 సార్లు బిహార్లోని బాంకీపుర్ అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఇప్పటి వరకు ఆయన బిహార్ రహదారుల శాఖ మంత్రిగా ఉన్నారు. కాగా, ఇప్పటి వరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడుగా ఉన్న జేపీ నడ్డా, 2020 జనవరిలో ఈ పదవిలోకి వచ్చారు. వాస్తవానికి ఇంతకు ముందే ఆయన పదవీకాలం ముగిసింది. అయినప్పటికీ పార్టీ అవసరాల దృష్ట్యా పొడిగించారు.

**శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ**
బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్గా నియమితుడైన నితిన్ నబీన్కు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. "కష్టపడి పనిచేసే కార్యకర్తగా నితిన్ నబీన్ మంచి గుర్తింపు పొందారు. ఆయనకు సంస్థాగతంగా చాలా మంచి అనుభవం ఉంది. బిహార్లో ఎమ్మెల్యేగా, మంత్రిగా ఆయనకు అద్భుతమైన రికార్డు ఉంది. ఆయన పనితీరు రానున్న కాలంలో బీజేపీని మరింత బలోపేతం చేస్తుందని విశ్వసిస్తున్నాను" అని ఎక్స్లో ఓ పోస్టు పెట్టారు.

# ఆస్ట్రేలియా బీచ్లో కాల్పులు..

**11 మంది మృతి!**



న్యూఢిల్లీ : ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో ప్రముఖ పర్యాటక ప్రదేశమైన బాండి బీచ్లో ఆదివారం సాయంత్రం 6.30 (స్థానిక కాలమానం ప్రకారం) గంటలకు కాల్పులు చోటు చేసుకొన్నాయి. దీనిలో కనీసం 11 మంది ప్రాణాలు కోల్పోయారు. పర్యాటకులు ఉల్లాసంగా గడుపుతున్న సమయంలో బీచ్లోకి ప్రవేశించిన ఇద్దరు గన్మెన్లు ఒక్కసారిగా ఫైరింగ్ మొదలుపెట్టడంతో వందల మంది పర్యాటకులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పరుగులు తీశారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం నల్లటి ముసుగులు ధరించిన ఇద్దరు వ్యక్తులు షాట్గన్స్తో సర్ఫ్ క్లబ్ పక్కనే ఉన్న పాదచారుల వంతెనపైకి చేరుకొని కాల్పులు జరిపారు. అక్కడ జరుగుతున్న ఒక ఈవెంట్ను లక్ష్యంగా చేసుకొని దాడి చేసినట్లు అనుమానిస్తున్నారు. ఈ ఘటనలో ప్రాథమిక సమాచారం మేరకు 11 మంది మృతి చెందినట్లు ఆస్ట్రేలియా పత్రికలు పేర్కొన్నాయి. వెంటనే రంగంలోకి దిగిన భద్రతా దళాలు దుండగులను అదుపులోకి తీసుకొన్నట్లు తెలుస్తోంది. ఈ దాడిలో క్షతగాత్రులను కాపాడేందుకు హెలికాప్టర్లు, 30 అంబులెన్సు ఘటనా స్థలానికి చేరుకొన్నాయి.

**యూదుల హనుక్కా కార్యక్రమాన్ని లక్ష్యంగా చేసుకొని..**
బాండి బీచ్లో యూదులు జరుపుకొంటున్న హనుక్కా వేడకలను దుండగులు లక్ష్యంగా చేసుకొన్నట్లు అనుమానిస్తున్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో స్థానిక యూదులు హాజరయ్యారు. ఈ ఘటనపై ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తాను ఆస్ట్రేలియా ఫెడరల్ పోలీస్ కమిషనర్, న్యూసౌత్వేల్స్ ప్రీమియర్తో మాట్లాడినట్లు వెల్లడించారు.

**కాల్పులు జరుపుతున్న దుండగుడితో పోరాడిన పౌరుడు..**
బీచ్లోకి చొరబడిన దుండగులు విచ్చలవిడిగా కాల్పులు జరుపుతున్న వేళ ఓ స్థానికుడు వారిని అడ్డుకున్నాడు. ఓ సాయుధుడిని వెనుక నుంచి వెళ్లి బలంగా పట్టుకొని అతడి చేతిలో గన్ను లాగేసుకొన్నాడు. ఆ తర్వాత చేతికందిన వాటితో అతడిని తరిమికొట్టాడు. దీంతో అతడితో ఉన్న మరో దుండగుడు కూడా వెనక్కి తగ్గాడు. ఈ వీడియో వైరల్గా మారింది.

**దుండగుడిని గుర్తించిన భద్రతా బలగాలు** : బాండి బీచ్లో కాల్పులకు తెగబడిన ఇద్దరు దుండగుల్లో ఒకరిని సిడ్నీ భద్రతా బలగాలు గుర్తించాయి. నిందితుడు 24 ఏళ్ల నవీద్ అక్రమ్ను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారిస్తున్నారు. వివిధ కోణాల్లో అతడిని ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. గత కొన్నేళ్లలో పలు చోట్ల జరిగిన కాల్పులపైనా ఆరాతీస్తున్నట్లు అక్కడి మీడియా వెల్లడించింది. మరోవైపు సిడ్నీలోని అక్రమ్ ఇంట్లోనూ పోలీసులు సోదాలు నిర్వహించారు.

**విశాఖ స్టీల్ ప్లాంట్లో**

# మరో కీలక విభాగం ప్రైవేటీకరణ



విశాఖపట్నం : విశాఖపట్నం స్టీల్ ప్లాంట్లో ప్రైవేటీకరణ ప్రక్రియ మరింత వేగం పుంజుకుంటోంది. ఇప్పటికే అనేక విభాగాలను ప్రైవేటీకరణ చేసిన యాజమాన్యం, తాజాగా కాస్టింగ్ మిషన్ విభాగాన్ని కూడా ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్లడం కార్మిక వర్గాల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. ఈ నిర్ణయం స్టీల్ ప్లాంట్ భవిష్యత్తుపై కీలక ప్రభావం చూపుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.స్టీల్ ప్లాంట్ యాజమాన్యం కంటిన్యూ వన్ కాస్టింగ్ మిషన్వి భాగాన్ని రూ.133 కోట్ల విలువతో, రెండేళ్ల కాల పరిమితికి ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు టెండర్లు పిలవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ విభాగం స్టీల్ ఉత్పత్తి ప్రక్రియలో అత్యంత కీలకమైనదిగా కార్మికులు చెబుతున్నారు. స్టీల్ మెల్టింగ్ షాపు నుంచి వచ్చే లిక్విడ్ స్టీల్ను దిమ్మలుగా తయారు చేసే ముఖ్యమైన పని ఈ విభాగంలోనే జరుగుతుంది.కాస్టింగ్ మిషన్ విభాగం 24 గంటలు నిరంతరాయంగా పనిచేసే విభాగం కావడం విశేషం. ప్లాంట్ ఉత్పత్తి వ్యవస్థలో ఇది కీలక లింక్గా వ్యవహరిస్తుంది.ప్రస్తుతం ఈ కాస్టింగ్ మిషన్ విభాగంలో సుమారు 250 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ విభాగం ప్రైవేటీకరణ జరిగితే, ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగుల భవిష్యత్తు ఏమవుతుందన్నది పెద్ద ప్రశ్నగా మారింది.కాస్టింగ్ మిషన్ విభాగాన్ని ప్రైవేటీకరణ చేయడం వెనుక అసలు ఉద్దేశ్యం.. ఉద్యోగులను విఆర్ఎస్కు పంపడమేనని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రైవేటు సంస్థలు బాధ్యతలు చేపట్టిన తర్వాత, ఉద్యోగులను అవసరం లేదని చెప్పి బలవంతంగా విఆర్ఎస్కు ఒప్పించే పరిస్థితులు తలెత్తుతాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని విభాగాల్లో ఇదే తరహా పరిస్థితులు ఎదురయ్యాయని ఉద్యోగులు గుర్తు చేస్తున్నారు.




# బీసీలను మోసం చేస్తే యుద్ధమే

- బీసీలవి న్యాయమైన డిమాండ్లే
- హామీ ఇచ్చి..అధికారం చేపట్టి అమలు చేయడం చేతకాదా
- ఎంపీటీసీ - జడ్పీటీసీ ఎన్నికలకు 42శాతంతోనే ఎన్నికలకు వెళ్లాలి
- 14 బీసీ సంఘాల సమావేశంలో బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య హెచ్చరిక



తెలంగాణ బ్యూరో్రప్రతినిధిః బీసీలకు ఎంపిటిసి, జడ్పీటీసీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికలు ముగిశాయి. ఇంకా జడ్పిటిసి/ఎంపిటిసి ఎన్నికలు కూడా త్వరలో జరుగుతాయని ప్రభుత్వాలు ప్రకటిస్తున్నాయి. అయితే జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలు మాత్రం పార్టీ ప్రతికగానే జరుగుతాయి. కాబట్టి చట్టబద్ధమైన బీసీ రిజర్వేషన్లను 42 శాతంకి పెంచిన తర్వాతనే ఎన్నికలు జరపాలని డిమాండ్ చేస్తున్నాము. ఆదివారం 14 సంఘాల సమావేశానికి డా.ర్యాగ అరుణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ

గ్రామపంచాయతీ ఎన్నికలు పార్టీ ప్రతిపదికగా కాకుండా స్వతంత్రంగా జరుగుతాయని ఉదారంగా యున్నారు. కానీ ఇప్పుడు ఎట్టి పరిస్థితులలో 42 శాతం కు పెంచే వరకు వదిలిపెట్టే ప్రసక్తే ఉండదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా 42 శాతం కు పెంచిన తర్వాతనే ఎన్నికలకు వెళతామని కొన్ని వందలసార్లు ప్రకటించి మోసం చేసి ఎన్నికలకు వెళ్లారు. బీసీలకు అన్యాయం చేశారు. 42 శాతం ప్రకటించి మరలా దానిని 22 శాతం తగ్గించి ఆచరణలో 17శాతం తగ్గించి అక్రమాలకు పాల్పడ్డారు. ఇది చాల దుర్మార్గం. ప్రభుత్వ ఎంత తగ్గించి అన్యాయం చేయాలనీ చూస్తుంటే బి.సి.లు తిరగబడి మొత్తం సీట్లులో 51శాతం సర్పంచ్ పదవులు బి.సి.లు స్వాదీనం చేస్తున్నారు. ఇప్పుడు స్థానిక సంస్థలలో బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధ, చట్టబద్ధత, న్యాయబద్ధత ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-6 ప్రకారం రిజర్వేషన్లు నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. అలాగే అసెంబ్లీలో బీసీ బిల్లు చట్టం చేశారు. జనాభా లెక్కలు తీసి న్యాయ బద్ధం చేశారు. గతంలో సుప్రీంకోర్టు అనేకసార్లు తీర్పులలో జనాభా లెక్కలు ఉంటే దాని ప్రకారం రిజర్వేషన్లు పెంచవచ్చని తీర్పు చెప్పారు. అన్ని కోణాలలో పెంపుదలకు మద్దతు ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-%ణ%6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీ చట్టం చేశారు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు. ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాత్తం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50% సీలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు అభిప్రాయం కూడా ఉన్నది. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారము, న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది. ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన - చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు. అసెంబ్లీలో చట్టం చేశారన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లు విషయంలో మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా బీసీలకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చాయి. కానీ ఆ రాష్ట్రాలలో బీసీలు తిరగబడలేదు. కానీ మన రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం రాష్ట్ర బంద్ జరపడం గర్వించదగిందని అన్నారు. ఇది మన రాష్ట్రంలోని బీసీల చైతన్యానికి ప్రతీక అన్నారు . ముఖ్యమంత్రి ఇప్పటికి ఢిల్లీకి 62 సార్లు వెళ్లారు. ఒక్కసారి కూడా బీసీల గురించి ప్రధానమంత్రికి కలవలేదు. కనీసం అఖిలపక్షాన్ని కూడా ఢిల్లీకి తీసుకు వెళ్లలేదు. ఈ దఫా కోర్టులో కేసులు వాదించాడానికి సీనియర్ ప్రాముఖ్యత గల జాతీయ స్థాయి గుర్తింపులో అడ్వకేట్లను నియమించాలి. హైకోర్టులో వేసి మొత్తం 62 కేసులను వివరంగా చర్చించాలి. కేసు బలంగా అయింది రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా - న్యాయబద్ధంగా జీవో 9 యుంది. కాబట్టి పెంచిన రిజర్వేషన్ల కేసు గెలుస్తుంది. చివరిదాకా పోరాడాలి. గెలవని పక్షంలో రాజ్యాంగ సవరణ కోసం పోరాడాలి. ఈ సమావేశానికి నీల వెంకటేష్, భీం రాజ్, రాందేవ్ మోడీ, రాజ్ కుమార్, నరేష్ గౌడ్, రమేష్ యాదవ్, అంజి గౌడ్, నిఖిల్, అఖిల్, ఆశిష్ గౌడ్, సుప్రజా, మనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఈ-కేవైసీ తప్పనిసరి

- పూర్తికాకపోతే రేషన్ నిలిపివేత
- డిసెంబర్ 31 వరకు గడువు
- బయోమెట్రిక్ సమస్యలతో ఈ-కేవైసీకి అడ్డంకులు
- కొత్త రేషన్ కార్డుదారులకు సంక్షేమ పథకాలు లేవు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులకు పౌరసరఫరాల శాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. రేషన్ కార్డుల్లో పేరు ఉన్న ప్రతి సభ్యుడు తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఇప్పటికే పలుమార్లు సూచనలు ఇచ్చినా, ఇప్పటికీ చాలా మంది ఈ ప్రక్రియను పూర్తిచేయకపోవడంపై అధికారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ-కేవైసీ పూర్తి చేయని యూనిట్లకు రేషన్ సరఫరా నిలిపివేస్తామని మరోసారి హెచ్చరించారు.దీంతో రేషన్ డీలర్లు, వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే కొందరి బయోమెట్రిక్ వేలిముద్రలు ఈ-పాస్ యంత్రంలో నమోదు కావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. సాంకేతిక సమస్యల కారణంగా నమోదు కాకపోతే తమ తప్పుగా ఎలా పరిగణిస్తారని కార్డుదారులు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ-కేవైసీ గడువును డిసెంబర్ 31 తర్వాత కూడా పొడిగించాలని పలువురు కోరుతున్నారు. రేషన్ కార్డులో నమోదైన సభ్యులందరూ సమీపంలోని రేషన్ దుకాణాలకు వెళ్లి ఈ-పాస్ యంత్రంలో బయోమెట్రిక్ వేలిముద్రలు నమోదు చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ-కేవైసీ పూర్తయ్యిన వారికే రేషన్ సరఫరా జరుగుతుందని, లేకపోతే కోటా రద్దు అవుతుందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రేషన్ కార్డుదారుల్లో ఆందోళన నెలకొంది. గత రెండేళ్లుగా ఈ-కేవైసీ ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ, ఇప్పటికీ పూర్తిస్థాయిలో అప్డేట్ జరగలేదని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 31లోపు మిగిలినవారంతా తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రకటించింది. నిర్ణీత గడువులోపు ఈ ప్రక్రియ పూర్తి చేయని వారికి రేషన్ కోటా ఉండదని హెచ్చరికలు జారీ చేసింది. దీంతో రేషన్ డీలర్లు, వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో ఇటీవల మంజూరైన కొత్త రేషన్ కార్డుదారులకు ఇప్పటివరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుకావడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు.అయితే కొందరి బయోమెట్రిక్ వేలిముద్రలు ఈ-పాస్ యంత్రంలో నమోదు కావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. సాంకేతిక సమస్యల కారణంగా నమోదు కాకపోతే తమ తప్పుగా ఎలా పరిగణిస్తారని కార్డుదారులు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ-కేవైసీ గడువును డిసెంబర్ 31 తర్వాత కూడా పొడిగించాలని పలువురు కోరుతున్నారు. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో ఇటీవల మంజూరైన కొత్త రేషన్ కార్డుదారులకు ఇప్పటివరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుకావడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. పాత రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం, వంటగ్యాస్, గృహజ్యోతి, ఉచిత విద్యుత్ వంటి పథకాలు అందుతున్నప్పటికీ, కొత్త కార్డులు పొందిన వారికి అవి అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త రేషన్ కార్డుదారులకు కూడా సమానంగా సంక్షేమ పథకాలు అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# గంట ఎంటర్ టైన్ మెంట్ కోసం 10 కోట్లు ఖర్చు

- ఉప్పల్‌లో ఫుట్ బాల్ ఆట వల్ల ప్రజలకు ఏం ప్రయోజనం
- సీఎం రేవంత్ రెడ్డికి జాగృతి అధ్యక్షురాలు కవిత సూటి ప్రశ్న
- రవీంద్రభారతిలో బాలు విగ్రహం కన్నా కళాకారుల విగ్రహం పెడితే మంచిది



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో ఫుట్ బాల్ ఆట వల్ల తెలంగాణ ప్రజలకు ఏమీ ప్రయోజనం ఉందో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గంట ఎంటర్ టైన్ మెంట్ కోసం పది కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. ఇది ఆయన ఫుట్ బాల్ ఆడుతానని ప్రచారం చేసుకోవటానికి ఆడినట్లు ఉందని మండిపడ్డారు. ఇందుకు రూ.10 సింగరేణి బిడ్డల నిధి నుంచి ఖర్చు చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఫండ్ నుంచి సింగరేణికి రూ.10 కోట్లు చెల్లించాలని అన్నారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇప్పటికే సింగరేణి డబ్బును సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ కు తీసుకెళ్లారని అన్నారు. రాహుల్ గాంధీ చిక్కడపల్లి లైబ్రరీకి వెళ్లకుండా మ్యాచ్ కోసం స్టేడియంకు వెళ్లారని అన్నారు. హైదరాబాద్ లో డివిజన్ల డివిజన్ అశాస్త్రీయంగా జరిగిందని అన్నారు. ఇప్పటికే కోటి మంది నివాసం ఉంటున్న సిటీలో మరో 27 మున్సిపాలిటీలను కలిపారని మండిపడ్డారు. రవీంద్రభారతిలో తెలంగాణ జానపద కళాకారుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జయ జయహే గీతం పాడనని అన్న బాల సుబ్రహ్మణ్యం విగ్రహం పెట్టే విషయంలో తెలంగాణ వాదుల పక్షానే ఉంటానని స్పష్టం చేశారు. హైదరాబాద్ గ్రోత్ ఇంజన్ గా 10 ఏళ్లు అభివృద్ధి జరిగిందని అన్నారు. సిటీ పర్యటనలో చాలా సమస్యలు దృష్టికి వచ్చాయని, వాటి పరిష్కారం కోసం నిరంతరం జాగృతి పోరాటం చేస్తూనే ఉంటుందన్నారు.రవీంద్రభారతి లో ఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహం పెట్టడం కన్నా కూడా తెలంగాణ జానపద కళాకారుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సినీ కళాకారుల విగ్రహాలను రవీంద్రభారతిలో కన్నా చిత్రపరిశ్రమ మీడియా సమావేశాలు నిర్వహించే ఇతర ప్రాంతాలను ఎంచుకోవాలని సూచిస్తున్నానన్నారు.



# ఢిల్లీ దిగి వచ్చేలా బీసీ ఉద్యమం

- చలో ఢిల్లీ తోనైనా కేంద్రం కళ్ళు తెరవాలి
- చలో ఢిల్లీకి బయలుదేరిన నేతలు
- జెండా ఊపి.. సాగనంపిన జాజుల శ్రీనివాస్ గౌడ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ గల్లీలో ఉద్యమించినట్టుగానే ఇక రేపటి 15వ తేదీ నుండి ఢిల్లీలో ఉద్యమిస్తామని, బీసీల చలో ఢిల్లీ ద్వారా ఢిల్లీ దిగివచ్చేలా బీసీల పోరాటం ఉంటుందని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బీసీ జేఏసి ఈనెల 15,16 తేదీలలో ఇచ్చిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం ఈరోజు తెలంగాణ రాష్ట్రం నుండి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి ఉదయం వందలాదిమంది ఉద్యమకారులు ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు ఢిల్లీకి వెళ్తున్న ఉద్యమకారులకు జాజుల శ్రీనివాస్ గౌడ్ బీసీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లు 42 పెంచుతూ చేసిన చట్టాన్ని ఈ పార్లమెంట్ సమావేశాల్లోని ఆమోదించాలని, దేశవ్యాప్తంగా బీసీసీ ఎస్టీ రిజర్వేషన్లపై ఉన్న 50% రిజర్వేషన్ పరిమితి ఎత్తివేలనే ప్రధాని డిమాండ్ లతో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చెలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, చలో ఢిల్లీ ద్వారా నైనా కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి బీసీ రిజర్వేషన్లపై ప్రత్యేక పార్లమెంట్ సమావేశం నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. తమ రెండు మూడు రోజుల ఢిల్లీ పర్యటనతో కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలుస్తామని, పార్లమెంటులో ప్రతిపక్ష నాయకులను కలిసి బీసీ బిల్లు ఆమోదం కోసం కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఢిల్లీ బయలుదేరిన వారిలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, బి మణి మంజరి, కాటేపల్లి వీరస్వామి, కౌల జగన్నాథం, నందగోపాల్, గూడూరు భాస్కర్, స్వర్ణ, గౌతమి, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, బండి గారి రాజు, తదితరులు ఉన్నారు.

## సమాచార శాఖతోనే అందెశ్రీ ప్రపంచానికి పరిచయం

**ఐ అండ్ పిఆర్ పూర్వ స్పెషల్ కమీషనర్ ఫణి కుమార్ వెల్లడి**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రజాకవి అందెశ్రీ ని ప్రపంచానికి పరిచయం చేసింది సమాచార శాఖనే అని రిటైర్డ్ ఐ.ఏ.ఎస్. అధికారి, సమాచార, పౌర సంబంధాల శాఖ పూర్వ స్పెషల్ కమీషనర్ ఫణి కుమార్ వెల్లడించారు. సమాచార, పౌర సంబంధాల శాఖ విశ్రాంత ఉద్యోగుల వార్షిక ఆత్మీయ సమ్మేళనం నేడు ఖైరతాబాద్ లోని రంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశపు హాల్ నేడు జరిగింది. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ అధికారి, సమాచార శాఖ పూర్వ స్పెషల్ కమీషనర్ జీ.ఎన్. ఫణికుమార్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, రిటైర్డ్ డైరెక్టర్లు కిస్మత్ కుమార్, సుభాష్ గౌడ్, సత్యా రావు, శ్రీనివాస్, ప్రమోద్ రావు , విశ్రాంత అధికారులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫణి కుమార్ మాట్లాడుతూ, ప్రముఖ కవిగా ఉన్నప్పటికీ 2001 లో అందెశ్రీని ప్రపంచానికి తన పాటలను రాయించడం ద్వారా పరిచయం చేసింది సమాచార శాఖనే అని అన్నారు. 2001లో జరిగిన మహిళా జన్మ భూమి కార్యక్రమానికి తమ శాఖాపరమైన ఆహ్వానంపై ఎన్నో ఉత్తేజకరమైన పాటలు రాసారని, అయితే ఆ పాటల్లో తెలంగాణా కువ్యతిరేకంగా గానీ, కించపరుస్తూ రాయనని అందెశ్రీ స్పష్టంగా చెప్పారని గుర్తు చేశారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో సమాచార, పౌర సంబందాల శాఖ ఎంతో విశిష్టమైనదని, ఎంతటి క్లిష్టమైన మేఘా ఈవెంట్లను అతితక్కువ వ్యయంతో కష్టపడి, స్వచ్ఛందంగా పనిచేసి విజయవంతం చేసే అధికారులు, సిబ్బంది ఉండడం కేవలం ఈ శాఖలోనే సాధ్యం అని పేర్కొన్నారు. ఏ ఇతర శాఖలో ఉత్పన్నం వచ్చినా అది మనదే అని ఫీల్ అయ్యే శాఖ కేవలం సమాచార శాఖ అని, ముఖ్యమంత్రి తోపాటు ఇతర వీ.వీ.ఐ.పి లతో నేరుగా ప్రత్యక్షంగా పనిచేసే శాఖ కేవలం ఇదేనని అన్నారు. ఇంటలిజెన్స్ తో సమానంగా సమాచార శాఖ పనిచేస్తుందని, ప్రభుత్వానికి కళ్ళు, చెవుల మాదిరిగా ఉండే ఈ శాఖ కు ఎప్పుడూ ప్రభుత్వంలో ప్రాధాన్యత ఉంటుందని స్పష్టంచేశారు. అయితే, పీఆర్ఓ విధుల నిర్వర్తించడం ఆషామాషీ శాఖ కాదని. ఎంత చేసినా అద్భుతంగా చేసినారని ఎవరూ మెచ్చుకోరని అభిప్రాయపడ్డారు.

# హెూమియోపతి క్లినిక్‌లపై ప్రజల్లో నమ్మకం

- సంప్రదాయ వైద్యం కన్నా ఇదే బెటర్
- ఏఐఎస్ క్లినిక్‌ను ప్రారంభించిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బీ. సుదర్శన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హెూమియోపతి క్లినిక్లపై ప్రజల్లో మరింత నమ్మకం పెరిగిందని, సంప్రదాయ వైద్యం కన్నా ఇదే బెటర్ అనుకుంటున్నారని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బీ. సుదర్శన్ రెడ్డి , ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ లు అన్నారు. ఆదివారం నాడు బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 12లో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక హెూమియోపతి ఏఐఎస్ క్లినిక్ ను భారత సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి , గోవా తొలి లోకాయుక్త బి. సుదర్శన్ రెడ్డి , తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ఐఏఎస్ లు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐఎస్ క్లినిక్ ను సంప్రదాయ హెూమియోపతి సూత్రాలను ఆధునిక పద్ధతుల్లో వినియోగిస్తు నైతిక వైద్య పద్ధతులు పాటిస్తున్నారన్నారు. రోగి ఆరోగ్య భద్రత, శస్త్రచికిత్సల అవసరం లేని చికిత్సలతో పాటు దీర్ఘకాలిక ఆరోగ్యం, వ్యాధి నివారణ జీవన నాణ్యత మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని వారు సూచించారు. హైదరాబాద్లోని ప్రముఖ వైద్య కేంద్రంగా పేరొందిన ఏఐఎస్ క్లినిక్ నగరం అంతటినుంచి మరియు పరిసర జిల్లాల నుంచి వచ్చే రోగులకు సేవలందించడం శుభపరిణామం అన్నారు. నాణ్యమైన వైద్య విధానం, ఇక్కడ రోగులతో సంప్రదింపులు, చికిత్సలో పారదర్శకత నిరంతర సంరక్షణ విషయంలో ఏఐఎస్ క్లినిక్ తన కట్టుబాటును మరోసారి స్పష్టం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐఎస్ క్లినిక్ ను సంప్రదాయ హెూమియోపతి సూత్రాలను ఆధునిక పద్ధతుల్లో వినియోగిస్తు నైతిక వైద్య పద్ధతులు పాటిస్తున్నారన్నారు. రోగి ఆరోగ్య భద్రత, శస్త్రచికిత్సల అవసరం లేని చికిత్సలతో పాటు దీర్ఘకాలిక ఆరోగ్యం, వ్యాధి నివారణ జీవన నాణ్యత మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని వారు సూచించారు. హైదరాబాద్లోని ప్రముఖ వైద్య కేంద్రంగా పేరొందిన ఏఐఎస్ క్లినిక్ నగరం అంతటినుంచి మరియు పరిసర జిల్లాల నుంచి వచ్చే రోగులకు సేవలందించడం శుభపరిణామం అన్నారు. భారతదేశంలో అధికారికంగా గుర్తింపు పొందిన వైద్య విధానంగా హెూమియోపతి రెండు శతాబ్దాలకు పైగా కాలంగా అమలులో ఉందని, వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా చికిత్స అందిస్తూ శరీరంలోని సహజ స్వస్థత శక్తిని ఉత్తేజం పజేయాలన్నారు. ఇలా ఆయా లక్షణాలకే పరిమితం



కాకుండా రోగిని సంపూర్ణంగా పరిగణలోకి తీసుకోవడం వల్ల దీర్ఘకాలిక, క్రియాత్మక జీవనశైలి సంబంధిత వ్యాధుల నియంత్రణలో హెూమియోపతికి ప్రత్యేక ప్రాధాన్యం ఉందని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి. సుదర్శన్ రెడ్డి తెలిపారు. బంజారాహిల్స్‌లో కొత్తగా ప్రారంభించిన హెూమియోపతి ఏఐఎస్ క్లినిక్ లో శ్వాసకోశ సమస్యలు, చర్మ వ్యాధులు, జీర్ణ సంబంధిత రుగ్మతలు, మహిళలు , పిల్లల ఆరోగ్యం, రోగి ఆరోగ్య భద్రత, శస్త్రచికిత్సల అవసరం లేని చికిత్సలతో పాటు దీర్ఘకాలిక ఆరోగ్యం, వ్యాధి నివారణ జీవన నాణ్యత మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని వారు సూచించారు. హైదరాబాద్లోని ప్రముఖఒత్తిడి కారణమైన సమస్యలు, అలెర్జీలు, రోగనిరోధక శక్తి పెంపుదల వంటి అనేక ఆరోగ్య సమస్యలకు క్రమబద్ధమైన హెూమియోపతి చికిత్సలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## లక్షల విలువైన డ్రగ్స్ స్వాధీనం

**ముగ్గురు అరెస్ట్**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: మహానగరంలో డ్రగ్స్ వినియోగం రోజు రోజుకు పెరుగుతోంది. వీటికి బానిసలవుతున్న వారి సంఖ్య అంతకంతకు రెట్టింపు అవుతోంది. డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు పోలీసులు ఎన్ని చర్యలు చేపట్టినా.. తెలంగాణ రాజధాని హైదరాబాద్లో ఎప్పుడో అప్పుడు ఏదో ఒక ప్రాంతంలో డ్రగ్స్ పట్టుబడుతునే ఉన్నాయి. అలాంటి వేళ.. ఆదివారం హైదరాబాద్లో హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్ , మాసబ్ ట్యాంక్ పోలీసుల సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా విక్రయిస్తున్న పేడ్లర్ ఒకరు, ఇద్దరు సబ్-పేడ్లర్లను వారు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 11 గ్రాముల డ్రగ్స్తోపాటు మూడు మొబైల్ ఫోన్లు, బైక్, కారు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఈ డ్రగ్స్ విలువ రూ. 4.65 లక్షలు ఉంటుందని అధికారులు చెప్పారు. ఈ డ్రగ్స్ను బెంగళూరు నుంచి హైదరాబాద్ తీసుకువచ్చి విక్రయిస్తున్నట్లు నిందితులు తమ విచారణలో వెల్లడించినట్లు తెలిపారు. నిందితులు కార్తీక్ అలియాస్ అలెక్స్, బాలాజీ, దీపక్గా గుర్తించామన్నారు. 1 గ్రాము డ్రగ్స్ను సాచెట్లుగా ప్యాకింగ్ చేసి విక్రయించినట్టు వారు తెలిపారని వెల్లడించారు. ప్రస్తుతం బాలాజీ గతంలో కేసులో నిందితుడిగా ఉన్నారని అధికారులు తెలిపారు. ఈ కేసులో అతడు అరెస్ట్ అయి.. ఆ తర్వాత విడుదలై మళ్లీ ఈ డ్రగ్స్ వ్యాపారంలోకి వెళ్లాడని పేర్కొన్నారు. డ్రగ్స్ కేసులో చట్టం కింద మాసబ్ ట్యాంక్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయిందని వెల్లడించారు. అప్రమత్తంగా ఉండాలంటూ ఈ సందర్భంగా యువతకు అధికారులు హెచ్చరించారు.

## డబుల్ బెడ్‌రూం ఇళ్లు పంపిణీ ఎప్పటికి?

- కేసీఆర్ కట్టించాడనే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం
- రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి చాలా అధ్వాన్నం
- నా పర్యటనలకు జనం నుంచి మంచి స్పందన
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



తెలంగాణ బ్యూరోప్రతినిధిః జనం బాట కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమవుతున్నామని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 13 జిల్లాల్లో జనం బాట కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామని, ఇంకా 20 జిల్లాలు తిరగాల్సి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కలుగుతోందని ఆమె పేర్కొన్నారు. ప్రజల్లో ముఖ్యంగా డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉందని కవిత తెలిపారు. రాజకీయ కారణాల వల్లే గతంలో కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పంపిణీ చేయడం లేదని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ప్రకటనలు చేస్తున్నారని, కానీ వాస్తవంగా ఎలాంటి పురోగతి కనిపించడం లేదని అన్నారు.హైదరాబాద్ నగరంలో రోడ్ల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. డ్రైనేజీ పనులు, నీటి కనెక్షన్ల పేరుతో రోడ్లు తవ్వి, పనులు పూర్తయిన తర్వాత సరిగా పూడ్చడం లేదని ఆరోపించారు. దీని వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. జనం బాట కార్యక్రమంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను స్థానిక స్థాయిలో పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. అయితే ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో పనిచేస్తేనే ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కవిత సూచించారు.

# ఆశ ఉండాలి

- కానీ.. అత్యాశ వద్దు
- కవితను ఉద్దేశించి మహేశ్ కుమార్ గౌడ్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందితే ఏ రాష్ట్రం కూడా మనతో పోటీ పడలేదని టీపీసీసీ చీఫ్ మహేశ్కుమార్ గౌడ్ అన్నారు. దిల్లీలో మీడియాతో చిట్చాట్లో ఆయన మాట్లాడారు. "తెలంగాణ సీఎం రేవంత్రెడ్డికి విజన్ ఉంది. మా పాలన పట్ల రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినన్నీ సంక్షేమ పథకాలు ఎక్కడా లేవు. హైదరాబాద్ అన్నివిధాలా బాగుంది.. సీఎం విజన్తో భూమ్ పెరుగుతోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలుపు నల్లేరు మీద నడకే. బీఆర్ఎస్ మీద తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఎదురుదాడి చేస్తోంది. జైలుకు వెళ్లిన ఆమె.. సీఎం కావాలని అనుకుంటున్నారు. ఆశ ఉండాలి కానీ.. అత్యాశ ఉండొద్దు. బీఆర్ఎస్కు భవిష్యత్తు ఉంటే కవిత బయటకు ఎందుకు వస్తారు? నానాటికీ ఆ పార్టీ బలహీనపడుతోంది.. క్షేత్ర స్థాయిలో వారికి కేడర్ లేదు. ఓడిపోతామని తెలిసే జూబ్లీహిల్స్లో కేసీఆర్ ప్రచారానికి రాలేదు. తెలంగాణలో బీజేపీ ఎప్పటికీ అధికారంలోకి రాదు. ఎస్ఐఆర్ తో సామాన్యులు ఇబ్బందిపడుతున్నారు. 10 కిలోల దొడ్డు బియ్యం తప్ప బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సంక్షేమం లేదు" అని మహేశ్కుమార్ గౌడ్ విమర్శించారు.

## రెండో విడత పంచాయతీ పోరులోనూ కాంగ్రెస్ హవా

- నిన్న మధ్యాహ్నం 1 గంట వరకు సాగిన పోలింగ్
- 2 గంటల నుంచి కౌంటింగ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ లోనూ కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. ఈ దశలో కూడా కాంగ్రెస్ సర్పంచులు అత్యధిక స్థానాలను కైవసం చేసుకోగా, బీఆర్ఎస్ ఓటమి పాలై పలు చోట్ల ఘర్షణకు దిగింది. 3,911 పంచాయతీలు, 29,917 వార్డులకు మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరిగింది. ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు నిన్న ఉదయం బారులు తీరారు. ఉదయం 9 గంటల వరకు 22.54 శాతం పోలింగ్ నమోదవ్వగా, ఉదయం 11 గంటలకు 56.71 శాతం పోలింగ్ నమోదైంది. మధ్యాహ్నం 1 గంటకు పూర్తిస్థాయి ఓటింగ్ 80.84 శాతంగా నమోదైంది. అక్కడక్కడ చెదురుమదరు ఘటనలు మినహా అన్నిచోట్ల ఓటింగ్ ప్రశాంతంగా ముగిసింది. కాగా, వెబ్కాస్టింగ్ ద్వారా ఎన్నికల తీరును అధికారులు పర్యవేక్షించారు. స్వగ్రామాల్లో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. నాగర్కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం అవంచలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. తెల్లవారుజామున గ్రామంలోని రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది.



# 'బస్తర్ ఒలింపిక్స్'లో మాజీ మావోలు

## నాడు అడవుల్లో తిరిగిన వారంతా
## నేడు క్రీడాకారులు గా సత్తా చాటుతున్న వైనం
## పోటీల్లో పాల్గొన్న ఒక్కో మావోయిస్టు వెనుక ఒక్కో ఫ్లాష్ బ్యాక్
## అడవుల్లో ప్రాక్టీస్ చేసి రాటుదేలామంటున్న కొందరు

**ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతం ఒకప్పుడు మావోయిస్టుల కంచుకోట. డివిజన్ స్థాయి 'బస్తర్ ఒలింపిక్స్' క్రీడాపోటీలు డిసెంబరు 11న జగదల్‌పూర్‌లో ప్రారంభమయ్యాయి. బస్తర్ ప్రాంతం పరిధిలోని వివిధ జిల్లాల నుంచి వేలాది మంది అథ్లెట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. జనజీవన స్రవంతిలో కలిసిపోయిన 761 మంది మాజీ మావోయిస్టులు కూడా ఈ అథ్లెట్ల జాబితాలో ఉండటం విశేషం. వీరిలో చాలామంది మహిళలు సైతం ఉన్నారు. ఒకప్పుడు భద్రతా బలగాలు, పోలీసులపై దాడి కోసం శక్తియుక్తులను ఉపయోగించిన మాజీ మావోయిస్టులు, ఇప్పుడు తమ అథ్లెటిక్ నైపుణ్యాన్ని ప్రదర్శించి అందరితో భళా అనిపిస్తున్నారు. మరిన్ని వివరాలలోకి వెళితే...**

మాజీ మావోయిస్టులు గతంలో అడవుల్లో ఉన్నప్పుడు శారీరక ఫిట్‌నెస్ కోసం చాలా రకాల క్రీడలు ఆడేవారు. రన్నింగ్, హైజంప్, లాంగ్ జంప్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, ఆర్చరీ వంటి క్రీడలను ప్రాక్టీస్ చేసేవారు. లాంగ్ జంప్, హై జంప్ ప్రాక్టీస్ కోసం చిన్నపాటి కాలువల పైనుంచి దూకేవాళ్లు. తుపాకులతో నిర్దిష్ట లక్ష్యాన్ని గురిపెట్టి షూట్ చేయడాన్ని అభ్యాసం చేసేవారు. వీటికి తోడు రోజూ ఉదయాన్నే వ్యాయామాలు చేసేవారు. ఈ ఫిట్‌నెస్ దన్నుతో భద్రతా బలగాలు, పోలీసు టీమ్‌లపై దాడులు చేసేవారు. ఇప్పుడు జనజీవన స్రవంతిలో కలిసిపోయిన మాజీ మావోయిస్టులు తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించేందుకు, ఫిట్‌నెస్‌ను చాటుకునేందుకు 'బస్తర్ ఒలింపిక్స్' క్రీడాపోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు



అనుభవించిన కష్టాలూ తియ్యని స్మృతులవుతుంటాయ్.. ఎదుర్కొన్న అవరోధాలూ మధుర జ్ఞాపకాలవుతుంటాయ్.. అప్పుడే విడిపోయిన ఎడబాటు సందర్భంలో ఎన్నెన్నో యాదులు అలుముకుంటాయి.. జ్ఞాపకాలు తలపోతలు, వలపోత లు చుట్టుముడతాయ్.. ఇప్పుడు వీళ్ల మానసిక స్థితి అలానే ఉంది.




### అడవుల్లో ఉన్నప్పుడు

'అడవినుంచి బయటకొచ్చాం కానీ అడవి మననుంచి ఎన్నటికీ బయటకు పోదు' అంది సుక్కమ్మ నిట్టూరుస్తూ 'జంగల్ ఎన్నో నేర్పింది కష్టాలకు తట్టుకోవటం ఉక్కులా చెక్కుచెదరని ధృడత్వానిచ్చింది. ఎండావానా చలి లెక్కచేయని తత్వాన్నిచ్చింది. అడవి అనాగరికత ఎప్పటికీ కాదు అడవే ఆదిమ నాగరికత' అన్నాడు ధర్మా. 'కళ్ళు మూసుకుంటే అరణ్యం కళ్లముందు మెదులుతోంది ఆకుపచ్చనిగాలి ముక్కుల్లోకి ప్రవేశిస్తోంది' తన్మయత్వంలా చెప్పాడు శ్యామ్ కశ్యప్ ..'అవును నాక్కూడా సెలయేర్ల గలగల చెవుల్లో ధ్వనిస్తోంది' అంది రమ'ఎగబాకిన గుట్టలు, కొండలు దూకిన లోయలు.. గుర్తొస్తున్నాయి' అన్నాడు మున్నా మాండవి..'జంతువుల జీవనం..కఠిన బాటల్లో మన ప్రయాణాలు మననం చేసుకుంటున్నా' అన్నాడు చంద్రన్న'మహా భారతానికి అడవి ఆశ్రయమిచ్చింది రామాయణ కావ్యానికీ చోటిచ్చింది, అడవి అంటే గురితప్పని ఏక లవ్యుడి విల్లు, తిన్నడి భక్తి జాలు. కొందరు అడవిచెట్లమీద తమ ఆయుధాలు దాచుకున్నారు, మరికొందరు తమ వస్త్రాలను బండరాళ్లమీద ఆరేసుకున్నారు. ఇక మనం అడవికి వెళ్ళబోం కానీ అడవి స్ఫూర్తిని మనలో నింపుకోవాలి' సహజంగా మనకు అలవరిచిన మెళకువల్ని ప్రదర్శించాలి అంది లక్ష్మి

### ఎస్పీ రవికాంత్ ప్రోత్సాహం

'సార్ ఒలింపిక్స్ లో వాళ్లూ పాల్గొంటారట' అవకాశం ఇచ్చి చూద్దామా అన్నట్టుగా చెప్పాడు ఎస్పీ రవికాంత్.. ఆమాట వింటూనే 'వాట్' అని ఆశ్చర్యపో యాడు ఆ జిల్లా కలెక్టర్. ఎస్పీ ఎవరిగురించి చెప్పాడో తనకు అర్థం అయ్యింది కాబట్టి ఆశ్చర్యానికి కారణం అయ్యింది 'సీ ఇవి మామూలు ఆటలు కావు ఒలింపిక్స్ వీటిల్లో పాల్గొనాలంటే ప్రాక్టీసు ఫిట్నెస్సు ఉండాలి' అన్నాడు 'వాళ్ళకున్నదంతా అదేసార్.. వాళ్ల ప్రాక్టీసు ఫిట్నెస్సు అథ్లెట్లకేం తీసిపోవు'..వివరించాడు ఎస్పీ

### క్రీడా ప్రతిభ చూపేందుకు

వృత్తాకారంలో పతాకాలు రెపరెపలాడుతున్నాయ్..మైదానం క్రీడాకారులతో పండుగ సందడిగా ఉంది. డివిజన్ స్థాయి ఒలింపిక్స్ లో తమ క్రీడా ప్రతిభ చూపేందుకు శక్తి సామర్థ్యాలు నిరూపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారు.. స్టేడియంలో అక్కడక్కడా కొందరు ఇంకా ప్రాక్టీసు చేస్తున్నారు.. టోపీలు యూనిఫారాలు ధరించిన వలంటీర్లు అన్నిఏర్పాట్లలో తలమునకలుగా ఉన్నారు.. స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో పదకొండు రకాల క్రీడా పోటీల నిర్వహణ ఏర్పాట్లు జరుగుతున్నాయ్.. ముగ్గులుపోయటం నెట్ లు కట్టటం..తదితర సరంజామా సిద్ధం చేస్తున్నారు.. సరిగ్గా అప్పుడే వాళ్ళు స్టేడియంలోకి ప్రవేశించారు.

### 761మంది

ఒక్కరుకాదు ఇద్దరుకాదు 761మంది గ్యాలరీల్లో ప్రేక్షకుల చూపుడు వేళ్ళు గాల్లోకిలేస్తూ వాళ్ల ముఖాలను గుర్తుపట్టే యత్నం చేస్తున్నాయ్.. వేసుకొచ్చిన బట్టలు తీసి స్పోర్ట్స్ అధికారులు అందించిన ఆట దుస్తుల్లోకి మారుతున్నారు. మైకులో ఎనౌన్స్ మెంట్లు..రాబోయే అతిథికోసం హంగామా జరుగుతోంది..రయ్ రయ్ మంటూ మీడియా వాహనాల రాకపోకలతో ఎర్ర దుమ్ము వ్యాపిస్తోంది.

పెద్ద స్టేడియం కావటంతో ఒకోచోట ఒకోఆటకు ఏర్పాట్లు చేశారు. పరుగు పందెంకు అంతా సిద్ధమయ్యింది. కౌంట్ డవున్ స్టార్ట్ అయ్యింది. గట్టు తెగిన నదిలా ఒక్కసారిగా పరుగుమొదలయ్యింది..అందరితోపాటు తనూ పరుగెత్తుతున్నాడు ధర్మా బలిష్టంగా ఉన్న అతని కాళ్లు లక్ష్యం దిశగా దౌడు తీస్తున్నాయి..అతనికి హఠాత్తుగ తమ స్థావరంపై గ్రేహౌండ్స్ బలగాలో, కోబ్రా బెటాలియన్ దళాలో, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ దాడులు జరుపుతున్నప్పుడు వారికి చిక్కకుండా తప్పించుకుంటున్న సందర్భం గుర్తొస్తోంది కాళ్లు మరింత శక్తివంతంగా మారుతున్నాయ్, కొండ గుట్టలకు అడ్డంగా పరుగెత్తటం, స్ఫూర్తినిస్తోంది అతనికి..విసిరిన హ్యాండ్ గ్రనైడ్ లు, నాటు బాంబుల నైపుణ్యం గుర్తొచ్చి బరిసెను సూటిగా విసురుతోంది సుక్కమ్మ.. సెలయేళ్ళను బండరాళ్ళను ఎగిరి దూకిన అనుభవం లాంగ్ జంప్,హైజంప్ పోటీల్లో అక్కరకొస్తోంది శ్యామ్ కశ్యప్ కు.. దళంలో ఆడిన కబడ్డీ, వాలీబాల్ చంద్రన్నలో ఆత్మ విశ్వాసాన్ని కలిగిస్తున్నాయ్.. నాడు గురిపెట్టిన తుపాకీ అనుభవం మున్నా మాండవి రైఫిల్ షూట్ లో గుర్తుచేసుకుంటున్నాడు..ఒకప్పుడు రాజ్యంతో లడాయికి దిగిన వాళ్ళు ఇప్పుడు తోటి క్రీడాకారులతో పోటీపడుతూ క్రీడా స్ఫూర్తి చాటుతున్నారు.

గెలుపు ఓటమి, జయం అపజయాలకు అతీతంగా ఒలంపిక్స్ సాగుతోంది.ప్రతిభపై వెలుగు ప్రసరించే క్రీడాజ్యోతి వెలుగుతోంది.. వారికి కావలసిందీ అదే పతకాలో బహుమతులో కావు..పరుగెత్తటం అంటే సమాజంలోకి చొచ్చుకు పోవటం హైజంప్, లాంగ్ జంపులు చీకటినుంచి వెలుగుకు దూకటం.. బానం గురిపెట్టటం, బరిసె విసరటం ,తుపాకీ గురిపెట్టటం అంటే కొత్త జీవిత లక్ష్యాలపై దృష్టి కేంద్రీకరించటం..

విప్లవగేయాలకైనా శాంతిరాగాలకైనా ఒకటే వేణువు..ఇప్పుడు అక్కడ అలియాసుల్లేరు, ఉరప్పులుల్లేరు,అందరివీ సొంతపేర్లు. సమాజంతో కలిసి నడిచే నడకలో విధ్వంస అశాంతులకు చోటులేదు. ఒకప్పుడు వాళ్ళ పేరు చెబితే ఆప్రాంతం వొణికిపోయేది ఇప్పుడది కొత్తరూపు సంతరించుకుంటుంది. వారిది నదీస్రవంతిలో కలిసే సెలయేటి స్ఫూర్తి.

**సుభాషిణి తోట**
**9502818774**












### ఆపరేషన్ కగార్

వాళ్లంతా ఇటీవలే వనం వీడి జనం బాట పట్టిన అన్నలు అక్కలు.. ఆపరేషన్ కగార్ కు తలొగ్గటం వల్లో, పోలీసుల స్నేహ సూచన నచ్చటం వల్లో, ఇళ్ళకు ఊర్లకు తమ వాళ్లకు దూరమైన ఎడబాటో..త్యాగాలు బలిదానాలు దాటి ఇలా జనజీవన స్రవంతిలో కలిశారు. పిల్ల కాలువలు సెలఏర్లలో ఏర్లు వాగుల్లో, వాగులు నదుల్లో తేలికగానే కలుస్తాయ్ ఇమిడి పోతాయ్. తామూ అంతే సహజంగా సమాజంలో కలిసిపోవాలని వాళ్ల ఆకాంక్ష.. అలా ఆలోచిస్తుండగా పత్రికలో ప్రచురించబడిన వార్త వాళ్లను ఆకర్షించింది.



# దక్షిణాఫ్రికాను చిత్తు చేసిన భారత్

## 2-1 తేడాతో ఆధిక్యంలో టీమ్ఇండియా





మూడో టీ20లో దక్షిణాఫ్రికాను భారత్ 7 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. 118 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన టీమ్ఇండియాకు ఓపెనర్లు శుభారంభం అందించారు. దీంతో కేవలం 15.5 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఇన్నింగ్స్ తొలి బంతికే సిక్సుతో ఖాతా తెరచిన అభిషేక్ శర్మ 18 బంతుల్లో 35 పరుగులు చేసి పెవిలియన్ బాట పట్టాడు. శుభ్‌మన్ గిల్ (28), తిలక్ వర్మ (25లి), సూర్యకుమార్ యాదవ్ (12), శివమ్ దూబె (10లి) పరుగులతో రాణించారు. ఇక దక్షిణాఫ్రికా బౌలర్లలో ఎంగిడి, యాన్సెన్, బాష్ తలో వికెట్ పడగొట్టారు. అంతకుముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 117 పరుగులకు ఆలౌటైంది. సౌతాఫ్రికా బ్యాటర్లలో మార్‌క్రమ్ (61) ఒక్కడే రాణించాడు. డొనావన్ ఫెరీరా (20), అన్రిచ్ నోకియా (12) పరుగులు చేశారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, కుల్‌దీప్ యాదవ్ రెండేసి వికెట్లు పడగొట్టగా, శివమ్ దూబె, హార్దిక్ పాండ్య తలో వికెట్ తీశారు. ఈ మ్యాచ్‌లో గెలుపుతో 5 టీ20ల సిరీస్‌లో భారత్ 2-1 తేడాతో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

**ఆరంభంలో దూకుడు.. ఆ తర్వాత**

స్వల్ప లక్ష్య ఛేదనలో టీమ్ఇండియాకు శుభారంభం దక్కింది. ఓపెనర్ అభిషేక్ శర్మ (35బీ 18 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) తనదైన శైలిలో దూకుడుగా ఇన్నింగ్స్‌ను మొదలుపెట్టాడు. అతడికి జతగా శుభ్‌మన్ గిల్ (28బీ 28 బంతుల్లో 5 ఫోర్లు) కూడా ఆచితూచి ఆడాడు. దీంతో 5 ఓవర్లలోనే భారత్ వికెట్ నష్టపోకుండా 60 పరుగులు రాబట్టింది. సగం ఓవర్లలోనే మ్యాచ్‌ను ముగిస్తుందేమోనని అభిమానులు భావించారు. కానీ, ఆ తర్వాత సౌతాఫ్రికా బౌలర్లు పుంజుకుని కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో స్కోరు బోర్డు వేగం తగ్గింది. అభిషేక్, గిల్, సూర్యకుమార్ యాదవ్ (12) ఔట్ కావడంతో.. తిలక్ వర్మ (25లిబీ 34 బంతుల్లో 3 ఫోర్లు), శివమ్ దూబె (10లిబీ 4 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) మరో వికెట్ పడనీయకుండా మ్యాచ్‌ను ముగించారు. సఫారీ బౌలర్లలో లుంగి ఎంగిడి, మార్కో యాన్సెన్, కార్బిన్ బాష్ తలో వికెట్ తీశారు.

**అదరగొట్టిన భారత బౌలర్లు..**

రెండో మ్యాచ్‌లో విఫలమైన భారత బౌలింగ్ విభాగం ఈసారి మాత్రం చెలరేగింది. సౌతాఫ్రికా బ్యాటర్లలో మార్‌క్రమ్ (61) ఒక్కడే రాణించాడు. డొనావన్ ఫెరీరా (20), అన్రిచ్ నోకియా (12) పరుగులు చేశారు. మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్ స్కోరుకే వెనుదిరిగారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, కుల్‌దీప్ యాదవ్ రెండేసి వికెట్లు పడగొట్టగా.. శివమ్ దూబె, హార్దిక్ పాండ్య తలో వికెట్ తీసుకున్నారు.

# చిన్నస్వామికి లైన్ క్లియర్

## డొమెస్టిక్‌లోకి కింగ్ కోహ్లీ రీ ఎంట్రీ




అర్జెంటీనా ఫుట్బాల్ దిగ్గజం లియోనల్ మెస్సి భారత్ పర్యటన వేళ టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తన సతీమణి అనుష్క శర్మతో భారత్కు రావడం ప్రాధాన్యత సంతరింతచుకుంది. ఇటీవల సౌతాఫ్రికాతో వన్డే సిరీస్ అనంతరం విరాట్ లండన్కు వెళ్లిపోయాడు. తాజాగా అనుష్కతో కలిసి భారత్కు వచ్చాడు. దీంతో అతడు మెస్సిని కలవడానికే వచ్చాడని ప్రచారం జరుగుతోంది. కానీ, విరాట్ డొమెస్టిక్ టోర్నీలో ఆడేందుకే ఇక్కడకు వచ్చాడని తెలుస్తోంది.

**విజయ్ హజారేలో విరాట్ రీ ఎంట్రీ!**

భారత 50 ఓవర్ల దేశవాళీ టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీ లో విరాట్ కోహ్లీ ఆడతాడని సమాచారం. ఇప్పటికే టీ20, టెస్టులకు రిటైర్మెంట్ ఇచ్చేసిన విరాట్ ప్రస్తుతం వన్డేల్లోనే ఆడుతున్నాడు. అయితే జట్టులో కొనసాగాలంటే అంతర్జాతీయ మ్యాచ్లు లేనప్పుడు దేశవాళీలో ఆడాలని బీసీసీఐ నిబంధనలు పెట్టింది. దీంతో విరాట్ ఈ విజయ్ హజారే టోర్నమెంట్‌లో రీ ఎంట్రీ ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ టోర్నీలో కోహ్లీ తన అన్ని మ్యాచ్‌లను బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో ఆడే అవకాశం ఉంది.

కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ కు ఇటీవల కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు వెంకటేష్ ప్రసాద్, తన ఎన్నిక తర్వాత స్టేడియంలో మ్యాచ్‌లను తిరిగి ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతి పొందారు. దీంతో చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌లు నిర్వహించడానికి మార్గం సుగమం అయ్యింది. విరాట్తోపాటు స్టార్ బ్యాటర్, వికెట్ కీపర్ రిషభ్ పంత్ ఇద్దరూ టోర్నమెంట్ కోసం అందుబాటులో ఉంటున్నారని తెలిసింది. వీళ్లు మొదటి మూడు మ్యాచ్‌లకు అందుబాటులో ఉండవచ్చు.

**ఫ్యాన్స్కు ఎంట్రీ!**

విరాట్ ఈ టోర్నీ ఆడనుండడంతో స్టేడియంలోకి అభిమానులను అనుమతించాలని కర్ణాటక బోర్డు ఆలోచనలో ఉంది. ఈ విషయంపై అధ్యక్షుడు వెంకటేష్ ప్రసాద్, ఉపాధ్యక్షుడు సుజిత్ సోమసుందరం గతవారం బెళగావిలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్తో సమావేశంలో చర్చించారు. విరాట్ ఆడనుండడం వల్ల అభిమానులకు కొన్ని స్టాండ్‌లను అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు. దాదాపు 2,000- 3,000 మంది వచ్చేందుకు వీలు కల్పించనున్నారు. దీంతో ఫ్యాన్స్లో కొత్త జోష్ వచ్చింది.

**జూన్లో విషాదం!**

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తొలిసారిఐపఎ్రీళ్ 2025 టైటిల్‌ను గెలుచుకుంది. దీంతో విజయోత్సవాల సందర్భంగా చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందారు. దీంతో ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ జాన్ మైఖేల్ డికున్హా కమిషన్తో దర్యాప్తు చేయించింది. ఈ కమిషన్ చిన్నస్వామిలో భారీ కార్యక్రమాలకు అనుకూలం కాదని చెప్పింది. దీంతో అప్పట్నుంచి అక్కడ క్రికెట్ మ్యాచ్లు నిర్వహించడం లేదు. ఇటీవల ఐసస మహిళల క్షథ ప్రపంచ కప్ మ్యాచ్‌లు కూడా అక్కడ జరగలేదు. కర్ణాటక డొమెస్టిక్ మహారాజా ట్రోఫీని కూడా ఆగస్టులో మైసూరుకు తరలించారు. ఇప్పుడు అక్కడ మ్యాచ్లు పునః ప్రారంభం కావడం అభిమానులకు సంతోషం కలిగించనుంది.

# మెస్సీకి ముంబైలో ఘన స్వాగతం




అర్జెంటీనా ఫుట్ బాల్ ప్లేయర్ లియోనెల్ మెస్సీ ఇండియాలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. డిసెంబర్ 13వ తేదీన ఇండియాలో అడుగుపెట్టిన లియోనెల్ మెస్సీ , ప్రధాన నగరాల్లో పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగానే మొదట పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్ కతా లో ల్యాండ్ అయి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం కోల్ కతా నుంచి నేరుగా హైదరాబాద్ వచ్చారు లియోనెల్ మెస్సీ. ఈ సందర్భంగా ఉప్పల్ స్టేడియంలో ఫుట్ బాల్ మ్యాచ్ కూడా ఆడారు. శనివారం రోజున హైదరాబాద్ లోనే బస చేసిన లియోనెల్ మెస్సీ, ఇవాళ ఉదయం ముంబైకి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ముంబై లో గ్రాండ్ వెల్కమ్ ఆయనకు లభించింది. లేదర్ షో ద్వారా లియోనెల్ మెస్సీకి ఘన స్వాగతం పలికిందిముంబై.

డిసెంబర్ 13వ తేదీన ఉప్పల్ స్టేడియంలో లియోనెల్ మెస్సీ ఫుట్ బాల్ మ్యాచ్ ఆడిన సంగతి తెలిసిందే. అయితే ఈ సందర్భంగా లియోనెల్ మెస్సీతో పాటు మరో ఇద్దరు ప్లేయర్లు స్టేడియంలో సందడి చేశారు. ఫుట్ బాల్ గురించి ఇండియాలో చాలా మందికి ఎక్కువగా తెలియదు. ఈ నేపథ్యంలోనే మెస్సీతో ఉన్న ఆ ప్లేయర్ల గురించి సెర్చ్ చేస్తున్నారు. అయితే ఉప్పల్ స్టేడియంలో లియోనెల్ మెస్సీతో పాటు ఉన్న ఇద్దరు ప్లేయర్లు కూడా ఫుట్ బాల్ ఆటలో తోపు ఆటగాళ్ళే. అందులో ఒకరు రోడ్రిగో డిపాల్ ఇతనిది అర్జెంటీనా. లూయిస్ సువారెజ్ ఇతనిది ఉరుగ్వే దేశం. వీళ్ళిద్దరూ యూఎస్ మేజర్ లీగ్ సాకర్ క్లబ్ ఇంటర్ మయామికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2022 సంవత్సరంలో జరిగిన ఫిఫా వరల్డ్ కప్ గెలిచిన అర్జెంటీనా జట్టులో మిడ్ ఫీల్డర్ అయిన రోడ్రిగో డిపాల్, సభ్యుడిగా ఉండటం గమనార్హం. మరో ప్లేయర్ లూయిస్ సువారెజ్ కు స్ట్రైకర్ గా మంచి పేరు పొందారు. యూరప్ లీగ్స్ లో రెండు సార్లు గోల్డెన్ బూట్ కూడా గెలుచుకున్నాడు లూయిస్ సువారెజ్.

**హైదరాబాద్ మ్యాచ్ ఆడిన మెస్సీ :** అర్జెంటీనా ఫుట్ బాల్ ప్లేయర్ లియోనెల్ మెస్సీ ఇండియాలో పర్యటిస్తున్న నేపథ్యంలో నిన్న సాయంత్ర హైదరాబాద్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో కలిసి, స్నేహపూర్వక మ్యాచ్ కూడా ఆడారు అర్జెంటీనా ఫుట్ బాల్ ప్లేయర్ లియోనెల్ మెస్సీ. ఆ తర్వాత ప్రేక్షకులకు అభివాదం చేశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మనువడితో కలిసి మెస్సీ ఫుట్ బాల్ ఆడారు. ఆ తర్వాత హైదరాబాద్ లోని ఫలక్ నుమా ప్యాలెస్ లో చిల్ అయి, ముంబై వెళ్లారు.

# కళ్లన్నీ ఈ ఆరుగురు అన్‌క్యాప్డ్ బౌలర్ల మీదే!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 వేలంలో దేశీ ఆటగాళ్లు వెంకటేశ్ అయ్యర్, పృథ్వీ షా, రవి బిష్ణోయి, సర్ఫరాజ్ ఖాన్ తదితరులు ఈసారి అందరి దృష్టిని ఆకర్షిస్తుండగా.. పాటు విదేశీ ప్లేయర్లు కామెరాన్ గ్రీన్, క్వింటన్ డికాక్, డేవిడ్ మిల్లర్ వంటి వారు హైలైట్ కానున్నారు. స్టార్లను మినహాయించితే ఈ ఐదుగురు భారత అన్‌క్యాప్డ్ బౌలర్లు కూడా ఈసారి వేలంలో మంచి ధర పలికే అవకాశం ఉంది.

**ఆకిబ్ నబీ :** జమ్మూకశ్మీర్ పేసర్ ఆకిబ్ నబీ. అనుభవం, నైపుణ్యాలు కలిగిన ఈ ఫాస్ట్‌బౌలర్ కోసం ఫ్రాంచైజీలు ఆసక్తి చూప డం ఖాయం. తాజా దేశీ సీజన్లలో అతడు అద్భుత ప్రదర్శన కనబరచడం ఇందుకు కారణం. 2025-26 రంజీ సీజన్లో అదర గొట్టిన ఈ రైటార్మ్ పేసర్.. దేశీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ దుమ్ములేపాడు. ఈసీజన్‌లో ఏడు మ్యాచ్‌లు 15 వికెట్లు కూల్చిన ఆకిబ్.. అత్యధిక వికెట్ల వీరుల జాబితాలో నాలుగో స్థానంలో నిలిచాడు. అంతేకాదు.. మధ్యప్రదేశ్‌తో మ్యాచ్‌లో బ్యాట్‌తోనూ సత్తా చాటాడు. వేలానికి ముందు అతడి ఈ అత్యుత్తమ ప్రదర్శన ఫ్రాంచైజీలను ఊరిస్తోంది.



**ఈడెన్ ఆపిల్ టామ్ :** కేరళకు చెందిన తాజా బౌలింగ్ సంచలనం ఈడెన్ ఆపిల్ టామ్. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో ఇప్పటికి ఆడిన ఏడు మ్యాచ్‌లలో రెండుసార్లు నాలుగు వికెట్ల ప్రదర్శన నమోదు చేశాడు 20 ఏళ్ల ఈ రైటార్మ్ పేసర్. తాజా రంజీ సీజన్‌లో మధ్య ప్రదేశ్‌పై (4/55 - 2/33) ఉత్తమ గణాంఖాలు నమోదు చేశాడు.



ఇక మొత్తంగా ఏడు ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లలో కలిపి 19 వికెట్లు కూల్చాడు ఆపిల్. అయితే, పరిమిత ఓవర్ల ఫార్మాట్లో అతడికి అనుభవం లేదు. అయినప్పటికీ అతడి నైపుణ్యాల కారణంగా కనీస ధర రూ. 20లక్షలకైనా అమ్ముడుపోయే అవకాశం ఉంది.

**రాజ్ లింబాని :** అండర్-19 వరల్డ్‌కప్‌లో ఫైనల్ చేరిన భారత జట్టులో రాజ్ లింబాని సభ్యుడు. 2024లో టీ20 ఫార్మాట్లో అరంగేట్రం చేసిన ఈ కుడిచేతి వాటం పేసర్.. ఇప్పటికి 11 మ్యాచ్‌లలో కలిపి 16 వికెట్లు కూల్చాడు. కొత్త బంతితో అండర్-19 వరల్డ్‌కప్ టోర్నీలో అతడు అదరగొట్టాడు. డెత్ ఓవర్లలోనూ తనదైన శైలిలో రాణించాడు.



**ఆకాశ్ మధ్వాల్ :**2023లో ఐపీఎల్‌లో అడుగుపెట్టాడు ఆకాశ్ మధ్వాల్. ఈ రైటార్మ్ ఫాస్ట్‌బౌలర్ ముంబై ఇండియన్స్ తరఫున సత్తా చాటాడు. ఆ తర్వాత రాజస్తాన్ రాయల్స్‌కు మారి అక్కడా తనను తాను నిరూపించుకున్నాడు. మొత్తంగా ఐపీఎల్‌లో 17 మ్యాచ్‌లు ఆడి 23 వికెట్లు తీశాడు.






**సయ్యద్ ముస్తాక్** అలీ ట్రోఫీ 2025-26లో ఈ యార్కర్ల కింగ్ పెద్దగా సత్తా చాటలేకపోయాడు. ఉత్తరాఖండ్ తరఫున ఆరు మ్యాచ్‌లలో మూడు వికెట్లే తీశాడు. అయితే, అతడి అనుభవం దృష్ట్యా ఈసా మంచి ధర దక్కించుకునే అవకాశం ఉంది.

**అశోక్ శర్మ :**సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025-26లో రాజస్తాన్ తరఫున సత్తా చాటుతున్నాడు అశోక్ శర్మ. ఇ□ప్పటికి ఏడు మ్యాచ్‌లలో కలిపి ఏకంగా 19 వికెట్లు కూల్చి.. లీడింగ్ వికెట్ టేకర్‌గా ఉన్నాడు. రాజస్తాన్ రాయల్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్లకు నెట్‌బౌలర్‌గా పనిచేసిన అశోక్ శర్మ ఈసారి ఐపీఎల్‌లో అరంగేట్రం చేసే అవకాశాలు లేకపోలేదు



## టెక్ మహీంద్రా గ్లోబల్ చెస్ లీగ్ ప్రారంభం

ముంబై: టెక్ మహీంద్రా, ఫిడే సంయుక్త భాగస్వామ్యం గ్లోబల్ చెస్ లీగ్ (జీసీఎల్)



మూడవ సీజన్ ముంబైలోని రాయల్ ఒపేరా హౌస్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. డిసెంబర్ 14 నుంచి 34 మ్యాచ్‌లలో ఆరు జట్లు గ్రాండ్ ప్రైజ్ కోసం పోటీ పడతాయి. ఈ సందర్భంగా సీజన్ 3 ట్రోఫీని ఆవిష్కరించారు. త్రివేణి కాంటినెంటల్ కింగ్స్ ఆల్పైన్ ఎస్‌జి పైపర్స్ మధ్య బ్లాక్‌బస్టర్ మ్యాచ్‌తో ఈ సీజన్ అధికారికంగా ఆదివారం ప్రారంభమవుతుంది.

మహీంద్రా గ్రూప్ ఛైర్‌పర్సన్ ఆనంద్ మహీంద్రా, చెస్ దిగ్గజాలు విశ్వనాథన్ ఆనంద్, అర్జున్ ఎరిగైసి, ఆర్. ప్రజ్ఞానంద, హారిక ద్రోణవల్లి, అలీరెజా ఫిరౌజా ఈ వేడుకకు హాజరయ్యారు. ఈ సీజన్ జీసీఎల్ లక్ష్యాలను ప్రపంచ స్థాయి ఆటగాళ్ల ఎంపిక ద్వారా సాధిస్తున్నదని ఛైర్‌పర్సన్ పీయూష్ దూబే తెలిపారు. ఈ సీజన్‌లో ప్రపంచంలోని అత్యుత్తమ క్రీడాకారులు ఆడనున్నారు. ప్రధాన ఆటగాళ్లలో అలీరెజా ఫిరౌజా, ఫాబియానో కరువానా, హికారు నకమురా, హౌ యిఫాన్ వంటి ప్రముఖులు ఉన్నారు. వీరితో పాటు విశ్వనాథన్ ఆనంద్ సహా భారత మేటి ఆటగాళ్లు పోటీపడతారు. ప్రపంచ ఛాంపియన్ గుకేశ్ డి, అర్జున్ ఎరిగైసి, ఆర్. ప్రజ్ఞానంద, విదిత్ గుజరాతీ భారత చెస్ శక్తిని చాటుతున్నారు. రెండుసార్లు విజేతలైన త్రివేణి కాంటినెంటల్ కింగ్స్ హ్యాట్రిక్ సాధించాలని చూస్తోంది. పిబిజి అలాస్కాన్ నైట్స్ జట్టు యజమాని పునీత్ బాలన్, గుకేశ్ అర్జున్ వంటి ప్రతిభావంతులతో తాము బలమైన స్థితిలో ఉన్నామని ధీమా వ్యక్తం చేశారు. జీసీఎల్ మూడోసీజన్ డబుల్ రౌండ్-రాబిన్ ఫార్మాట్‌లో 10 రోజుల పాటు జరుగుతుంది. ప్రతి జట్టు 10 గ్రూప్-స్టేజ్ మ్యాచ్‌లు ఆడుతుంది. తర్వాత థర్డ్-ప్లేస్ ప్లేఆఫ్ గ్రాండ్ ఫైనల్ డిసెంబర్ 23న జరుగుతాయి. ప్రతి మ్యాచ్ ఆరు బోర్డులపై పురుషులు, మహిళలు, యువ క్రీడాకారులు కలిసి పోటీపడతారు. ప్రేక్షకులకు హెడ్‌ఫోన్ వ్యాఖ్యానం, ఏఐ ఆధారిత ఎవల్యుయేషన్ బార్‌లు వంటి మెరుగైన అనుభవాలు లభిస్తాయి. భారత్ లోని అభిమానులు జియోస్టార్ నెట్‌వర్క్‌లో లీగ్‌ను చూడవచ్చు. టిక్కెట్లు డిస్ట్రిక్ట్ యాప్‌ద్వారా అందుబాటులో ఉన్నాయి.

# తకొట్టిన జైస్వాల్

## సర్ఫరాజ్ ధనాధన్.



సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ-2025 సూపర్ లీగ్ మ్యాచ్‌లో ముంబై అదరగొట్టింది. హర్యానా విధించిన 235 పరుగుల లక్ష్యాన్ని ఉఫ్‌మని ఊదేసింది. దేశీ టీ20 టోర్నమెంట్ సూపర్ లీగ్‌లోని గ్రూప్-బిలో భాగంగా పుణెలోని డీవై పాటిల్ అకాడమీలో ముంబై-హర్యానా జట్లు ఆదివారం తలపడ్డాయి.

**234 పరుగులు** టాస్ గెలిచిన ముంబై తొలుత బౌలింగ్ ఎంచుకోగా.. హర్యానా బ్యాటింగ్‌కు దిగింది. నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లు మాత్రమే నష్టపోయి 234 పరుగులు స్కోరు చేసింది. ఓపెనర్లలో కెప్టెన్ అంకిత్ కుమార్ (42 బంతుల్లో 89) మెరుపు అర్ధ శతకంతో సత్తా చాటగా.. వన్‌డౌన్ బ్యాటర్ నిశాంత్ సంధు (38 బంతుల్లో 63 నాటౌట్) ధనాధన్ దంచికొట్టాడు. మిగిలిన వారిలో సమంత్ జేఖర్ (14 బంతుల్లో 31 రిటైర్డ్ అవుట్), సుమిత్ కుమార్ (4 బంతుల్లో 16 నాటౌట్) మెరుపులు మెరిపించారు.

ఇక హర్యానాకు ధీటుగా బదులిచ్చే క్రమంలో ముంబై ఓపెనర్, టీమిండియా స్టార్ యశస్వి జైస్వాల్ శతక్కొట్టాడు. కేవలం యాభై బంతుల్లోనే ఏకంగా 16 ఫోర్లు, ఒక సిక్స్‌బాది 101 పరుగులు సాధించాడు. మరో ఓపెనర్ అజింక్య రహానే (10 బంతులల్లో 21) ఫర్వాలేదనిపించగా.. మూడో స్థానంలో వచ్చిన సర్ఫరాజ్ ఖాన్ అదరగొట్టాడు.కేవలం 18 బంతుల్లోనే అర్ధ శతకం సాధించిన సర్ఫరాజ్.. మొత్తంగా 25 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 64 పరుగులు చేశాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ -2026 వేలానికి ముందు ఈ మేరకు సత్తా చాటి.. తానూ రేసులోనే ఉన్నానంటూ ఫ్రాంఛైజీలకు మరోసారి సందేశం ఇచ్చాడు.

**17.3 ఓవర్లలోనే** ఇక మిగిలిన ముంబై ఆటగాళ్లలో అంగ్‌క్రిష్ రఘు-ఎవన్షీ (7), సూయాంశ్ షెడ్గే (13), కెప్టెన్ శార్దూల్ ఠాకూర్ (2) విఫలం కాగా.. సాయిరాజ్ పాటిల్ (3 బంతుల్లో 8), అథర్వ అంకోలేకర్ (2 బంతుల్లో 10) మెరుపులతో అజేయంగా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చారు.

సూర్య www.suryaa.com

# సినిమా

## 'మన శంకర వర ప్రసాద్ గారు' షూటింగ్ పూర్తి,



మెగాస్టార్ చిరంజీవి మాస్-అండ్-ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మన శంకర వర ప్రసాద్ గారు'. బ్లాక్‌బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం ఆకట్టుకునే ప్రమోషనల్ కంటెంట్, దూకుడుగా సాగుతున్న ప్రచార కార్యక్రమాలతో సంచలనం సృష్టిస్తోంది. విక్టరీ వెంకటేష్ కీలకమైన ప్రత్యేక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై నిర్మాతలు సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తుండగా, శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. చిత్ర నిర్మాతలు సినిమా విడుదల తేదీని ప్రకటించడానికి ఒక గ్రాండ్ ఈవెంట్‌ని నిర్వహించారు. 'మన శంకర వరప్రసాద్‌గారు' పూర్తి షూటింగ్ షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసుకుని, ప్రస్తుతం పోస్ట్-ప్రొడక్షన్ పనులను వేగంగా జరుపుకుంటోంది. ఈ చిత్రం సంక్రాంతికి కేవలం 2 రోజుల ముందు, జనవరి 12న థియేటర్లలో విడుదల కానుంది. సోమవారం విడుదల కావడం వల్ల, ఈ చిత్రం ఏడు రోజుల లాంగ్ వీకెండ్ బెనిఫిట్ పొందుతుంది. పండుగ సెలవుల పూర్తిగా కలిసిరానున్నాయి. మంచి ప్లానింగ్‌తో చేసిన రిలీజ్ టైం సంక్రాంతి సీజన్‌లో బాక్సాఫీస్ వద్ద సినిమాకు బలమైన వసూళ్లను అందించి, ప్రేక్షకుల రష్‌ని గరిష్ఠంగా పెంచుతుందని భావిస్తున్నారు. డైరెక్టర్ అని అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. నిన్ననే ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకున్నాం. మీడియా మిత్రులతో ఒక ఫ్యామిలీ మెంబర్స్ లాగా పండగ మొదలుపెట్టాం. ఇది ఒక 20, 30 రోజుల జర్నీ ఉంటుంది. ఈ సినిమాని మేలో మొదలుపెట్టాం. మెగాస్టార్ చిరంజీవి గారితో ఓపెనింగ్ ముహూర్తంతో స్టార్ట్ చేశాం. అక్కడ్నుంచి ఈ ఏడు ఎనిమిది నెలలో జర్నీ నాకు చాలా మెమొరబుల్. నిన్న ఆయనతో లాస్ట్ వర్కింగ్ డే. నేను ఇంకా ఆ ఎమోషన్ లోనే ఉన్నాను. మేమిద్దరం కూడా ఒక మంచి మెమోరియల్ జర్నీగా షేర్ చేసుకున్నాం. ఒకరినొకరు మిస్ అవుతున్నామనే ఫీలింగ్ ఇద్దరిలో ఉంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన చిరంజీవి గారికి థాంక్యూ సో మచ్. సంక్రాంతి అనగానే నాకు ఒక కనెక్షన్. ఎఫ్2, సరిలేరు నీకెవ్వరు, సంక్రాంతికి వస్తున్నాం.. ఇప్పుడు ఇది నా నాలుగో సంక్రాంతి. నాకెప్పుడూ సంక్రాంతి అంటే ఒత్తిడి ఉండదు .హాలిడేస్ లో సరదాగా ఇంటికి వెళ్లి పండగ పూట థియేటర్స్ కి వెళ్లి ఒక మంచి ఎంటర్టైర్నర్ ని చూసే ఒక ఎనర్జీ లాగా ఫీల్ అవుతాను. అందుకే సంక్రాంతి ఎప్పుడు కూడా నా కెరియర్లో చాలా ప్రత్యేకం. లాస్ట్ సంక్రాంతికి మీరు ఎంత ఎనర్జీ ఎంజాయ్ చేశారో, అలాంటి ఎంజాయ్మెంట్ ఈ సంక్రాంతి కూడా మీకు దొరకపోతుంది. చిరంజీవి గారి ఫన్ టైమింగ్ ఏంటో ఒక జనరేషన్ విట్నెస్ చేసింది. ఈ జనరేషన్ కి ఒక అప్డేటెడ్ వెర్షన్ తో చిరంజీవి గారు మన ముందుకు రాబోతున్నారు. చాలా ఫన్, డాన్సులు యాక్షన్ అన్నీ చాలా బాగా కుదిరాయి. ఈ సంక్రాంతికి సూపర్ ఎంటర్టైనర్ ఇది. వెంకటేష్ గారు నాకు చాలా ప్రత్యేకమైన హీరో. ఆయన నా గురువు, మెంటర్. ఈ వేడుక ఆయన బర్త్డే రోజు జరగడం చాలా ఆనందంగా ఉంది. ఇందులో ఆయన ఇరవై నిమిషాల బ్లాక్ చేశారు. చిరంజీవితో పాటు ఉంటుంది. చిరంజీవి గారు వెంకటేష్‌ని దశాబ్దాలుగా వారిని మనం చూస్తూ వస్తున్నాం. అలాంటి ఇద్దరినీ ఒక ఫ్రేమ్ లో చూడాలనేది సినీ లవర్స్ కి ఒక డ్రీమ్ ఉంటుంది. అలాంటి అవకాశం నాకు దొరికింది. చిరంజీవిగారు వెంకటేష్‌గారు ఎలా ఎంటర్‌టైన్ చేయబోతున్నారనేది మీకు చూపించ డానికి చాలా ఎక్సయిటెడ్ గా ఉన్నాను. భగవత్ కేసరి తర్వాత సాహూ గారితో ఇది నాకు రెండో సినిమా. చాలా ఫ్రెండ్లీగా పని చేస్తాం. సుస్మిత గారు చాలా డౌన్ టు ఎర్త్ ఉంటారు. చిరంజీవి గారు కుమార్తె అనే ఫీలింగే ఉండదు. షూటింగ్స్ స్పాట్లో అందరితో చాలా సరదాగా కలిసిపోతారు. ఈ సంక్రాంతి సుస్మిత గారికి మరింత మెమొరబుల్‌గా ఉంటుంది. సంక్రాంతికి వస్తున్నాం తో పోల్చుకుంటే స్టోరీ పరంగా కొంచెం డెప్త్ ఉన్న సినిమా ఇది. చిరంజీవికి నయనతారకి, అలాగే ఇందులో ఇద్దరు పిల్లలు ఉంటారు, వాళ్లకి చిరంజీవికి వుండే ఎమోషన్ చాలా కనెక్టింగ్‌గా వుంటాయి. ఇందులో చిరంజీవిని చూసిన ఫస్ట్ ఫ్రైమ్‌లోనే మనం సర్ప్రైజ్ అయిపోతాం.

## 'ఉస్తాద్ భగత్ సింగ్' తొలి గీతం 'దేఖ్‌లేంగే సాలా'



'గబ్బర్ సింగ్' వంటి సంచలన విజయం తరువాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, దర్శకుడు హరీష్ శంకర్ కలయికలో రూపొందుతోన్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి తొలి గీతంగా 'దేఖ్‌లేంగే సాలా' విడుదలైంది. ఈ గీతావిష్కరణ కార్యక్రమం రాజమండ్రిలో జరిగింది. అభిమానుల కోలాహలం నడుమ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో దర్శకుడు హరీష్ శంకర్, సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్, నిర్మాత నవీన్ యెర్నేని, గీత రచయిత భాస్కరభట్ల తదితరులు పాల్గొన్నారు. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం నుంచి విడుదలైన తొలి గీతం 'దేఖ్‌లేంగే సాలా' అభిమానులు, సినీ ప్రేమికుల్లో ఒక్కసారిగా భారీ ఉత్సాహాన్ని రేపింది. ఉత్సాహభరితమైన సంగీతం, అద్భుతమైన నృత్య రీతులతో రూపొందిన ఈ పాటలో పవన్ కళ్యాణ్ తన అత్యంత ప్రజాదరణ పొందిన అవతారంలో కనిపిస్తున్నారు. వింటేజ్ స్టైల్, రా ఇంటెన్సిటీతో ఒకప్పుడు ప్రేక్షకులను ఉర్రూతలూగించిన ఆయన తన ఐకానిక్ బ్లాక్‌బస్టర్ పాటల జ్ఞాపకాలను మళ్లీ గుర్తు చేస్తున్నారు. దర్శకుడు హరీష్ శంకర్ మాట్లాడుతూ.. "దేవి శ్రీ ప్రసాద్ అంటే నాకు ఇష్టం. ఆనందం సినిమా చూసి.. ఈ సంగీత దర్శకుడితో జీవితంలో ఒక్కసారైనా పని చేయాలని కోరుకున్నాను. దేవుడు ఒక్కసారి కాదు.. మూడుసార్లు అవకాశం ఇచ్చాడు. భవిష్యత్తులో మరిన్ని సినిమాలకు కలిసి పని చేయాలని కోరుకుంటున్నాను. దేవి శ్రీ ప్రసాద్ అంటే నాకు ఒక ఎమోషన్. దర్శకుడిని బట్టే సంగీతం వస్తుంది అంటూ.. తన కష్టాన్ని కూడా మా ఖాతాలో వేస్తుంటాడు. ఒక పాట యొక్క సంపూర్ణ తత్వాన్ని మీకు అందించడంలో అంకితభావంతో పని చేసే సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్. పుష్ప తర్వాత దేశంలోనే అగ్ర సంగీత దర్శకుడిగా ఎదిగినా కూడా ఇప్పటికీ మొదటి సినిమాకి పని చేసినట్టుగా పని చేస్తున్నాడు. అడిగిన దానికంటే ఎక్కువ ఇచ్చే నిర్మాతలు నవీన్ గారు, రవిశంకర్ గారు. వారి వల్లే ఈ సినిమాకి ఇంత భారీతనం. విజయాలు వచ్చినా, పరాజయాలు ఎదురైనా ఎప్పుడూ ఒకేలా ఉంటారు. అందుకే మైత్రి సంస్థ దేశంలోనే అగ్ర నిర్మాణ సంస్థగా ఉంది. ఈ సినిమా పవన్ కళ్యాణ్ గారి వల్ల ఆలస్యమైందని కొందరు రాశారు. ఈ సినిమా పవన్ కళ్యాణ్ గారి వల్ల అసలు ఆలస్యం అవ్వలేదు. 'ఉస్తాద్ భగత్ సింగ్' ప్రయాణం గురించి వివరంగా చెబుతాను. మొదట ఒక ప్రేమ కథ చేయాలనుకున్నాం. కానీ, అభిమానులు గబ్బర్ సింగ్ లాంటి సినిమా కావాలని కోరుతుండటంతో సందిగ్ధంలో పడిపోయాం. అదే సమయంలో పాండమిక్ వచ్చింది. ఆ సమయంలో నేను కొంచెం డిప్రెషన్ లో ఉన్నాను. ఏ కథ చేయాలనే సందిగ్ధంలో నా వల్లే కొంచెం సమయం వృథా అయింది. ఒక రీమేక్ చేద్దామనుకొని అది కూడా పక్కన పెట్టాము. కొంచెం ఆలస్యమైనా పర్లేదు, అభిమానులందరూ మళ్ళీ మళ్ళీ చూసే సినిమా చేయాలని మా టీం అంతా కలిసి పని చేశాము. నిజానికి పవన్ కళ్యాణ్ గారి వల్లే చిత్రీకరణ త్వరగా పూర్తయింది. ఆయన మమ్మల్ని ఊపిరి ఆడనివ్వకుండా షూటింగ్ చేశారు. ఉదయాన్నే కేబినెట్ మీటింగ్ కి విజయవాడ వెళ్ళిపోయేవారు. రెండు రోజులు షూటింగ్ ఉండదేమో అనుకునేవాళ్ళం. కానీ, ఆయన రాత్రి పూట షూటింగ్ కి సమయం కేటాయించేవారు. ఉదయమంతా ప్రజాసేవలో ఉండి, రాత్రి ఫ్లయిట్ లో హైదరాబాద్ వచ్చి తెల్లవారుజాము వరకు షూటింగ్ చేసి, మళ్ళీ మంగళగిరి వెళ్ళిన రోజులున్నాయి. 18 గంటలు, 20 గంటలు పని చేసిన సందర్భాలు ఉన్నాయి. ఈ సినిమాకి పవన్ కళ్యాణ్ ప్రాణం పెట్టి పనిచేశారు. మనస్ఫూర్తిగా కళ్యాణ్ గారికి కృత్జ్ఞతలు తెలుపుకుంటున్నాను. కళ్యాణ్ ఎప్పుడూ ఒక్కటే చెబుతుంటారు.. ప్రయత్నంలో లోపం ఉండకూడదని. ప్రయత్నంలో లోపం లేదు కాబట్టే.. అపజయాన్ని చూసి కూడా ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్నారు" అన్నారు.

## "నువ్వు నాకు నచ్చావ్" 4కె లో రీ-రిలీజ్



ప్రేక్షకులకు విందు భోజనం తిన్నంత ఆత్మ సంతృప్తి. ఇప్పటికి చాలా సార్లు ఈ చిత్రాన్ని వీక్షించినా కూడా ఇంకా బోర్ కొట్టనంత రిపీట్ వేల్యూ ఉన్న కంటెంట్ ఇది. అందుకే 2026 కొత్త సంవత్సరాన్ని ఈ సినిమాతో చిల్ కావడానికి పూర్తి సాంకేతిక హంగులతో 4కెలో రీ రిలీజ్‌కి సిద్ధం అయ్యింది. ఈ సినిమా అప్పట్లో విదేశాల్లో పూర్తి స్థాయిలో రిలీజ్ కాలేదు. ఆ లోటుని తీర్చడం కోసం కూడా ఈ సినిమా జనవరి 1న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమా తీస్తున్న ప్పుడే నిర్మాత 'స్రవంతి' రవికిశోర్ ఇది ఒక గొప్ప సినిమా అవుతుందనే నమ్మకంతోనే ఉన్నారు. విక్టరీ వెంకటేష్‌ని సరికొత్త పంథాలో ఆవిష్కరించిన సినిమా ఇది. 'నువ్వే కావాలి' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత విజయ భాస్కర్-త్రివిక్రమ్ ఫుల్ జోష్‌తో చేసిన సినిమా ఇది. అప్పటికే త్రివిక్రమ్‌కి 'మాటల మాంత్రికుడు' అనే ఇమేజ్ వచ్చేసింది. ఇప్పటికీ ఈ సిని మాలోని డైలాగ్స్ మార్మోగు తూనే ఉన్నాయి. ఇక కోటి సంగీతం, సిరివెన్నెల- భువన చంద్రల సాహిత్యం ఎవర్ గ్రీన్. ఆర్తి అగర్వాల్ ఇప్పుడు మన మధ్య లేకపోయినా, ఎప్పటికీ గుర్తుండి పోతారు. ప్రకాష్ రాజ్, బ్రహ్మానందం, సునీల్, చంద్ర మోహన్, ఎంఎస్ నారాయణ.. ఇలా చెప్పుకుంటూ పోతే అందరివీ గుర్తుండిపోయే పాత్రలే. నిర్మాత 'స్రవంతి' రవికిశోర్ మాట్లాడుతూ- "తెలుగు సినిమా చరిత్రలో ఓ మైలురాయి అయిన "నువ్వు నాకు నచ్చావ్" ఇప్పుడు 4కెలో తిరిగి థియేటర్లలోకి వస్తోంది. ఇది కేవలం రీ-రిలీజ్ కాదు. జనవరి 1,2026 కొత్త సంవత్సరాన్ని కుటుంబంతో కలిసి నవ్వులు పూయిస్తూ ప్రారంభించడానికి ఇదే సరైన సమయం.

## కంప్లీట్ ఎంటర్ టైన్ మెంట్‌తో "గుర్రం పాపిరెడ్డి"

నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న సినిమా "గుర్రం పాపిరెడ్డి". ఈ చిత్రాన్ని డా. సంధ్య గోలీ సమర్పణలో ప్రొడ్యూసర్స్ వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మిస్తున్నారు. డార్క్ కామెడీ కథతో ఇప్పటి వరకు మనం తెరపై చూడని కాన్సెప్ట్‌తో దర్శకుడు మురళీ మనోహర్ రూపొందిస్తున్నారు. "గుర్రం పాపిరెడ్డి" సినిమా ఈ నెల 19న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన టీజర్, సాంగ్, క్యారెక్టర్ లుక్స్ కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది."గుర్రం పాపిరెడ్డి" మూవీ ట్రైలర్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్ ఎలా ఉందో చూస్తే...జడ్జి జి.వైద్యనాథన్ (బ్రహ్మానందం) తెలివితక్కువ వాళ్లతో వ్యవహరించడంలో అనుభవజ్ఞుడు. అలాంటి ఆయన దగ్గరకు ఓ విచిత్రమైన కేసు హియరింగ్ కు వస్తుంది. నలుగురు ఫ్రెండ్స్ గుర్రం పాపిరెడ్డి (నరేష్ అగస్త్య), సౌధామిని (ఫరియా అబ్దుల్లా), మిలటరీ (రాజ్ కుమార్ కాసిరెడ్డి), చిలిపి (వంశీధర్ కోస్గి) కలిసి శ్రీశైలం అడవుల్లో సమాధి చేసిన ఓ శవాన్ని దొంగతనం చేసేందుకు వెళ్తారు. అక్కడికి మరికొందరు గ్రేవ్ రాబర్స్ కూడా పోటీకి వస్తారు. ఆ దొంగలతో ఈ ఫ్రెండ్స్ బ్యాచ్ ఇబ్బందులు ఎదుర్కొంటారు. శ్రీశైలం అడవుల్లో పాతిపెట్టిన ఆ శవం ఎవరిది, దాని కోసం హీరో గ్యాంగ్ తో పాటు మరికొన్ని గ్యాంగ్స్ ఎందుకు వేట సాగిస్తున్నాయి. ఈ వేట కథను ఉగ్రాజు (యోగిబాబు) ఎలా మలుపుతిప్పాడు.



## నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టిన వెంకీ కుడుముల

యూనిక్ స్టోరీ టెల్లింగ్, హిలేరియస్ ఎంటర్‌టైన్‌మెంట్, యూత్ ఫుల్ ఫిల్మ్ మేకింగ్ సెన్సిబిలి టీస్‌తో ఆకట్టుకునే సక్సెస్ ఫుల్ డైరెక్టర్ వెంకీ కుడుముల, నిర్మాతగా కొత్త క్రియేటివ్ జర్నీని ప్రారంభించారు. తన కెరీర్‌లో ఈ ముఖ్యమైన మైల్ స్టోన్‌ని పురస్కరించుకుని వెంకీ కుడుముల తన సొంత బ్యానర్ 'వాట్ నెక్స్ట్ ఎంటర్‌టైన్ మెంట్స్'పై



తన తొలి ప్రొడక్షన్ వెంచర్‌ని అనౌన్స్ చేశారు. ఈ చిత్రంలో నటించే #New Guy InTown గురించి రేపు టైటిల్, ఫస్ట్ లుక్‌తో పాటు వెల్లడించనున్నారు. నూతన దర్శకుడు మహేష్ ఉప్పల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మలయాళ నటి అనస్వర రాజన్ కథానాయికగా నటిస్తోంది. సంచలన సంగీత దర్శకుడు ఎస్. తమన్ సంగీతం అందిస్తుండగా, సినీ పరిశ్రమలో ప్రతిభావంతుడైన న్యూ ఫేస్ రాజా మహాదేవన్ సినిమా టోగ్రఫీని నిర్వహిస్తున్నారు. ఈ కొత్త అధ్యాయం గురించి వెంకీ కుడుముల మాట్లా డుతూ... కొత్త కథలను ప్రోత్సహించడం, కొత్త ప్రతిభకు అవకాశాలు ఇవ్వడం తన లక్ష్య. సినిమా అంటే నాకు అపారమైన ప్రేమ. ఈ రంగంలో నిలదొక్కుకోవడానికి ఎంత కష్టం ఉంటుందో నాకు తెలుసు. What Next Entertainments ద్వారా అవకాశాల కోసం ఎదురు చూస్తున్న క్రియేటివ్ వాయిసెస్‌కి, చెప్పాల్సిన కథలకు ఒక వేదిక ఇవ్వాలనుకుంటున్నాను. ఎవరికైనా తొలి అడుగు వేయడానికి నేను సహాయం చేయగలి గితే, అదే నా అతిపెద్ద విజయం. ఈ ప్రయత్నం ద్వారా వెంకీ కుడుముల కేవలం తెరపై ఆకట్టుకునే కథలను చెప్పడమే కాకుండా, తెరవెనుక కొత్త ఆలోచనలు, కొత్త ప్రతిభను పెంపొందించే నిర్మాతగా కూడా తన పాత్రను విస్తరించుకుంటున్నారు.

## ఓజిఐ మసక మసక సాంగ్ మీ అందరినీ అలరిస్తుంది- పాప్ సింగర్ స్మిత

క్వీన్ ఆఫ్ పాప్ సింగర్ స్మిత ఓజిఐమసక మసక సాంగ్ గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. స్మిత, నోయల్ నటించిన ఈ సాంగ్ ని విజయ్ బిన్నీ అద్భుతంగా డైరెక్ట్ చేశారు. జార్జ్. సి. విలియమ్స్ అదిరిపోయే విజువల్స్ అందించారు. నాగేంద్ర తంగాల ఆర్ట్ డైరెక్టర్ గా చేసిన ఈ పాటకి అడెలె ఎడిటర్. ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో దర్శకుడు దేవాకట్టా పాల్గొన్నారు. పాప్ సింగర్ స్మిత మాట్లాడుతూ..నాన్న ఒక థాట్‌ని మొదలుపెట్టారు. అమ్మ నన్ను ఎంతగానో ప్రోత్సహించి



తన ఫస్ట్ ఇన్వెస్ట్మెంట్‌ని నా మీద పెట్టింది. హాయ్ రబ్బా ఆల్బమ్ అమ్మ ఇన్వెస్ట్మెంట్‌తోనే వచ్చింది. దేశవ్యాప్తంగా పాపులర్ అయింది. ఆ తర్వాత అంతా హిస్టరీ. అదే ఇంటి పేరుగా మారింది. ఇప్పుడు ఇంటిపేరు మార్చుకుని 'ఓజి' చేద్దామని అనుకున్నాం. 2026లో నా లైఫ్ లో కేవలం మ్యూజిక్ మాత్రమే ఉండబోతుంది. మీ అందరూ కూడా అం దులో భాగం కావాలని కోరుకుంటున్నాను. ఈ సాంగ్‌ని నాగార్జున బిగ్ బాస్ స్టేజ్ మీద లాంచ్ చేశారు. ఆయన కూడా నా జర్నీలో అన్ని రకాలుగా భాగమై ఉన్నారు. ఆయన ప్రోత్సాహం ఎంతో బలాన్ని ఇస్తుంది. నార్త్ ఇండిపెండెంట్ మ్యూజిక్ చాలా పాపులర్ అవుతుంది. సౌత్ లో మాత్రం నేను ఆపినచోటే ఆగిపోయింది. మళ్ళీ అలా ఆగకూడదని ఒక చిన్న బెంగ వచ్చింది. మళ్ళీ మొదలు పెట్టాలని నిర్ణయించుకున్నా. సంక్రాంతికి ఒక పాట వస్తుంది. మేమే పండగ తీస్తున్నాం. ఆ పాట ఒక ఫెస్టివల్ లాగా ఉంటుంది. ఇకపై వరుసగా పాటలు రాబోతున్నాయి. మార్చి చివరి నుంచి లైవ్ షోస్ కూడా ఉంటాయి. హైదరాబాద్, ఆంధ్రాలో రెండు లొకేషన్స్, యూఎస్, దుబాయ్, ఆస్ట్రేలియా, సింగపూర్‌లో కూడా ఈవెంట్స్ ఉంటాయి. డైరెక్టర్ దేవా కట్టా మాట్లాడుతూ... ఇది నాకు ఒక ఫ్యామిలీ ఈవెంట్ లాంటిది. స్మిత గారి కుటుంబం నా కుటుంబం లాంటిదే. పదేళ్లుగా నా జీవితంలో ఉన్నారు. ఎప్పటికీ ఉంటారు. చాలా కష్టమైన సమయంలో నాతో పాటు ఉన్నారు. స్మిత ఓజి కాదు మాడ్ మాన్స్టార్ తను ఈ ఆలోచన చెప్పినప్పుడు నాకు చాలా సర్ప్రైజింగ్‌గా అనిపించింది.

## దురంధర్ బ్యూటీ

నాన్న సినిమాతో బాలనటిగా గొప్ప పేరు తెచ్చుకుంది సారా అర్జున్. తమిళంలో ఈ చిత్రం దైవర్ తిరుమగళ్ పేరుతో విడుదలైంది. విక్రమ్ కుమార్తెగా క్యూట్ సారా నటనకు అభిమానులు ఫిదా అయ్యారు. అయితే సారా ఇప్పుడు అడల్ట్ ఏజ్‌లో ప్రవేశించింది. కథానాయికగా కెరీర్‌ని ప్రారంభించి తన దైన హవా సాగిస్తోంది. రణ్ వీర్ సింగ్ లాంటి సీనియర్ సరసన దురంధర్ లో సారా నటనకు గొప్ప గుర్తింపు దక్కింది. ఆ ఇద్దరికీ వయసు రీత్యా చాలా వ్యత్యా సం ఉన్నా, సారా తన అద్భుత నటనా నైపుణ్యంతో షో స్టాపర్‌గా నిలిచింది. దురంధర్ 300కోట్ల క్లబ్‌లో అడుగు పెడుతోంది. ఈ చిత్రం 500కోట్ల క్లబ్ ని సాధించి ఈ ఏడాదికి ఘనమైన ముగింపును ఇస్తుందని ఆశిస్తున్నారు. ఇలాంటి సమయంలో తన అదృష్టానికి మురిసిపోయిన సారా అర్జున్, ఆమె తండ్రి రాజ్ అర్జున్ దర్శకుడు ఆదిత్య ధర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే దురంధర్ సినిమాకి సారాను ఎంపిక చేసిన కాస్టింగ్ ఏజెంట్ ముఖేష్ చాబ్రా రుణం తీర్చుకోలేనిది అంటూ సారా, ఆమె తండ్రి రాజ్ అర్జున్ ఎమోషనల్ అయ్యారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044